సంపుటము - I
సమావేశము - I
సం. 6

వెల రూ. 15.00
14 జూన్, 2014
శనివారము,
(శక సం. 1936)
(జ్యేష్ఠం [illegible]).

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజీ. నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము<br>తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమం గురించి .. | 1 |
| 2. | ప్రభుత్వ తీర్మానాలు<br>తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు నివాళులు అర్పించుట గురించి .. | 4 |
| 3. | వివరణ (స్టేట్‌మెంట్) హిమాచల్ ప్రదేశ్‌లోని బియాస్ నదిలో కొట్టుకుపోయిన విద్యార్థుల గురించి .. | 25 |
| 4. | ప్రభుత్వ తీర్మానాలు (కొనసాగింపు) ..<br>2. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కల్పించుట గురించి<br>3. పోలవరం ప్రాజెక్ట్ ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి<br>4. బొగ్గుగని కార్మికులకు చెల్లిస్తున్న వేతన, భత్యాలను ఆదాయపు పన్ను నుండి మినహాయింపు గురించి | 28 |


(తరువాయి మూడవ కవరులో)

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. వి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

5. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులను అభినందించుట గురించి
6. ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేయడం గురించి
7. పార్లమెంట్, శాసన మండళ్లలో 33% మహిళా రిజర్వేషన్ గురించి
8. పార్లమెంట్, అన్ని రాష్ట్రాల శాసనసభల్లో ఇతర వెనకబడి తరగతుల వారికి 33% రిజర్వేషన్ కల్పించడం గురించి
9. జాతీయస్థాయిలో ఇతర వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు గురించి

5. పోలవరం ప్రాజెక్ట్ ఆర్డినెన్స్ ఉపసంహరణపై చర్చ .. 38

6. ప్రకటనలు .. 59
1. టి.వి. 9 ఛానల్‌లో శాసనసభ గౌరవాన్ని కించపరుస్తూ ప్రసారం చేసిన కార్యక్రమం గురించి.
2. తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యదర్శి హోదాను, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాతో సమాన హోదాను కల్పించుట గురించి

7. మొదటి శాసనసభ మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక .. 63

-------

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (1వ శాసనసభ)

### (మొదటి సమావేశము: ఆరవ రోజు)

---

**శనివారము, జూన్ 14, 2014**

---

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

### సభా కార్యక్రమము

#### తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమం గురించి

MR. SPEAKER: Now, the Government Resolution.

శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు ఉద్యమం జరిగింది. 1969 నుండి మొదలుపెడితే, ఒక రకంగా చెప్పాలంటే అది 1969 కాదు, ఆ పరంపర 194852 నుండి కొనసాగింది. అది విద్యార్థుల ఉద్యమం. ఆ రోజు స్వంత రాష్ట్రంగా వెలుగొందుతున్న తెలంగాణా రాష్ట్రాన్ని హైదరాబాద్ స్టేట్ పేరుతో ఆంధ్ర రాష్ట్రంతో కలసి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేస్తామంటే ఆనాడు విద్యార్థి లోకం అంతా తీవ్రంగా వ్యతిరేకించారు. మనకు తెలుసు. తెలంగాణా సమాజం వ్యతిరేకించిందన్న విషయం చరిత్ర పుటల్లో ఉంది. శాసనసభ రికార్డులలో, తెలంగాణా చరిత్రలో ఈ విషయం స్పష్టంగా ఉండవలసిన అసరం ఉంది. నేను 194852 మధ్య జరిగిన ఉద్యమాన్ని ప్రస్తావిస్తాను. ప్రొఫెసర్ జయశంకర్ గారు ఈ సమయంలో వారు లేకపోవడం వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. తెలంగాణా సమాజానికి తీరని లోటు. ఆ లోటు ఎవరూ భర్తీ చేయలేరు. అటువంటి మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ గారు. మత్కాజి స్కూల్ దగ్గర రెండు దఫాలుగా ఉద్యమం జరిగింది. ఆ రోజులలో అయ్యదేవర కాళేశ్వర రావు అనే వ్యక్తి మద్రాస్ రాష్ట్ర స్పీకర్‌గా ఉన్నప్పుడు ఆ స్కూల్ దగ్గరకు గెస్ట్‌గా వచ్చినప్పుడు మీ తెలంగాణా భాష ఏమిటి, మీరు తెలుగు మరచిపోయారు, మీరు ముస్లిం పరిపాలనలో ఉన్నారు, మీ తెలుగులో ఉర్దూ

కలిసిపోయింది. కాబట్టి, మీరు ఆంధ్రప్రదేశ్‌లో కలిస్తేనే సంస్కరించబడతారు అని ఉపన్యాసమిచ్చారు. ఆ విధంగా ఉపన్యాసమిచ్చినప్పుడు తిరుగుబాటు చేసిన మొట్టమొదటి విద్యార్థి ప్రొఫెసర్ జయశంకర్ గారు. వారితోబాటు ఆరోజు తిరుగుబాటు చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ జరిగింది. తెలంగాణా సమాజం తెలంగాణా ప్రాంతం, ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ఎంత కుమిలిపోయిందో ఒక విషయం ప్రతీక. ప్రొఫెసర్ జయశంకర్ గారు నాకు చెబుతూ ఉంటారు. నన్ను రావ్ సాబ్ అని ప్రేమతో పిలిచేవారు. రావ్ సాబ్ నేను మీకు రెండు సంఘటనలు చెబుతాను. ఒకరోజు సిటీ కాలేజ్ దగ్గర విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అది కొంచెం హాటప్ అయి పోలీస్ ఫైరింగ్ జరగడంతో ముగ్గురు విద్యార్థులు చనిపోవడం జరిగింది. తదనంతరం కోపగించుకున్న తెలంగాణా విద్యార్థి లోకం ఇది దుర్మార్గం ఎంతో అన్యాయం మా విద్యార్థులను ఎందుకు కాల్చి చంపారని తెలంగాణా ప్రాంతంలో ఉన్న విద్యార్థులందరు సిటీ కాలేజ్ దగ్గర ప్రదర్శన చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. అందరు విద్యార్థులు బయలుదేరారు. అప్పుడు రవాణా సదుపాయం అంతగా ఉండేది కాదు. ఉన్నటువంటి లిమిటెడ్ బస్సులలోనే రావాలి. ప్రొఫెసర్ జయశంకర్ గారు సిటీ కాలేజ్ వద్దకు రావడానికి వరంగల్ నుండి ఆర్‌టిసి బస్సులో బయలుదేరారు. పోలీసు కాల్పులకు సంబంధించి నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి సిటీ కాలేజీకి ఆయన బయలుదేరారు. దురదృష్టవశాత్తు ఆర్‌టిసి బస్సు భువనగిరిలో ఫెయిల్ అయ్యింది. వారు సమయానికి రాలేకపోయారు. ఆరోజు అక్కడ మళ్లీ ఫైరింగ్ జరిగింది. మళ్లీ అక్కడ విద్యార్థులు చనిపోయారు. జయశంకర్ గారు వచ్చేటప్పటికి ఫైరింగ్ అయిపోయింది. రావ్ సాబ్ నిజంగా ఆరోజు 1948-52 మధ్య జరిగిన సంఘటనలో పాల్గొని ఉంటే నేను కూడా చనిపోయేవాడిని. తెలంగాణా సమాజం అనుభవించే క్షోభ ఇన్ని సంవత్సరాలు చూసే దుస్థితి నాకు తప్పేది. మనుషులు బతికుండాలని కోరుకుంటారు కాని చావాలని కోరుకోరు. తెలంగాణా సమాజం సమైకాంధ్రాలో అనుభవించిన దు:ఖం, ఆయన్ని ఎంతగా కలచివేసిందంటే నేను చనిపోతే బాగుండును ఈ బతుకు ఎందుకు అనుకున్నారు. జయశంకర్ గారు అంత కమిట్‌మెంట్‌తో పనిచేశారు. 1948-52 మధ్యలో జరిగిన ఉద్యమ పరంపరలో ఏడు మంది విద్యార్థుల బలిదానంతో తెలంగాణా ఉద్యమం మొదలయ్యింది. 1969లో 369 మంది ప్రజలు పోలీస్ ఫైరింగ్‌లో చనిపోయారు. ఆ తదనంతరం ఈ దఫా జరిగిన ఉద్యమంలో 1000-1500 మంది చనిపోయారు. శ్రీకాంత్‌రెడ్డితో ఆత్మబలిదానం మొదలయ్యింది. హృదయవిదారకం అధ్యక్షా. లోక్‌సభలో మాట్లాడదామనుకున్నాను. కేశవ్‌రావు గారు అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. రాజ్యసభ మెంబర్‌గా వారున్నారు. ఎక్కడో ట్రైన్ యాక్సిడెంట్ జరిగి నలుగురు చనిపోతే

పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు సంతాపం తెలిపారు. మా పిల్లలు పిల్లలు కారా మేము మనుషులం కాదా ఆ సంఘటన జరిగినప్పుడు కనీసం సంతాపం తెలియజేద్దామనే సంస్కారం లేదా అని వారు రాజ్యసభలో నిలదీశారు. అప్పుడు శాసనసభలో ఈటెల రాజేందర్ గారి నాయకత్వంలో పోడియం వద్దకు వచ్చి మొత్తుకున్నా ఆనాడు పట్టించుకునే నాథుడు లేడు. చనిపోయిన పిల్లలు తెలంగాణా కోసం బలిదానం చేస్తే వాళ్ల గొప్పతనాన్ని గుర్తించలేని కుసంస్కారంతో గతించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ చాలా కర్కశంగా వ్యవహరించింది. ఈనాడు తమ ఆధ్వర్యంలో తమరు ఈ తెలంగాణా తొలి శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు. శాసనసభ్యులందరూ ఓత్ తీసుకోవడం, స్పీకర్‌గా తమరు ఎన్నికవడం, డిప్యూటి స్పీకర్‌గా పద్మాదేవేందర్‌రెడ్డి గారు ఎన్నికవడం, గవర్నర్ గారు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించడం, సభ్యులందరూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం, చివరకు ప్రభుత్వం రిప్లై ఇవ్వడం అందుకు అందరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ తీర్మానాలున్నాయి కాబట్టి సమావేశాలను 14వ తేదీ వరకూ పొడిగిద్దామని అందరి శాసనసభా పక్షనేతలను రిక్వెస్ట్ చేస్తే వారు అందుకు అంగీకరించారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అమరవీరులకు, తెలంగాణా రాష్ట్రసాధన కోసం జరిగిన ఉద్యమ ప్రస్థానంలో అన్నింటికంటే విలువైనది, వెలకట్టలేని తమ జీవితాలను బలిపెట్టిన వాళ్లకు మించిన వారు లేరు. త్యాగంలో కూడా ఇది హయ్యస్ట్ అధ్యక్షా. దానికి మించిన త్యాగం ఇంకేది ఉండదు. బతకడం కోసం ఎవరైనా ఏమైనా చేస్తారు. చనిపోవడం అంటే మామూలు విషయం కాదు. ఒంటికి చిన్న నిప్పు తగిలితేనే విలవిలలాడతాము. అట్లాంటిది ఒంటి మీద కిరోసిన్ పోసుకొని తగలబెట్టుకోవడం అంటే ఎంత బాధ అధ్యక్షా. అప్పుడు కూడా వాళ్లు అమ్మా అయ్యా అన లేదు, "జై తెలంగాణా " అన్నారు. శ్రీకాంతచారి ఫోటోను నిమ్స్‌లో చూసి ఏడ్చాను అధ్యక్షా. నేను లేచి వెళ్తానంటే నాకు పర్మిషన్ ఇవ్వలేదు. నాయని నరసింహారెడ్డి గారు, కెప్టెన్ లక్ష్మీకాంతరావు గార్లకు ఫోన్ చేసి దయచేసి మీరు వెళ్లండి నేను రాలేకపోతున్నాను అని చెప్పాను. ఆ సంఘటన తలచుకుంటే ఇప్పటికీ నాకు కళ్లల్లో నుండి నీళ్లు వస్తాయి. చాలా బాధాకరమైన విషయం. ఈ రకంగా శ్రీకాంతాచారికి జరిగిన విషయంలో ఏమి చెయ్యాలో తెలియని పరిస్థితి అధ్యక్షా.

మీడియా సిబ్బందిని పిలిచి రిక్వెస్ట్ చేసాము, దయచేసి అగాథం పెంచే వార్తలు సృష్టించకండి. విద్యార్థులు చనిపోతున్నారు. తట్టుకోలేకపోతున్నారు అంటే వినలేదు. పిల్లలు చస్తున్నా లెక్కచేయలేదు. చివరికి తెలంగాణా సాకారం నెరవేరింది. ఈ సందర్భంలో తెలంగాణా

శాసనసభ తొలి కర్తవ్యం, ఈ రాష్ట్రసాధన కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకొని వారికి గౌరవప్రదంగా మౌనం పాటించాలి. తమరి అనుమతితో ఈ తీర్మానం.

తెలంగాణా రాష్ట్రసాధన కోసం ఆరు దశాబ్ధాల పాటు జరిగిన అలుపెరగని పోరాటంలో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయారు. 1969 లో స్వరాష్ట్ర నినాదంలో ఉద్యమించిన తెలంగాణా బిడ్డలను అప్పటి ప్రభుత్వం అత్యంత పాశవికంగా కాల్చివేసింది. ఆనాడు 369 మంది పోలీసు తూటాలకు బలయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వందలాది మంది విద్యార్థులు పరాయిపాలనలో బతకలేక స్వయం పాలన కావాలని కోరుకుంటూ అమూల్యమైన తమ ప్రాణాలను వదిలారు. తెలంగాణా వస్తే తప్ప ఇక్కడి ప్రజల బతుకులు బాగుపడవని, తమ చావు ద్వారానైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రత్యేక తెలంగాణ ఇస్తుందనే ఆశతో వారి ప్రాణాలను పణంగా పెట్టి స్వరాష్ట్ర ఉద్యమాన్ని నిలబెట్టిన త్యాగధనుల అమరత్వం అజరామరం. వారి త్యాగనిరతిని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదు. వారి త్యాగఫలమే ఈ తెలంగాణ రాష్ట్రం అని ఈ ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తుంది. తెలంగాణ ప్రజల బతుకు బాగుపడడం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ, వారి త్యాగనిరతికి ఈ సభ జోహార్లు పలుకుతోంది.

## ప్రభుత్వ తీర్మానాలు

### 1. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో ప్రాణాలు వదిలినఅమరవీరులకు నివాళులు అర్పించుట గురించి

తెలంగాణ రాష్ట్ర స్థాధన కోసం జరిగిన మహోద్యమంలో ప్రాణాలు వదిలిన అమరవీరులందరికీ ఈ సభ ఘనంగా నివాళులు అర్పిస్తోంది. 1969లో అసువులు బాసిన 369 మంది తెలంగాణ వీరులకు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్వచ్ఛందంగా ప్రాణాలు వదిలిన దాదాపు 1200 మంది వీరకిశోరాలకు ఈ సభ జోహార్లు అర్పిస్తూ తీర్మానం చేస్తోంది.

Speaker Sir, I beg to move:

" That this House unanimously resolves to pay tributes to the martyrs of Telangana who sacrificed their lives for the cause of Telangana "

MR. SPEAKER: Motion moved.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వకంగా సమర్థిస్తూ తెలంగాణా రాష్ట్రం అధికారికంగా

జూన్ 2వ తేదీన ఏర్పడిన సందర్భంలో, జూన్ 9వ తేదీ నాడు శాసనసభ ప్రారంభమైన సందర్భంలో మేము అందరం కూడా ఎదురుచూస్తున్నాం. తెలంగాణా రాష్ట్రం ఏర్పడడానికి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణ త్యాగం చేసినటువంటి అమరవీరులు మలిదశ ఉద్యమంలో దాదాపు 1200 మంది యువతీయువకులు ప్రాణత్యాగం చేయడం జరిగింది. అలాంటి వాళ్లకు మొట్టమొదటి రోజున సంతాపం తెలిపే తీర్మానం ఉంటుందని మేమందరం భావించాము. మొన్న జరిగిన బిఏసిలో గౌరవ ముఖ్యమంత్రి గారు సభా వ్యవహారాల మంత్రి గారిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఆ రోజు బిఏసిలో చెబుతూ మనం ప్రత్యేకంగా మన శాసనసభ కార్యక్రమాలు అయిపోయిన తరువాత చివరి రోజైన శనివారం రోజున ప్రభుత్వ కార్యక్రమంగా సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వారు చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమం కొత్త కాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు 1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పాటు చెయ్యాలి అనే ప్రతిపాదన వచ్చినప్పుడు హైదరాబాద్ రాష్ట్రాన్ని ఒక ప్రత్యేక రాష్ట్రంగా అదే విధంగా కొనసాగించాలని ఫజల్ అలీ కమీషన్ రికమండేషన్ ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ ఒత్తిడిల వల్ల కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగు మాట్లాడే తెలంగాణా ప్రాంతాన్ని హైదరాబాద్ రాష్ట్రం నుండి విడదీసి సీమాంధ్రతో కలిపి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ప్రజలెవరూ ఈ కలయికకు ఇష్టపడలేదు. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో ఒప్పుకొని కాపురం చేయడం జరిగింది. 1956లో రాష్ట్రం ఏర్పాటైన సందర్భంలో మనకు అనేక హామీలు, ఒడంబడికలు మన పెద్దలు ఇవ్వడం జరిగింది. తరువాత సీమాంధ్ర ముఖ్యమంత్రులలో ఏ ఒక్కరూ ఈ హామీలను నిలబెట్టుకోలేదు. ఏ ఒక్క హామీని అమలుపరచడానికి ప్రయత్నం చెయ్యలేదు. కేవలం 13 సంవత్సరాలలోనే తెలంగాణా అనే ప్రత్యేక రాష్ట్రం కావాలని 1969లో ఒక గొప్ప ఉద్యమం, మరీ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి రావలసిన ఉద్యోగావకాశాలను ఆంధ్రా ప్రాంతం వారు అక్రమంగా ఆక్రమిస్తున్నారు అనే పేరుతో ఈ ఉద్యమం ఖమ్మం జిల్లాలో మొదలయ్యింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న యువకులను, ప్రజలను పోలీసు తుపాకి గుళ్లకు గురి చేసి 369 మందిని బలితీసుకున్నారు. కొన్ని ప్రత్యేక కారణాల వల్ల ఇంత గొప్ప ఉద్యమం వచ్చినా, శ్రీమతి ఇందిరా గాంధీ గారు లాంటి మహానాయకురాలు పాకిస్తాన్ నుండి బాంగ్లాదేశ్‌ను విడగొట్టిన నాయకురాలు ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాను విడగొట్టలేకపోయారని అనే మాటను నేను మననిచేస్తున్నాను. దానికి కొన్ని ప్రత్యేక కారణాలున్నాయి. యూఎన్‌ఓలో ఈ ఎర్స్‌వైల్ హైదరాబాద్ రాష్ట్రాన్ని ఒక ప్రత్యేక దేశంగా గుర్తించమనే కేసు పెండింగ్‌లో ఉందనే మాట మనం చరిత్రలో వింటున్నాము.

10.24 ఉ.
ni/kbs

అలాంటి కారణాల చేత మనం తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకోలేకపోయాం. కానీ, మనకు ఎన్నో రాయితీలు, హామీలు ఇచ్చారు, 8 పాయింట్ ఫార్ములా అనండీ, 6 పాయింట్ ఫార్ములా ఇచ్చారు.. ఎప్పుడు తెలంగాణాకు ద్వారాలు తెరుచుకున్నా, సీమాంధ్ర ప్రాంత నాయకులు గానీ, ప్రజలు గాని ఇష్టపడలేదు. వాటిని ఏవిధంగా తగ్గిద్దామన్న ప్రయత్నం తప్ప మరొకటి లేదు. ఆ ప్రకారం ఆ రోజున్న ఉద్యమంలో 369 మంది పోలీసు తూటాలకు బలైనా కూడా తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకోలేకపోయాము.

అటు తరువాత, 2000 సంవత్సరంలో ఉత్తర భారతదేశంలో ఆనాడున్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేసిన సందర్భంలో, మళ్లా చిన్న రాష్ట్రాల ఏర్పాటు ప్రక్రియ మొదలయ్యింది. కానీ, ఎన్నో అర్హతలున్న తెలంగాణా మాత్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడలేకపోయింది. ఈ రాష్ట్రం ఏర్పడితే బాగుంటుందని భావించి, పార్లమెంటులో ఏకాభిప్రాయంతో మూడు రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లును పాస్ కావడానికి సహకరించినటువంటి కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలైన సోనియాగాంధీ గారికి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతం నుండి ఎన్నుకోబడిన 41 మంది శాసన సభ్యులం కలిసి మీరు తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురండి అని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆనాడు ప్రధానిగా ఉన్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారిని, హోం శాఖా మంత్రిగా ఉన్న అద్వానీ గారిని కలిసి తెలంగాణా రాష్ట్రాన్ని ఇప్పించమని కాంగ్రెస్ పార్టీ తరఫున 41 మంది శాసన సభ్యులం కోరడం జరిగింది. అదే ఈనాడు నూతనంగా ఏర్పడ్డటువంటి రాష్ట్రానికి ఒక బీజమనే మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను.

తరువాత, కేసీఆర్ గారు 2001లో వారు వారికుండే పదవుల్ని కూడా త్యజించి, తెలుగుదేశం పార్టీ నుండి బయటకు వచ్చి తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకురావడం జరిగిందనే మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. కానీ, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు 2004లో ముఖ్యమంత్రిగా రావడం జరిగింది. ఆ విధంగా 2004 లో ముఖ్యమంత్రి అయిన తరువాత, తెలంగాణా ఉద్యమం, తెలంగాణా రాష్ట్రం ఏర్పడడం వారికి ఏ మాత్రం ఇష్టం లేకుండా ఉండేది. నాతో అనేక పర్యాయాలు చెప్పేవారు. నేను వారికి చాలా దగ్గర అనుచరుడుగా ఉండేవాడిని. " ఒక్క తెలంగాణా విషయంలో మీరు ఏం చేసినా నేను ఒప్పుకోను. మిగతా అంతా మీరు ఏం అడిగినా నేను చేయగలుగుతాను, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అంటే నేను ఒప్పుకోను" అనే మాట వారు ఖరాఖండిగా అనేక పర్యాయాలు నాతో చెప్పేవారు. అలాంటి సందర్భంలో ఏదైతే తెలంగాణా

వస్తుందనే భావనతో కాంగ్రెస్–టిఆర్ఎస్ పొత్తుతో 2004 ఎన్నికల్లో పోటీ చేశామో, తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా ప్రజలు ఏకమై, తెలంగాణాకు అనుకూలమని చెప్పిన పార్టీలకు పట్టం కట్టడం జరిగింది. తెలంగాణా రాష్ట్రం 2004 నుండి 2009 లోపు ఏర్పడుతుందనే భావన ప్రజల్లో ఉన్నప్పటికీ, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నందువల్ల అది సాధ్యం కాలేదు. శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి ప్రయత్నం చేసినా కూడా, వారు ఒప్పుకునే పరిస్థితి ఆ రోజు లేదనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నుండి విడిపోయి, ఆనాడు తెలంగాణాకు అనుకూలమని ఒక లేఖ ఇచ్చినటువంటి టిడిపితో కలిసి ఎన్నికలకు పోయినా కూడా ఆ రోజున కాంగ్రెస్ పార్టీ సింగిల్ మెజారిటీతో అధికారంలోకి రావడం జరిగిందనే మాట కూడా మనవి చేస్తున్నాను. కానీ, డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన మూడు మాసాల్లోనే హెలికాప్టర్ క్రాష్‌లో చనిపోయినందున, ఆ రోజున డా.కె.రోశయ్య గారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో కేసీఆర్ గారు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు ఇది సరైన సమయమనే ఉద్దేశంతో వారు ఆమరణ నిరాహారదీక్ష చేయడం, పెద్ద ఎత్తున తెలంగాణా ప్రాంతమంతా కూడా ఉద్యమం రావడం, విద్యార్థులందరూ ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీతో పాటు, తెలంగాణా ప్రాంతంలో ఉండేటటువంటి అన్ని విద్యాలయాల విద్యార్థులు ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని ప్రకటించడం, ఆ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ గారు యూపిఏ ఛైర్‌పర్సన్‌గా ఉండి డిసెంబరు, 9, 2009 నాడు వారి పుట్టిన రోజున పార్లమెంటులో ఆనాటి హోంమంత్రి చిదంబరం గారి నోటి ద్వారా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మొదలుపెడుతున్నామనే మాట ప్రకటించడం జరిగింది. ఆ రోజున తెలంగాణా ప్రజల సంతోషానికి అవధుల్లేవనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను.

తరువాత జరిగిందేమిటి? పార్టీలకు అతీతంగా, సీమాంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీతోపాటుగా, టిడిపి, ఇంకా ఇతర అన్ని పార్టీల సభ్యులు ఏకమై మూకుమ్మడి రాజీనామాలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని పడగొడతాం, రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొడతాం, మీరు తెలంగాణా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటే మాత్రం మీకు సీమాంధ్రలో మనుగడ ఉండదని చెప్పడం వల్ల, ఎన్నికలయ్యి కేవలం మూడు, నాలుగు మాసాలే అయినందున, ప్రభుత్వాన్ని కూలగొట్టుకోవడం బాగుండదనే ఉద్దేశంతో, సరైన సమయం కోసం వేచిచూద్దామని సోనియా గాంధీ గారు వెనక్కు తగ్గడం జరిగిందనే మాట మీకు మనవి చేస్తున్నాను. ఆ సందర్భంలో ఈ తెలంగాణా ప్రాంతంలో ఉండేటటువంటి విద్యార్థినీ విద్యార్థులు, యువకులు

అనుకున్నదేమంటే – పార్లమెంటులో హోంమంత్రి గారి నోటి నుండి ప్రకటన వచ్చిన తరువాత కూడా, సీమాంధ్ర ప్రాంత పెట్టుబడిదారులు ఈ తెలంగాణాను అడ్డుకోవడం జరిగింది. ఇక ఈ తెలంగాణా రాదనే నిరుత్సాహంతో, కనీసం తెలంగాణా రాష్ట్ర సాధన కోసం మా ప్రాణాలన్నా అర్పిస్తే, మా ఆత్మబలిదానమిస్తేనన్నా వస్తుందేమోనన్న ఉద్దేశంతో, మేము బాగుపడకపోయినా మా ముందు తరాలన్నా బాగుపడతాయన్న ఆశతో, మా అన్నా తమ్ముళ్లన్నా బాగుపడతారన్న ఉద్దేశంతో అత్యంత విలువైన ప్రాణాల్ని దాదాపు 1200 మంది యువతీ యువకులు ఈ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకై త్యాగం చేశారనే మాట తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా చాలా పత్రికల్లో చూస్తే, మనకే రోమాలు నిక్కబొడుచుకునే పరిస్థితి, చూడలేనటువంటి దృశ్యాలు, ఒంటిపైన కిరోసిన్ పోసుకుని సొంతంగా అగ్గిపెట్టుకోవడం, చెట్లకు ఉరివేసుకోవడం, పెద్ద పెద్ద భవనాలపై నుండి కిందికి దూకడం, దాని తరువాత క్రిమి సంహారక మందులు త్రాగి వారు చనిపోతుంటే, ఒక్కొక్కరుగా నేలకొరుగుతుంటే అది చాలా బాధాకరమైన విషయం అనే మాట కూడా మీకు మనవి చేస్తున్నాను. వారి ఆత్మ బలిదానమే నేడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమైందనే మాట కూడా ఈ సందర్భంగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకంటే, కేవలం మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ కూడా చర్చించుకునే అంశమయ్యారు. ఎంతో గొప్ప భవిష్యత్తు ఉండి ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు, మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్‌లో ఉండే విద్యార్థులు, యువతీయువకులు తమ అత్యంత విలువైన ప్రాణాలను తెలంగాణా గురించి బలిస్తున్నారంటే, చాలా బలమైన కారణం తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో ఉంది, ఎంతో అన్యాయాలు ఇక్కడ జరుగుతున్నాయి, ఆ అన్యాయాలు ఇక్కడ తట్టుకోలేకనే, ప్రతిఘటించలేకనే ఈ రోజు వీరంతా ఆత్మత్యాగాలు చేస్తున్నారనే చర్చ ప్రపంచవ్యాప్తంగా వచ్చిందనే మాట నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీకాంతాచారి నుండి మొదలుపెట్టుకుంటే, చివరిగా చనిపోయిన 1200 మంది యువతీ యువకులు ఈ రోజు ఈ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన కారణమయ్యారనే మాట మీకు మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్య భారతదేశానికి, బ్రిటీషు సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యం రావడానికి, ఏదైతే ఆ రోజు మహాత్మాగాంధీ గారి నాయకత్వంలో భారతదేశం అంతా కూడా ఒక్కతాటిపై నడిచి, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన సందర్భంలో ఎంతోమంది జైళ్లకు పోయారు. ఆస్తులు పోగొట్టుకున్నారు, ప్రాణాలు పోగొట్టుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అలాంటి వారిని ఆదరించి, వారిపై ఉండే

గౌరవంతో వారికి అనేక రాయితీలు ఇవ్వాళ భారత ప్రభుత్వం ఇస్తోంది. వారు చేసినటువంటి త్యాగాలకు ప్రతిఫలంగా రాయితీలు ఇస్తుందనే మాట కూడా తమరి ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా తల్లిదండ్రులు ఎంతో ఆశపెట్టుకుని, ఎంతో కష్టపడి వాళ్లని చదివించారు. వాళ్లు చదువుకుని ఉద్యోగం వస్తే, తమ కుటుంబాలకు అండగా, ఆసరాగా ఉంటారని భావించారు. అదేవిధంగా, ఈ తెలంగాణా ఉద్యమంలో భాగంగా నిర్వహించిన సకల జనుల సమ్మెకు ఒక ప్రత్యేకత ఉంది. గతంలో 1969 లో వచ్చిన తెలంగాణా ఉద్యమం కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమయ్యింది. చదువుకున్న వర్గాలు, ఉద్యోగులు, విద్యార్థులు, ఒక అప్పర్ స్ట్రాటా వరకు మాత్రమే పరిమితమయ్యింది. కానీ, ఈ మలి దశ ఉద్యమం మాత్రం గ్రామ గ్రామాన అన్ని కుల సంఘాలు, అన్ని ఉద్యోగ, విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములయ్యారని మీకు మనవి చేస్తున్నాను. మరీ ముఖ్యంగా వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, సమాజంలో అట్టడుగున ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ తెలంగాణా రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో ప్రాణాలకు తెగించి పోరాడారు. అదేమాదిరిగా ప్రాణాలు త్యాగం చేశారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో పాలుపంచుకున్న సమరయోధులకు ఏ విధంగా అయితే భారత ప్రభుత్వం ఉద్యోగాలు, పెన్షన్లు వంటి సౌకర్యాలు, విమానాల్లో, బస్సుల్లో ఉచిత ప్రయాణాలు, రాయితీలు కల్పిస్తుందో, అదేవిధంగా వీటన్నింటినీ ఈ అమరుల కుటుంబాలకు కల్పించాలని తమరి ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తున్నాను. వారు చేసినటువంటి ఈ బలిదానాలను దేనితోనూ సమానంగా విలువ కట్టలేమనే మాట కూడా మనవి చేస్తున్నాను. అలాంటి యువతీ యువకుల బలిదానం తెలంగాణా చరిత్ర మరచిపోదనే మాట మనవి చేస్తూ, ఈ రోజు భారత దేశంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ సందర్భంలో, ఈ రాష్ట్రం ఏర్పాటుకు ప్రధాన కారణమైన 1200 మంది యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున నివాళులర్పిస్తూ, వీరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని, స్వాతంత్ర్య సమరయోధులకు ఏ హోదా, రాయితీలైతే, సదుపాయాలైతే భారత ప్రభుత్వం కల్పిస్తోందో, అదే మాదిరిగా ఈ కుటుంబాలకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

తొలి ఉద్యమంలో ఎవరైతే 369 మంది పోలీసు తుపాకీ గుళ్లకు బలయ్యారో, వాళ్లని కూడా ఈ 1200 మందితో సమానంగా పరిగణించి, ఏ రాయితీలైతే ఇవ్వాలని మనం భావిస్తున్నామో, అలాంటివి రాయితీలు, గౌరవం వీరిక్కూడా ఇవ్వాలని నేను తమ ద్వారా

సభకు, ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మరొక్కసారి ఈ 1200 మంది యువకిశోరాలకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యమివ్వాలనే మాట మనవి చేస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మరొక్కసారి హృదయపూర్వకంగా బలపరుస్తూ, మీరిచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణా..

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, మొట్టమొదటి శాసన సభలో ఈ రాష్ట్రం ఏర్పడడానికి ఆత్మ బలిదానాలు చేసుకున్న విద్యార్థులు, ఉద్యమ కారులు, వాళ్ల ఆత్మకు శాంతి చేకూరాలని, వారిని స్మరించుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణంగా మద్దతు పలుకుతూ ఉద్యమ నేపథ్యాన్ని కూడా ఈ రోజు మనం స్మరించుకోవాల్సిన సందర్భమిదని మనవి చేస్తున్నాను. మొట్టమొదట తెలంగాణా ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదలయ్యింది. చాలా సందర్భాలలో కొంతమంది పెద్దలు, మిత్రులు మాట్లాడుతుంటారు. ఖమ్మం జిల్లాలో అసలు తెలంగాణా ఉద్యమమే లేదు, ఖమ్మం ప్రజలు తెలంగాణా రాష్ట్రమే కోరుకోవడం లేదంటూ చాలా మంది పెద్దలు, చాలా సార్లు ఇదే సభలో గత ముఖ్యమంత్రులు మాట్లాడిన సందర్భాలు చూశాము. కానీ, 1968-1969 లో మొట్టమొదటి తెలంగాణా ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదలైంది. అక్కడ మొదలైన తెలంగాణా ఉద్యమం ఉస్మానియా విశ్వ విద్యాలయమే ఈ ఉద్యమానికి వేదికైంది. ఆ ఉద్యమమే ఊపిరిగా తెలంగాణా విద్యార్థులు జీవించారు. ఆ ఉద్యమమే ఉప్పెనలా ఎగిసిపడ్డది. అగ్గి కణమై పెల్లుబికింది ఆ ఉద్యమమే. తమకు తామే మరణ శాసనం రాసుకుని, తమ బలమైన తెలంగాణా ఆకాంక్షను చాటిచెప్పారు ఆనాటి విద్యార్థులు. ఈ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఏ ఉద్యమానికి లేని విశిష్టత తెలంగాణా ఉద్యమానికి చేకూర్చారు. తెలంగాణా విద్యార్థులు ప్రాణ త్యాగంతో నిరసన తెలపడమనేది ఎక్కడైనా ఇలాంటి సంఘటన జరగలేదు. మన తెలంగాణాలో ఇలాంటి సంఘటన జరగడం ప్రపంచ ఉద్యమాలన్నింటికీ కూడా తలమానికం. అయితే, ఈ సందర్భంగా ఒంటికి నిప్పంటించుకున్న శ్రీకాంతాచారి, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఎదురెళ్లి ప్రాణాలు తీసుకున్న సుమన్, సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకున్న కానిస్టేబుల్ కృష్ణయ్య, ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సిసి గేటు దగ్గర కట్టె కాలిన యాదయ్య, ఒక వేణుగోపాల్‌రెడ్డి, ఒక శ్వేత, ఒక యాదిరెడ్డి, ఒక శంకర్, ఒక సువర్ణ, ఒక ఇషాంత్ రెడ్డి అలా ఎందరో. ఒకరు ఉరితాడును ముద్దాడితే, మరొకరు పురుగుల మందును పాయసంగా తాగారు. కాలేజీకి వెళ్లే కొడుకు, కాటికి పయనమయ్యాడు. బైకు మీద ఆఫీసుకు వెళ్లిన భర్త, అంబులెన్స్‌లో శవమై ఇంటికొచ్చాడు

ఈ ఉద్యమంలో. కూలి కోసం వెళ్లిన తండ్రి కూడా పొలంలో కుప్పె కూలిపోయాడు తెలంగాణా రాష్ట్రంలో. ఇలా చెప్పుకుంటే పోతే, తెలంగాణా గట్టు మీద వందల కొద్దీ కన్నీళ్లు పెట్టించే సంఘటనలున్నాయి. ఈ త్యాగం తమ కోసం, తమ కుటుంబాల కోసం కాదు. తమ ప్రాంతం కోసం ఒకరి త్యాగం కాదు. 1200 మంది మలి ఉద్యమంలో ప్రాణాలు త్యాగం చేస్తే, 369 మంది తొలి ఉద్యమంలో ప్రాణాలు తీసుకున్నారు సమైక్య రాష్ట్రంలో. ఈ రోజు ఈ ఉద్యమకారుల ప్రాణ త్యాగాల వల్ల ఒక ఆకాంక్ష నెరవేరింది. ఒక ఉద్యమస్ఫూర్తిని పంచింది. ఒక ఉద్యమ నినాదాన్ని నిజం చేసింది. ఒక చైతన్యం భావి తరానికి భరోసానిచ్చింది. ఒక స్వప్నం పార్లమెంటు సాక్షిగా సాక్షాత్కరించింది. ఒక సమరం త్యాగాల బాటలో, పోరాటాల బాటలై అమరవీరుల ఆశయాలకు ఆయువు పోసింది. ఈ రోజు 29 వ రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భవించింది. ఈ సందర్భంగా ఇప్పుడు తెలంగాణా ఒక ప్రాంతం కాదు. తెలంగాణా ఒక రాష్ట్రం. మరి ఈ సందర్భంగా ఎవరి త్యాగాల వల్ల, ఆత్మబలిదానాల వల్ల ఇవాళ తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డదో, ఆ త్యాగాలను గుర్తించి, గౌరవించాల్సిన బాధ్యత ఉంది. తమ బిడ్డలు కానరాని లోకాలకు పోయినా, నాలుగు కోట్ల జనాలకు గొంతుక అయినందుకు, మట్టి తల్లి రుణం తీర్చుకున్నందుకు, తెలంగాణా కల సాకారమైన వేళ అమరవీరుల తల్లిదండ్రులు గర్వపడుతున్నారు. జూన్, 2 నుండి తెలంగాణా ప్రాంతం కాదు, ఒక రాష్ట్రం. ఇప్పుడు చేయాల్సింది అమరవీరుల త్యాగాలను కీర్తించడం మాత్రమే కాదు, వారి త్యాగాలను గుర్తించడం. వారి కుటుంబాలను ఆదుకోవడం, ఆర్థికంగా అండగా నిలబడడం ఈ రోజు ఈ సభ చేయాల్సింది. అమరవీరుల కుటుంబాలు చిరునవ్వులు చిందించినప్పుడే, వారి ఆత్మబలిదానాలకు పూర్తిగా అర్థముంటుంది. ఈ దిశగా తెలంగాణా తొలి ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తుందని మేం అనుకుంటున్నాం. కాబట్టి, ఈ రోజు తమ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మేం విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ త్యాగాల గురించి మనం ఎన్ని గంటలు, ఎన్ని రోజులు చర్చించుకున్నా తక్కువే అవుతుంది. కానీ, వాళ్ల పట్ల, ఆ కుటుంబాల పట్ల ఈ ప్రభుత్వం కరుణతో, దయతో, దయార్ద్ర హృదయంతో వారందర్నీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ఈ రోజు మనమంతా ఇక్కడ నిలబడి తెలంగాణా రాష్ట్ర శాసన సభలో మాట్లాడుకుంటున్నామంటే వాళ్ల ప్రాణ త్యాగాల ఫలితంగానే ఈ రోజు ఈ సభలో కూర్చోగలిగాం, శాసన సభ్యులమై ఈ సభలోకి రాగలిగాం. కాబట్టి, ఒక్కటే తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మహాత్మాగాంధీ గారు జనవరి 30 తారీకున మరణించారో, దాన్ని అమరవీరుల దినంగా ఈ రోజు కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. అదేవిధంగా దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ మార్చి, 23 వ తేదీన ఉరికంబాన్ని ముద్దాడిన దినాన్ని కూడా అమరవీరుల

దినంగా భారత ప్రభుత్వం చేస్తోంది. ఇదే కాదు. పోలీసులు అక్టోబర్, 21 న లడఖ్‌లో చైనీయుల కాల్పుల్లో చనిపోయిన 10 మంది పోలీసులు అమరులైతే ఆ దినాన్ని అమరవీరుల దినంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాటిస్తున్నాయి. కాబట్టి, ఈ రోజు అదేవిధంగా తెలంగాణా ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పి, మలి ఉద్యమంలో శ్రీకాంతాచారి ప్రాణ త్యాగమేదైతే ఉందో, మొట్టమొదట ముందుకు వచ్చి ఏ రోజైతే శ్రీకాంతాచారి మరణించాడో, ఆ రోజున అమరవీరుల స్మారక దినంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేస్తే ఖచ్చితంగా మనం వారిని గుర్తుపెట్టుకున్నట్టు ఉంటుంది. వాళ్లను గౌరవించినట్టు ఉంటుంది. కాబట్టి, ఈ రోజు శ్రీకాంతాచారి కుటుంబాన్ని, శ్రీకాంతాచారి కామినేని ఆసుపత్రిలో ఉన్నప్పుడు, మా నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు వారిని ఆదుకోవడమే కాదు, శ్రీకాంతాచారి ట్రీట్‌మెంటుకు కావాల్సిన సహాయ సహకారాలను కూడా అందించిన సందర్భాన్ని మనం ఈ రోజున గుర్తు చేసుకోవాల్సిన సందర్భమిది. కాబట్టి, మేం ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాం. ప్రొఫెసర్ జయశంకర్ గారు, కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతులను, వర్ధంతులను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జరపడం ద్వారా ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన వారిద్దరినీ కూడా రాష్ట్ర ప్రభుత్వం, నాలుగు కోట్ల మంది తెలంగాణా ప్రజలు స్మరించుకోవడానికి అవకాశముంటుంది కాబట్టి, దాన్ని కూడా ముందుకు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తుందని మేం భావిస్తున్నాము. అయితే, ఈ రోజు చనిపోయిన కుటుంబాలు, ప్రాణ త్యాగాలు చేసిన వారి కుటుంబాలను మాత్రమే మనం గుర్తిస్తున్నాము. నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. సాధ్యాసాధ్యాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి. భారత ప్రభుత్వం స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసినప్పుడు, ఎవరి మీదైతే కేసులున్నాయో వాళ్లందర్నీ స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించి, ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాల్ని గానీ, గుర్తింపూ, గౌరవాన్నివ్వడం గానీ జరిగింది. కాబట్టి, ఇవాళ తెలంగాణా ఉద్యమంలో ఎవరైతే విద్యార్థులు గానీ, ఉద్యమ కారులు గానీ, ఉద్యోగస్తులు గానీ భాగస్వామ్యం తీసుకున్నారో, ఎవరి మీదైతే అధికారికంగా వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు రిజిస్టరయ్యాయో, వారందర్నీ గుర్తించాల్సిన బాధ్యత, గౌరవించాల్సిన బాధ్యత, వారందరికీ అన్ని రకాల సహాయ సహకారాలు అందించి ఏ రకంగా స్వాతంత్ర్య సమరయోధులకు కేంద్ర ప్రభుత్వం ఏవైతే బెనిఫిట్స్ ఇస్తుందో, ఆ రకమైన బెనిఫిట్స్‌ను తెలంగాణా ప్రభుత్వం గుర్తించి అందరికీ కూడా ఇలాంటి అవకాశాలను కల్పిస్తే బాగుంటుందని తెలుగు దేశం పార్టీ పక్షాన మేం ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

10.20 ఉ.
Kv/Kbs/mm.

కాబట్టి ఇక్కడ ఎవరం కూడా బేషజాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఎవరం అటుగా, ఇటుగా ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. మనమందరం

కలిసికట్టుగా తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం తీసుకున్న ప్రతి ఒక్కరిని గుర్తించి నష్టపోయిన వాళ్ళను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. దానికి సహకరించాల్సిన బాధ్యత మా మీద కూడా ఉన్నది కాబట్టి, సంపూర్ణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల తీసుకునే ఏ నిర్ణయమయినా కచ్చితంగా వాళ్ళకిచ్చే ఉద్యోగాలు గానీ, వాళ్ళకిచ్చే పది లక్షల రూపాయలు గానీ, లేదా వాళ్ళకిచ్చే రాజకీయపరమైన ఏమైనా పదవులిచ్చినా, గతంలో పెద్దలు దయాకర్ రావు గారు శ్రీకాంతాచారి తల్లిగారికి పాలకుర్తి టికెట్ ఇస్తే పోటీపెట్టకుండా గెలిపిస్తామని చెప్పిన సందర్భం కూడా తమరికి ఈ రోజు గుర్తుచేస్తున్నాను. తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారి అనుచరులకు, వారి సహచరులకు, ఉద్యమంలో తమతోపాటు ఉన్నవాళ్ళను చాలా మందిని గుర్తించి, గౌరవించి సలహాదారులుగా నియమించుకుని, వాళ్ళందరికి కూడా కేబినెట్ హోదా ఇచ్చారు. మాకేమీ అభ్యంతరం లేదు. ప్రభుత్వ పరిపాలనలో సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. ఎట్లనో మనం ఉద్యమకారుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం గానీ, వారికోసం ప్రత్యేకంగా కార్యక్రమాల్ని చేపట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి, శ్రీకాంతాచారి గారి తల్లిని శాసనమండలికి తీసుకువస్తారో, లేదో అది ముఖ్యమంత్రిగారి ఇష్టం, లేదా ఉద్యమకారులకు ఏదైతే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందో, అమలు చేయడానికి ఏదైనా కమిటీగానీ, ఏదైనా నిర్ణయం గానీ ప్రభుత్వం తీసుకుంటే, ఎవరైతే ఆత్మబలిదానాలు చేసుకున్నారో ఆ విద్యార్థుల తల్లిదండ్రులను తీసుకుని వచ్చి పెడితే బాగుంటుంది కాబట్టి, ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారు దీనిని పరిగణనలోనికి తీసుకుంటారని మేము భావిస్తున్నాం. ఏది ఏమైనా అమరవీరుల పట్ల ప్రభుత్వం ఏ తీర్మానంతో ముందుకు వచ్చిందో, దానికి తెలుగుదేశం పార్టీ పక్షాన మేము మద్దతు పలుకుతున్నాం. ఉద్యమకారులను ఆదుకోవాల్సిందిగా మళ్ళీ ఒక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

جناب جعفر حسین :(Sri Jaffar Hussain) Hon'ble Speaker Sir, thank you so much for giving this opportunity to me. جناب کے سی آر چیف منسٹر صاحب کو سب سے پہلے میں یہ کہنا چاہتا ہوں کہ تلنگانہ اسمبلی میں جو پہلا resolution پیش کیا گیا ہے وہ شہیدوں کے لئے پیش کیا گیا ہے جس کے لئے میں ان کو میری طرف سے اور میری پارٹی کی طرف سے مبارکباد پیش کرنا چاہتا ہوں۔ میں تلنگانہ اسمبلی کے اندر first time elect ہو کر آیا ہوں۔ میری خوش قسمتی ہے کہ میں تلنگانہ اسمبلی میں ممبر بن کر آپ لوگوں کے بیچ میں بات کر رہا ہوں، اور سب سے زیادہ خوشی مجھے اس بات کی ہے کہ جس اسمبلی میں اسپیکر صاحب، چیف منسٹر صاحب اور میرے ساتھی بیٹھے ہیں وہ میری constituency میں آتا ہے، اور میں بحیثیت ایم ایل اے آپ کے بیچ میں جو سب سے پہلے میں مائک پکڑا ہوں تو وہ مائک کے ذریعہ مجھے شہیدوں کے لئے بولنے کا موقع دیا گیا ہے، اس کے لئے میں سب سے زیادہ خوش ہوں۔ میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ 1969 میں جو 369 لوگ شہید ہوئے ہیں، اور ابھی کے جو movement میں قریب بارہ سو لوگ شہید ہوئے ہیں، ان سب کے لئے ہماری پارٹی کی طرف سے ہم ضرور آپ کے resolution کی تائید کرتے ہیں، اور خاص طور پر میں ان تمام شہیدوں کو خراج پیش کرنا چاہتا ہوں اور چیر کے ذریعہ چیف منسٹر صاحب سے یہ درخواست کرنا چاہتا ہوں کہ حکومت کو ان کے افراد خاندان کی ایسی مدد کرنی چاہئے جس سے ان کو جو شہید ہوئے ہیں، ان کی کمی محسوس نہیں ہونی چاہئے۔ No doubt، وہ جب دنیا سے جاتے ہیں تو ان کی کمی محسوس ہوتی ہے مگر ان لوگوں کے ساتھ ہمیں اس طریقے سے پیش آنا چاہئے جس کی وجہ سے وہ لوگ ہمیشہ یہی سوچیں کہ ان کی قربانیوں کی وجہ سے آج ہم اس اسمبلی ہال میں بحیثیت تلنگانہ ایم ایل اے بن کر بیٹھے ہیں۔ تو میں سی ایم صاحب کے اس resolution کی تائید کرتا ہوں اور میں امید کرتا ہوں کہ یہ تلنگانہ اسمبلی آئندہ ایک اچھے طریقے سے چلے گی۔ ان شہیدوں کو اگر ہمیں خراج پیش کرنا ہے تو ہمیں discipline کا مظاہرہ کرنا چاہئے اور اچھے طریقے سے اسمبلی چلانا چاہئے۔ ان کلمات کے ساتھ میں رخصت چاہتا ہوں۔ Thank you so much.

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి ఈ తెలంగాణ అమరవీరుల సంతాప తీర్మానానికి భారతీయ జనతా పార్టీ సమర్థిస్తూ, ఆ తీర్మానాన్ని బలపరుస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం యొక్క పాశవిక చర్యల వల్ల 369 మంది బలిదానమైతే, ప్రభుత్వం యొక్క దమనకాండ, అణచివేత చర్యలకు వీరోచితంగా పోరాడి ఆరోజు వాళ్ళు ప్రాణాలు బలి త్యాగం చేశారు. ఆ 369 మందిలో దాదాపు వారి కుటుంబసభ్యులను పరిశీలించినట్లైతే, ఆనాడు చనిపోయినటువంటి కుటుంబాల సభ్యుల్లో వరంగల్ జిల్లాకు సంబంధించి షేక్ ఫకీర్ అనే వ్యక్తి చనిపోతే వారి తల్లి ఫాతిమా బీ మాత్రమే ఈ రోజు జీవించి ఉన్నటువంటి సంగతి ఒకసారి మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు మిగతా అందరూ కూడా వారి కుటుంబ సభ్యులు పిల్లలు గానీ జీవించి లేరనేది వాస్తవం. ఈ ఫాతిమాబీని కూడా ప్రభుత్వం ఖచ్చితంగా గుర్తించి ఆదుకోవాల్సిన అవసరం ఉంది. మలిదశ ఉద్యమం ఇంతకు ముందు వక్తలు చెప్పినట్లుగా, మొదటిదశ ఉద్యమానికి, రెండవ దశ ఉద్యమానికి చాలా వ్యత్యాసం ఉంది. నిజంగా ఈ రెండవదశ ఉద్యమంలో ఎక్కడా దౌర్జన్యకరమైన సంఘటనలు, ఎక్కడా వయొలెన్స్ లేకుండా జరిగిన ఉద్యమంగా ప్రపంచ చరిత్రలోనే లిఖించాల్సిన అవసరం ఉంది. ఇంత సహనంతో ఓపికతో లక్ష్యాన్ని సాధించుకోవాలన్న దిశ తప్పితే, ఎన్ని రకాలుగా ఒత్తిడులు వచ్చినా కూడా, అటు ప్రభుత్వం నుంచి గాని, తెలంగాణ వ్యతిరేక శక్తుల ద్వారా రెచ్చగొట్టే ప్రయత్నాలు జరిగినా రెచ్చిపోకుండా, తమకు తాము బలిదానాలిచ్చారు తప్పితే, తమ ప్రాణాలు బలి తీసుకొని అవతలి వారికి కనువిప్పు కలిగించే రీతిలో ఉద్యమాన్ని నడిపారు తప్ప ఎవరికి హాని కలుగకుండా, హాని తలపెట్టకుండా, నిజంగా ఇది కేవలం తెలంగాణ ఉద్యమకారులకే, తెలంగాణ సమాజానికే ఈ ఉద్యమ ఘనత దక్కుతుందంటే అతిశయోక్తి కాదు.

వాస్తవంగా మలిదశ ఉద్యమం సందర్భంలో రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా ఉద్యమాన్ని నడపాలి, అందరం కూడా ఒకటి కావాలి, అలా అయితే గాని పాలకులు దీన్ని గ్రహించే స్థితిలో లేరని, ఎంత శాంతియుతంగా ఉద్యమం కొనసాగితే, మనకు దీర్ఘకాలిక ఫలితాలు వస్తాయని, ఆరోజు పెద్దలు ప్రొఫెసర్ కోదండరాం గారి నేతృత్వంలో, గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ కె.సి.ఆర్.గారి చొరవ వల్ల, శ్రీ జానారెడ్డిగారి ప్రోద్బలం వల్ల ఆరోజు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని, సిద్ధాంత వైరుధ్యాలున్నప్పటికీ కూడా, ఆరోజు టి.ఆర్.ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, బిజెపి కూడా అందులో భాగస్వామ్యం కావాలని మేము పార్టీ వైపు నుంచి నిర్ణయం తీసుకున్నప్పుడు పార్టీనుంచి మా మాజీ కేంద్ర

మంత్రివర్యులు విద్యాసాగర్‌రావు గారు, నేనూ ఆ జాయింట్ కమిటీ మొదటి సభ్యులుగా కొనసాగడం, ఆ రకంగా జేఏసి నేతృత్వంలో జరిగిన ఈ ఉద్యమం, ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఎన్ని అవరోధాలు వచ్చినా, ఉద్యమం సాఫీగా కొనసాగుతున్నప్పటికీ జరిగినటువంటి పరిణామాలు రాజకీయపరమైన అంశాలు చోటు చేసుకోవడం వల్ల, వచ్చేటటువంటి తెలంగాణను వెనక్కి తీసుకున్నటువంటి సంఘటనలు, డిసెంబర్ 9న జరిగినటువంటి పరిణామాలు, ముఖ్యంగా యువకులు, విద్యార్థులు వాళ్ళ హృదయాలు కలత చెంది ఏరకంగా వాళ్ళు ప్రాణత్యాగాలకు నాంది పలికారో మనం మరచిపోలేనటువంటివి.

శ్రీకాంతాచారితోపాటు, ప్రవీణ్‌నాయక్ అనే ఓ లంబాడీ యువకుడు తొర్రూర్ గ్రామం వరంగల్ జిల్లా అతను కూడా ఉరి వేసుకొని, ఈ బలిదానాల క్రమం ప్రారంభమైతే, అనేక మంది విద్యార్థులు, యువకులు గ్రామాల్లో మేము రాత్రి వరకు ఉద్యమాల్లో అర్థరాత్రి దాకా తిరిగి వస్తే, ఉదయం ఆరు గంటలకే ఉస్మానియా యూనివర్శిటీలో ఎవరో ఒక విద్యార్థి చనిపోయాడని ఫోన్ రావడం, మేము వెంటనే వెళ్ళడం వంటివి రోజువారీ కార్యక్రమంగా మారిపోవడం. ఎన్నో హృదయ విదారకమైనటువంటి సంఘటనలు జరిగాయి. కాల్చుకొని, ఉరి వేసుకొని చనిపోయారు. సుమన్ అనే యువకుడు ట్రైన్‌కు అడ్డంగా పడి, అందరికి కనువిప్పు కావాలి, నా చావు ద్వారానైనా పాలకులకు, ప్రభుత్వాలకు కనీసం జ్ఞానోదయం అవుతుందని, కనీసం మానవతా హృదయంతో స్పందిస్తారనేటువంటి రీతిలో చనిపోయాడు. అలాగే మహబూబాబాద్‌లో బాలాజీ నాయక్ కూడా. వీళ్ళందరూ కూడా, ట్రైన్‌కు అడ్డంగా పడి చనిపోయిన సందర్భాలు, బయటి ప్రపంచానికి తెలియకూడదని నోట్లో గుడ్డలు కుక్కుకొని చనిపోవడం, వాళ్ళు ఎంత మనోవేదనకు గురయ్యారనే విషయం తెలుస్తుంది. ఆ ఆలోచనకే మన హృదయం కరిగిపోతుంది. ఆదిరెడ్డి అనే యువకుడు ఇక్కడ జరిగే బలిదానాలవల్ల ప్రభుత్వాలు స్పందించడం లేదు, ఢిల్లీకి వెళ్ళి పార్లమెంట్ సాక్షిగా చనిపోతే గానీ, ఢిల్లీ ప్రభుత్వం కదిలి రాదు అని సికింద్రాబాదు నుంచి ట్రైన్‌లో బయలుదేరి 23 గంటలు ప్రయాణం చేసి మరుసటిరోజు వేకువజామున పార్లమెంటు ముందు ఉరివేసుకొని చనిపోయాడు. ఉరి వేసుకుంటున్నా, చనిపోతున్నా అని 24 గంటల ముందు తెలిసి, ప్రయాణం చేశాడంటే దాని వెనుక ఉన్నటువంటి వేదనను మనం అర్థం చేసుకోవచ్చు. ఆరోజు ఆదిరెడ్డి ఢిల్లీలో చనిపోతే మాపార్టీ నుండి నన్ను స్వయంగా ఢిల్లీకి పంపించడం జరిగింది. ప్రస్తుత గౌరవ మంత్రి శ్రీ హరీశ్‌రావు గారు అక్కడ కలిస్తే, మేము మార్చురీకి వెళ్ళి చూసిన సంఘటన చాలా హృదయవిదారకంగా, కనీసం పరామర్శించడానికి, ఢిల్లీలో ఉన్న సుప్రీంకోర్టు జెఏసీ అడ్వకేట్స్ కన్వీనర్ రామకృష్ణారెడ్డితోబాటు ఒకరిద్దరు తప్పితే మిగతా వాళ్ళు పట్టించుకున్న

పాపాన పోలేదు. ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్నటువంటి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు, మా పార్టీకి చెందిన ప్రకాశ్ జవదేకర్ వారిని సంప్రదించి, మేమందరం అక్కడకు వెళ్ళితే, కనీసం శవాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ భవన్‌లో ఉంచలేనటువంటి పరిస్థితి, మీకు కూడా తెలుసు.

ఇటువంటి అనేకమైనటువంటి సంఘటనలు. వీళ్ళ త్యాగాలు నిజంగా వెలకట్టలేనటువంటివి. ఎంత చెప్పినా తక్కువే అయినటువంటి విషయం. ప్రొఫెసర్ జయశంకర్ గారిని స్ఫూర్తిగా, ప్రేరణగా తీసుకొని శాంతియుతంగా ఉద్యమం కొనసాగిందో, ఈ యువకులు బలిదానాలు చేసుకుంటున్నారు, ఈ ఉద్యమకారులు కాల్చుకుని చనిపోతున్నారు, ఆ విధంగా జరగకూడదు అని తొంభై ఏళ్ళ వయస్సులో కూడా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, స్వాతంత్ర్యసమరయోధులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సామాజిక న్యాయం జరుగుతుందని విశ్వసించిన వారిలో ఒకరిగా, వారు తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యజించి చనిపోయే వరకు ఏనాడూ అధికారిక పదవుల్లో కొనసాగకుండా ఉన్న వ్యక్తి, ఢిల్లీలో ఆ చలి సమయంలో సత్యాగ్రహం చేసి మొత్తం ప్రపంచాన్ని కళ్ళు తెరిపించే విధంగా, యువకుల నుంచి ముసలి వారి వరకు ప్రాణాలు లెక్కచేయకుండా జరిగిన ఉద్యమం. నిజంగా ఇది చరిత్రపుటల్లో లిఖించదగినది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా మొదటిదశలో చనిపోయిన 369 మంది శృత్యర్థం, ప్రస్తుతం హైదరాబాద్ పాత పట్టణం, ఆ స్మారక స్థూప రూపకర్తైన ఎక్కా యాదగిరి గారు మన మధ్యనే ఉన్నారు. వారిని కూడా ప్రభుత్వం కచ్చితంగా గుర్తించి, గౌరవించి, తగు హోదాను కల్పించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మనందరికి ప్రేరణగా ఉన్న అమరవీరుల స్థూప రూపకర్త హైదరాబాద్ వాస్తవ్యులు కాబట్టి ఇవాళ సికింద్రాబాద్ క్లాక్ టవర్, ఎక్కడ గానీ తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ నిలయంగా మారినాయంటే వారిచ్చిన ప్రేరణ అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి సంఘటనలు జరుగుతన్నప్పటికీ, బిజెపీ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ గారు, శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు ఈ బలిదానాలు ఆపండి, మీ బంగారు భవిష్యత్తుకోసమైనా కూడా ఆత్మ త్యాగాలు చేసుకోవద్దు, మేము మీకోసం పోరాడుతాం, మీగొంతుకై పార్లమెంటులో వినిపిస్తామని పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికీ 1200 మందికి ఈ సంఖ్య చేరుకున్నదంటే మనం ఈ విషయం మరచిపోకూడదు.

ఆరోజు హైదరాబాద్ సంస్థానం 17 సెప్టెంబర్, 1948లో విముక్తైంది. స్వేచ్ఛా వాయువులు పీల్చిన ఈ హైదరాబాద్ సంస్థానంలో, మళ్లీ జూన్ 2న స్వతంత్రులుగా మారిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం 17 సెప్టెంబర్‌ను కూడా మరచిపోకుండా ఉండాలని నేను కోరుతూ, ప్రభుత్వం ప్రకటించినట్లు, అన్ని విధాలుగా ఈ కుటుంబాలను ఆదుకొని,

వాళ్ళకు సర్వ విధాలుగా మనం అండగా ఉంటూ, బలిదానాలు ఇచ్చిన యువకులు, విద్యార్థులు ఏ కలలైతే కన్నారో, రాజకీయాలకతీతంగా మనం ఆ బంగారు తెలంగాణను నిర్మించిననాడే, ఆ నవ తెలంగాణ నిర్మించిననాడే వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది. వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతాం. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, లేదా మంత్రివర్గ సభ్యులు చెప్పినట్లుగా ఎన్నికల ఘట్టం పూర్తైంది. మరో 5 సంవత్సరాల వరకు ఎన్నికలు లేవు. ఈ 5 సంవత్సరాల పాటు ఈ తెలంగాణ అభివృద్ధి కోసం, పేద బడుగు బలహీనవర్గాలు, మైనార్టీల సంక్షేమం కోసం కలిసికట్టుగా మనం కృషి చేసిన నాడే వారి కలలు సాకారం అవుతాయి. అందుచే ప్రభుత్వం కూడా ఆ ఆలోచనతో, చిత్తశుద్ధితో, కమిట్‌మెంట్‌తో ముందుకుపోవాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ, ప్రస్తుతం అమరవీరుల కుటుంబసభ్యుల్లో ఉన్న చదువుకునే పిల్లలు చాలా పేదరికంలో, వారి ఫీజలు కట్టుకునే పరిస్థితుల్లో లేరు కాబట్టి వారి కుటుంబసభ్యులందరికీ కూడా ఉచిత విద్య లభ్యమయ్యేందుకు ప్రభుత్వం ఒక చర్య తీసుకొని, అవసరమైతే, ప్రభుత్వం యంత్రాంగం తరపున ఈ కుటుంబాలను పర్యవేక్షించడానికి, పరిశీలించడానికి ఒక ప్రత్యేకమైన సెల్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని నేను కోరుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. భారతీయ పార్టీ తరపున నేను వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, భగవంతుడు ఆ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ఇచ్చి, మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బానోతు మదన్‌లాల్ (వైర): అధ్యక్షా, తెలంగాణ తొలి శాసనసభా సమావేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డానికి బలిదానాలు చేసిన త్యాగధనులను స్మరించుకుంటూ, మాట్లాడేందుకు మొట్టమొదటి అవకాశాన్ని కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈరోజు ఈ శాసనసభా సమావేశాల్లో, మనం ఇక్కడ కూర్చొని తెలంగాణ సభ మన సభ అని మాట్లాడుకుంటున్నాం అంటే అందుకు సుదీర్ఘమైనటువంటి అరవై సంవత్సరాల పోరాట చరిత్ర దాగి ఉంది. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, మొదటిదశ పోరాటంలో సుమారు 369 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఇప్పుడే గౌరవ శాసనసభ్యులు రేవంత్‌రెడ్డిగారు చెప్పినట్లుగా మొట్టమొదటి తెలంగాణ సాయుధ పోరాటం మా ఖమ్మం జిల్లా పాల్వంచ నుండే ప్రారంభమైందని తెలుసుకొని, ఆ ఖమ్మం జిల్లా బిడ్డగా నేను గర్వపడుతున్నాను.

11.00 ఉ.
Psv/Dvl

ఈ శాసనసభా సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంలో, నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణ అమర వీరులకు

సంబంధించిన ఏవైతే రాయితీలు ఉన్నాయో, వాటన్నింటికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షాన మరియు నా వ్యక్తిగతంగా సంపూర్ణ మద్దతును తెలుపుతున్నాము. అమరవీరులు ప్రాణత్యాగాలను చేస్తున్నప్పుడు వారి కుటుంబం యొక్క యోగక్షేమాల గురించి ఆలోచించకుండా వారి తల్లిదండ్రుల యొక్క కష్టసుఖాల గురించి ఆలోచించకుండా మూడున్నర కోట్ల మంది ప్రజలకు, నా ప్రాణ త్యాగం ద్వారా మేలు జరుగుతుందనే ఆలోచనతో, నమ్మకంతో వారి ప్రాణాలను బలి చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారనే ఆశ ఆకాంక్షతో వాళ్లు ఉరితాళ్లను ముద్దాడారని చెప్పినట్లు, ప్రాణాలను బలిదానం చేయడం జరిగింది. ఆ రకంగా ప్రాణ బలిదానం చేసిన అమర వీరులకు నిజమైన నివాళి ఏమిటంటే, వాళ్లు కోరుకున్న తెలంగాణాకి అనుగుణంగా ఈ రాష్ట్రంలో యువత ఉపాధి అదేవిధంగా నిన్న పెద్దలు ముఖ్యమంత్రివర్యులు చదివిన సాగునీటి రంగాలు, నదుల గురించి చెప్పడం జరిగింది. ఆ అన్ని నదుల ద్వారా ఈ రాష్ట్రం సస్యశ్యామలం కావాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే నిజమైన నివాళిని ఈ అమరులకు ఇచ్చినవాళ్లమౌతాము. అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న యువత, ప్రజలు అన్ని కుటుంబాల వారు సుఖసంతోషాలతో ఉన్నప్పుడే మన ఈ అమర వీరుల త్యాగాలను గుర్తించిన వాళ్లమౌతాం. అదే విధంగా ఈ రాష్ట్రంలో 14 సంవత్సరాల పాటు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారు ఎనలేని పోరాటం చేయడం, ఆ పోరాటానికి ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణమైన సహకారాన్ని కుల మత రాజకీయాలకు అతీతంగా అందించడం ద్వారా ఈ రాష్ట్ర సాధన జరిగింది. నిజంగా 14 సంవత్సరాల పాటు ఈ ఉద్యమాన్ని నిలబెట్టినందుకు నా తరఫున, మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్దలు కేసీఆర్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేసుకొంటున్నాము.

ఆ విధంగా ఏర్పడిన ఈ రాష్ట్రంలో అమర వీరుల కుటుంబాలకు మీరిచ్చిన రాయితీలు ఏవైతే ఉన్నాయో, వారికి ఎన్ని ఇచ్చినా తక్కువే, ఈ రోజున వారి బిడ్డలు బ్రతికుంటే వారి కుటుంబానికి ఒక మంచి భవిష్యత్తు ఉండేది, ఒక డాక్టరో, ఒక కలెక్టరో, ఒక ఇంజనీరో అయిఉండే వారు. కానీ వాళ్ల బిడ్డ లేనటువంటి లోటును పూడ్చవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన మేళ్లను ఆ కుటుంబాల వారికి చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణమైన మద్ధతును మేం తెలియజేస్తాం.

అదే విధంగా, ఈ రాష్ట్రంలో మనం కోరుకున్న కలలు ఏవైతే ఉన్నాయో ఆ కలలన్నింటినీ సాకారం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా మేము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ లోకంలో ఉన్న అమరవీరులకు మా ప్రత్యేకమైన మా నివాళిని తెలియజేస్తున్నాం. వారు ఏ

లోకంలో ఉన్నా వారి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబాలకు కూడా మా ప్రగాఢమైన సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఈ అవకాశమిచ్చిన తమరికి మరొకసారి ధన్యవాదాలను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా సిపిఐ(ఎం) పార్టీ తరఫున సంపూర్ణమైన మద్ధతును తెలియజేస్తున్నాము. తెలంగాణా రాష్ట్ర సాధన కోసం అమరులైన 1200 మంది యువకిశోరాలకు జోహార్లను అర్పిస్తూ, అదే విధంగా 1969లో 369 మంది యువకులు ఆ నాటి పోలీసు తూటాలకు బలైనారు. వారికి కూడా సంతాపం తెలియజేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా 1947లో మనకు స్వాతంత్ర్యం వస్తే 1948 నుండి కూడా ఒక మూడేళ్లపాటు ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన నాటి వీర తెలంగాణ పోరాటంలో అనేక మంది... ఎందుకంటే ఆనాడు ఉన్న పెత్తందార్లకు దేశముఖులకు వ్యతిరేకంగా ఆ నాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో నాలుగు వేల మంది వీరులు నేలకొరిగారు, మూడు వేల గ్రామాలు రాజ్యాలు ఏర్పడి 10 లక్షల ఎకరాల భూములను సాధించుకున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఈ రోజు 1200 మందికి మనం ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆ కుటుంబాలను ఎట్లా ఆదుకోవాలని నిన్న మొన్న చెప్పుకున్నాం. అదే విధంగా ఆనాడు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి నాయకులు తిరుగుబాటు చేసి బాంచన్ కాల్మొక్తా దొర అని ఎదురు తిరిగిన వాళ్లు ఉన్నారు. అటువంటి కుటుంబాలు, ఇలా అనేక మంది వేల మంది ఈరోజు స్వాతంత్ర్యం కోసం వాళ్ల పెన్షన్ కోసం, వాళ్ల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వానికి అర్జిలను పెట్టి ఉన్నారు. వాటిని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏమైనా చేయగలిగితే, మన వైపు నుండి కూడా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అటువంటి కుటుంబాలకి, ఆనాడు పోరాడి జైలుకెళ్లి ఇతర ఇబ్బందులు పడిన వాళ్లను కూడా పరిగణనలోకి తీసుకొని సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాం. ఈ 1200 మంది అమరులైన వీరికి అన్నివిధాలుగా ప్రభుత్వ పరంగా సహాయం చేస్తున్న దానికి సంపూర్ణ మద్ధతును సిపిఐ(ఎం) పార్టీ తరఫున తెలియజేస్తూ, ఆ 1200 మంది నేలకొరిగిన యువ కిషోరాలకు సిపిఐ(ఎం) పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ రామావత్ రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సిపిఐ పార్టీ తరఫున పూర్తిగా మద్దతును తెలియజేస్తూ, 60 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం ద్వారా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ ఉద్యమంలో

పాల్గొన్న అమర వీరులను స్మరించుకొని, అదే విధంగా వారి యొక్క కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు మొట్టమొదటి రోజు జరిగిన శాసనసభా పక్ష సమావేశాల సందర్భంగా మమ్మల్ని అందరినీ ఆహ్వానించి, ఈ తీర్మానాన్ని చివరి రోజు ప్రవేశపెడదామని చెప్పడమనేది చాలా సంతోషించాం. అదే విధంగా 1969వ సంవత్సరంలో జరిగిన మొదటి తెలంగాణ ఉద్యమంలో 369 మంది తెలంగాణ కోసం అమరులయ్యారని ముఖ్యమంత్రి గారి తీర్మానంలో ఉన్నది. కానీ అది 369 నుండి 373కి పెరిగిందనే సంఖ్య విషయంలో మాకు సమాచారం ఉన్నది. ఈ సంఖ్యను కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు జాగ్రత్తగా పరిశీలించి, అధికారుల ద్వారా సమాచారాన్ని తెప్పించుకొని ఆలోచన చేయాల్సిందిగా మనవి చేస్తున్నాను. అదే విధంగా తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పోరాటం చేసి తొలి తెలంగాణ అమర వీరుడిగా పేరొందిన దొడ్డి కొమురయ్య గారైతేనేమి, చాకలి ఐలమ్మ అయితేనేమి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని పెద్దఎత్తున కమ్యూనిస్టు పార్టీలు నిర్వహించిన పోరాటాల వల్ల దాదాపు 4500 మంది ఆత్మబలిదానం, అమరులైన తర్వాత 10 లక్షల ఎకరాల భూములను పంచి ఈ హైదరాబాద్ రాష్ట్రాన్ని విముక్తి చేసిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ, అదే విధంగా అందులో అమరులైన వారి గురించి కూడా ఆలోచన చేసి ఆ కుటుంబాలను, ఆ పోరాటంలో పాల్గొన్న వ్యక్తులను గౌరవించాల్సిన బాధ్యత కూడా మన తెలంగాణ రాష్ట్ర శాసనసభ మీద ఉన్నదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా మలిదశలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు యువకులు మరీ ముఖ్యంగా మొట్టమొదటి అమరుడు శ్రీకాంతాచారి గారు మా నల్గొండ జిల్లా మోత్కూరు మండలం, పొడిచేడు గ్రామానికి చెందిన వాడై ఉండటం, అదే విధంగా హైదరాబాద్ నగరంలోని ఎల్‌బి నగర్ చౌరస్తా దగ్గర కాల్చుకొని అమరుడైన శ్రీకాంతాచారి అయితేనేమి, అదే విధంగా మెదక్ జిల్లాలో పోలీసు కానిస్టేబుల్‌గా పని చేస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన కిష్టయ్య, టవరెక్కి తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని, అప్పటి సమైక్య ప్రభుత్వం, సమైక్య రాష్ట్రం కోసం పని చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం వెంటనే దిగిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాలని చెప్పి ఏదైతే వారు చేసిన పోరాటాలు, వారు చేసిన ఆత్మ బలిదానాలు, వాటితోపాటు మా దేవరకొండ నియోజకవర్గం దిండి మండల కేంద్రంలో కూడా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరాహార దీక్షను చేస్తూ, వెంకటయ్య అనే కార్యకర్త గుండెపోటుతో తాను నిరాహార దీక్షచేస్తున్న శిబిరంలోనే కూలిపోయిన వ్యక్తులు, అదే విధంగా నల్గొండ జిల్లాలో అనేక మంది గిరిజనులు తెలంగాణ

పోరాటంలో పాల్గొని, అనేక ఉద్యమాలు చేసి ఆత్మబలిదానాలను చేసుకున్న వాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లందరినీ కూడా ఎక్కడా ఎవరి పేర్లను కూడా మిస్ కాకుండా చక్కగా ఆలోచన చేసి వాళ్లందరి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా, తెలంగాణ అమర వీరుల స్మారక చిహ్నం మన అసెంబ్లీ ఎదురుగా ఉన్నది. దానితోబాటు ఏదైనా ప్రత్యేకమైన స్థలంలో ఒక అయిదారు ఎకరాల భూమిలో, ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనీవినీఎరుగని రీతిలో, మనం ఎల్లప్పుడు స్మరించుకొని కార్యక్రమాలను నిర్వహించుకునే విధంగా వారి యొక్క స్మారక చిహ్నాన్ని ఉన్నతంగా ఏర్పాటు చేసి, మన తెలంగాణ రాష్ట్రంలో ఈ అమరుల్ని గుర్తు చేసుకునే పద్దతుల్లో ఈ రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఏదిఏమైనా ఈ తెలంగాణా శాసన సభలో మనందరం కూర్చొనే అవకాశం కలిగించి, తెలంగాణా ప్రజలకు విముక్తి కలిగించడానికి ఆత్మబలిదానాలను చేసుకొని, వారు ఒక మంచి ఆలోచనతో, ఒక సస్యశ్యామలమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని, అందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలని, తెలంగాణా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలనే ఒక మంచి ఉద్దేశంతో ఆత్మబలిదానం చేసుకున్న ఈ తొలిదశ, మలిదశ అమరులందరి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని తెలియజేస్తూ కమూనిష్టు పార్టీగా మేము కూడా ప్రత్యేకంగా ఈ యొక్క తీర్మానానికి పూర్తిగా మద్దతు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమర వీరుల కోసం ఈ నిండు సభలో సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అమరత్వమంటే త్యాగాలకంటే, హిమాలయాలకంటే ఎంతో ఉన్నతమైనది. అటువంటి అమర వీరులను గుర్తించి, గౌరవించి ఇంత సభలో నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల తరఫున సంతాప తీర్మానం చేయడం అంతకంటే గొప్పతనం. ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి అమరుల త్యాగాలను గుర్తించే సంస్కృతిని తెరమీదికి తీసుకొచ్చిన గౌరవనీయులు మన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా అమర వీరుల త్యాగాల పునాదుల మీదనే, వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కాబట్టి, ఖచ్చితంగా ఇక్కడ ఉన్న సభ్యులందరూ కూడా ఆ అమరుల త్యాగాలను వమ్ము చేయకుండా, వారు ఏ లక్ష్యం కోసమైతే ప్రాణ త్యాగాలను చేశారో ఆ లక్ష్యం కోసం ఆ లక్ష్యాన్ని సాకారం చేయడం కోసం కట్టుబడి పని చేయాలని తెలియజేస్తూ, ముఖ్యంగా ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి గారి ఔన్నత్యానికి గొప్పతనానికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి): అధ్యక్షా, తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరులను స్మరిస్తూ, సభానాయకుడు, ముఖ్యమంత్రి గారు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరచిన చాలా అంశాలు గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. చాలా సంతోషం. ఈరోజు అందరి సూచనల మేరకు 60 ఏళ్ల నుండి వివిధ స్థాయిల్లో తెలంగాణా కోసం చనిపోయిన వారందరినీ ఇంక్లూడ్ చేస్తామని చెప్పడం చాలా సంతోషం. ఈ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేసేది ఒక్కటే, ప్రణాలు పోయిన వారిని మనం గుర్తు చేసుకుంటున్నాం, కొన ఊపిరితోటి, లాఠీ దెబ్బలతోటి, పోలీసు కాల్పులతోటి, జైళ్లకు వెళ్లి కుమిలికుమిలి ఉన్న వాళ్లను కూడా ఏ రూపంలో ఆదుకుంటారనేది ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంచుకోవాలని తెలియజేస్తున్నాను.

శ్రీకాంతాచారి గారు రెండవసారి జరిగిన ఉద్యమంలో ప్రాణాలను అర్పించారు. వారి స్ఫూర్తితోటే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. శ్రీకాంతాచారి గారిది వాస్తవానికి మా నియోజక వర్గం. పాలకుర్తి నియోజక వర్గం గొల్లపల్లి గ్రామం. సరే, నల్గొండ జిల్లాలో వారి తల్లి అక్కడ పుట్టారు కాబట్టి అక్కడే వారు దహనసంస్కారాలను నిర్వహించారు. కానీ వారి నేటివ్ ప్లేస్ నా నియోజక వర్గంలోని దేవరుప్పల మండలం గొల్లపల్లి గ్రామం. అయితే, నేను ఈ రోజున గర్వపడుతున్నాను, మా ప్రాంతానికి చెందిన శ్రీకాంతాచారి, ఒక మంచి స్ఫూర్తితో చనిపోవడం అందువల్ల ఈ రోజున తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం జరిగింది. శ్రీకాంతాచారిని ఆసుపత్రిలో చేర్చడానికి ముందు రాత్రి 12 గంటల సమయంలో వారి తల్లిదండ్రులు నాకు ఫోన్ చేశారు. బ్లెడ్ కావాలి, మీరు రావాలి అని అడిగితే, నేను ఆసుపత్రికి వెళ్లి, ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్ నుండి బ్లెడ్ ఇప్పించి, ఆ ఆసుపత్రిలో ఫీజుల విషయంలో కూడా డాక్టర్లు ఇబ్బందులు పెడతారని నా జేబులో నుండే మొదటి అడ్వాన్స్‌గా సొమ్ముని చెల్లించడం జరిగింది. ఆ కుటుంబాన్ని కూడా అన్ని రకాలుగా నేను ఆదుకున్నాను. అక్కడి కలెక్టర్‌కి చెప్పి ఆ కుటుంబలోని వారి చిన్నాన్నకు వర్క్ ఇన్స్‌పెక్టర్ ఉద్యోగాన్ని కూడా ఇప్పించడం జరిగింది. ఆ రోజు శ్రీకాంతాచారి చనిపోయే ముందు కూడా అన్నా నువ్వు ఏ పార్టీలో ఉన్నా పర్వాలేదు, నువ్వు తెలంగాణ కోసం పోరాటం చేయాలని చేతిలో చెయ్యేసుకున్నప్పుడు చాలా బాధపడ్డాను, కళ్లల్లో నీళ్లొచ్చాయి. ఆ చారి మరణం నేటికి గుర్తుకు కూడా వస్తూ ఉంటుంది. నువ్వు చనిపోవడం లేదని నేను ధైర్యం చెబుతూ ఉంటే, నేను చనిపోతున్నా.. నేను చనిపోతున్నా, తెలంగాణ రావాలి అని, చనిపోతూ, కాలిపోతూ, బాధతోటి నేను చనిపోయినా తెలంగాణా, తెలంగాణా రావాలని చెప్పాడు. విషయం గుర్తుకు వస్తే చాలా బాధవేస్తోంది. ఆ రోజు చనిపోయిన తర్వాత ఆ శవం వెంట నేను ఉన్నాను. అమర వీరుల స్థూపం దగ్గరకు

తీసుకువెళ్లదామంటే, వారి కుటుంబ సభ్యులు శవాన్ని ఇవ్వడానికి కొంత వెనుకముందాడారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రీ నాయినీ నరసింహారెడ్డి గారు కూడా అక్కడికి వచ్చారు. మేము శవాన్ని ఇవ్వము అని కుటుంబ సభ్యులు అంటే, నేనే తలబడి దేని కోసమైతే త్యాగం చేశాడో ఆ త్యాగానికి స్ఫూర్తిగా అమర వీరుల స్థూపం దగ్గరకు తీసుకుపోవాలని చెప్పి, నేను వారి కుటుంబ సభ్యులను ఒప్పించి అక్కడికి తీసుకువెళ్లిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

11.20 ఉ.
Kv/Dvl

నేను గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పేదేమిటంటే శ్రీకాంతాచారి వంటి అమరవీరులను ఎప్పటికీ గుర్తు పెట్టుకునే విధంగా ఎన్.టి.ఆర్ స్మృతికి చిహ్నంగా ఎన్.టి.ఆర్ ఘాట్‌ను ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే మాదిరిగా పది, పదిహేను ఎకరాల స్థలంలో అమరవీరుల కోసం ఘాట్‌ను ఏర్పాటు చేసి అందులో అమరవీరుల ఫోటోలను పెడితే మనం అక్కడికి వెళ్లినప్పుడు వారందరూ మనకు గుర్తుకొస్తారు. అదొక అమరవీరుల నిలయంగా ఉంటుంది.

ఇంతకు ముందు సి.పి.ఐ, సి.పి.ఎం నాయకులు చెప్పినట్లుగా దొడ్డి కొమరయ్య గారిని, చాకలి ఐలమ్మ గారిని మనం గుర్తు పెట్టుకోవాలి. వీరిద్దరూ నా నియోజకవర్గానికి చెందినవారే. గౌరవ ముఖ్యమంత్రి గారు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మల స్ఫూర్తి గురించి ఎప్పుడూ చెబుతుంటారు. వీరిద్దరి విగ్రహాలు ట్యాంక్‌బండ్ మీద తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ పేద కుటుంబంలో పుట్టి తెలంగాణలో జరిగే దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. వీరిద్దరి కుటుంబాలు చాలా పేద కుటుంబాలు కాబట్టి వారిని ఏ రకంగా ఆదుకుంటారనేది గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మహబూబాబాద్ సంఘటనలో గిరిజన విద్యార్థులు రాళ్లతో రువ్వుకుని దెబ్బలు తగిలిన సంఘటనను ఒకసారి ఆ సి.డి తెప్పించుకొని చూడండి. ఆ సంఘటనలో దెబ్బలు తిన్న గిరిజన విద్యార్థులందరూ ఇప్పటికి కూడా ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. ఆ విద్యార్థులు ఇప్పటికి కూడా కోలుకోలేదు. ఆ కుటుంబాలను కూడా ఏ విధంగా ఆదుకుంటారనేది గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా తెలియజేయాలి.

ప్రొఫెసర్ జయశంకర్ గారి స్ఫూర్తి గురించి గౌరవ ముఖ్యమంత్రి చెబుతుంటే నేను చాలా సంతోషిస్తాను. ఎందుకంటే నేను చిన్నప్పుడు వారింట్లో ఆరు మాసాలు ఉన్నాను. మా నాన్న గారు, ప్రొఫెసర్ జయశంకర్ గారు క్లాస్‌మేట్స్. నేను బాగా చదువుకోవాలని నన్ను మా నాన్నగారు జయశంకర్ గారి ఇంట్లో ఉంచితే నేను అక్కడి నుంచి తప్పించుకొని

వచ్చాను. ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరు మీద కూడా ఎప్పటికీ గుర్తుండే విధంగా ఏదైనా ఒకటి చేస్తారనే అభిప్రాయం నాకున్నది. అది కూడా చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తెలంగాణ ఏర్పాటు కోసం పోరాటం చేసిన భూపతి కృష్ణమూర్తి, గద్దర్, విమలక్క, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మొదలైన వారు ఉన్నారు. వీరందరినీ గౌరవించే విధంగా అమరవీరులను గుర్తుచేసుకునే రోజు వారిని కూడా గుర్తు చేసుకునే విధంగా ముందుకెళ్లాలని ఈ సందర్భంగా గుర్తు చేయడంతోబాటు స్వాతంత్ర్య సమరయోధులకు ఏ విధంగా మన ప్రభుత్వం పెన్షన్‌లను ఇస్తున్నదో అదే రీతిలో వారికి కూడా పెన్షన్‌లు ఇవ్వాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులకు నాదొక్కటే మనవి. మిత్రులు చెప్పిన వివరాలన్నీ మా దగ్గర ఉన్నాయి. మేం సంబంధిత ఇష్యూను సభలో ఇప్పుడు ఎందుకు పెట్టలేదంటే అమరవీరులకు నివాళులు అర్పించే సమయంలో చిలువలు, పలువలు మాట్లాడి ఇష్యూ డైల్యూట్ కానీయొద్దు. సభ్యులు దయాకర్‌రావు గారు చెప్పినట్లుగా అందరి ఫోటోలు, రికార్డులు మా దగ్గర ఉన్నాయి. మహబూబాబాద్ సంఘటనలో దెబ్బలు తగిలిన వారి వివరాలు కూడా మా దగ్గర ఉన్నాయి. మేం దీనిని ఎందుకు పెట్టలేదంటే మాకు తెలియక కాదు. అమరవీరులకు నివాళులు అర్పించే సమయంలో అది డైల్యూట్ కావద్దు. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇవ్వాళ అమరవీరులకు నివాళులు అర్పించేవరకే పరిమితమవుదాం. సభ్యులు చెప్పిన సలహాలు కూడా చాలా ముఖ్యమైనవే, దాంట్లో తప్పు లేదు. అఖిలపక్ష సమావేశం పెట్టుకున్నప్పుడు అందులో ఇదొక అజెండాగా పెట్టుకుందాం. అదే విధంగా అమరవీరుల స్మారకచిహ్నం గురించి చెప్పారు, చాలా సంతోషం. అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉన్నది. ఇప్పుడు మన ప్రధానమంత్రి గారు స్టాట్యూ ఆఫ్ యూనిటీ పెట్టబోతున్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, తెలంగాణ రాష్ట్రం ప్రస్థానం, అస్థిత్వాన్ని కోల్పోవడం, అరవై సంవత్సరాల పోరాటం తరువాత తిరిగి రాష్ట్రాన్ని సాధించుకోవడం ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా తప్పనిసరిగా తెలంగాణ సమాజానికి మరపులేని, మరపురాని చరిత్ర అది. ఈ చరిత్ర శాశ్వతంగా ఉండాల్సిన అవసరమున్నది. దయాకర్‌రావు గారు చాలా మంచి సూచనలు చేశారు, మేం కూడా అదే ఆలోచనలో ఉన్నాము. తెలంగాణ అమరవీరుల స్మారకచిహ్నం హైదరాబాదు నగరంలోనే మనందరం గర్వపడే విధంగా ఏర్పాటు చేసుకుందాం. ఈ దఫా ఉద్యమంలో అమరులైన వారి ఫోటోలు మనకు లభించి ఉన్నాయి కాబట్టి వాటిని ఏ పద్ధతిలో పెట్టాలి, ఎట్లా పెట్టాలి, వాటి ఫ్రేములు ఏ సైజులో ఉండాలనేది ఆలోచన చేస్తున్నాం. తెలంగాణ చరిత్రలో అమరవీరులకు సంపూర్ణ గౌరవం చిరస్థాయిలో ఉండే విధంగా తెలంగాణ

అమరవీరుల స్మారకచిహ్నం నిర్మాణం చేసుకుందాం. దీని గురించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని డెసిషన్ తీసుకుందాం.

రెండవది అమరవీరుల పుణ్యమే ఇవ్వాల్టి తెలంగాణ రాష్ట్రం. మనందరం ఈ సభలో కూర్చోవడానికి వారే ఒక వేగుచుక్క. కాబట్టి వారిని సముచితంగా గౌరవించడానికి హైదరాబాదులో రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున, జిల్లా కేంద్రాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఇక్కడ ముఖ్యమంత్రి వెళ్లి అమరుల స్థూపానికి సాల్యూట్ చేసిన తరువాతనే రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొనేటట్లు, జిల్లా కేంద్రాలలో కూడా కలెక్టర్లు, ఎస్పీలు, మంత్రులు ముందు అమరుల స్థూపానికి శ్రద్ధాంజలి ఘటించిన తరువాతనే రాష్ట్రఅవతరణ దినోత్సవంలో పాల్గొనే విధంగా ఆదేశాలివ్వాలని ఒక నిర్ణయానికొచ్చాం. అమరులను ఎంత గౌరవించుకున్నా తక్కువే కాబట్టి మనందరం కలిసి అది ఫైనల్ చేసే ముందు అఖిలపక్ష సమావేశానికి పిలుస్తాను. అమరులను మనం ఏ విధంగా స్మరించుకోవాలి, ఏ స్థాయిలో స్మరించుకోవాలి అనే అంశం గురించి మనందరం కలిసే ఒక నిర్ణయం తీసుకుందామని తెలియజేసుకుంటూ అధ్యక్షులవారు సభను కొనసాగించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన మహోద్యమంలో ప్రాణాలొదిలిన అమరులందరికీ ఈ సభ నివాళులర్పిస్తున్నది. 1969లో అసువులు బాసిన 369 మంది తెలంగాణ అమరవీరులకు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్వచ్ఛందంగా ప్రాణాలొదిలిన దాదాపు 1200 మంది వీరకిశోరాలకు ఈ సభ జోహారులర్పిస్తూ తీర్మానం చేస్తున్నది. తెలంగాణ అమరవీరుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహార్, జై తెలంగాణ అని తెలంగాణ మంత్రులు, శాసనసభ్యులు అన్నారు.

## వివరణ (స్టేట్‌మెంట్)

### హిమాచల్ ప్రదేశ్‌లోని బియాస్ నదిలో కొట్టుకుపోయిన విద్యార్థుల గురించి

MR.SPEAKER: Hon'ble Chief Minister garu, on the Unfortunate incident in Himachal Pradesh.

SRI K. CHANDRASEKHAR RAO: While I was in the Cabinet meeting on 8th June evening at 9.00 pm, I was informed about the incident in Beas River where 24 students were reported to be missing. These included 18 male and 6 girl students. I immediately directed

the Home Minister Mr.Naini Narsimha Reddy to rush to the spot in Himachal Pradesh along with Sri B.R. Meena, IAS, Commissioner, Disaster Management and Mr. Karthikeyan, IPS Superintendent of Police, Grey Hounds.

I have also immediately spoken to Mr Veerabhadra Singh, Chief Minister of Himachal Pradesh and requested him to take immediate relief measures.

The Chief Secretary, Telangana contacted the Cabinet Secretary, Union Home Secretary, Defence Secretary, Civil Aviation Secretary and the Chief Secretary of Himachal Pradesh for taking up immediate search and rescue operations and to get the bodies to Hyderabad. We have also requested the Ministry of Home Affairs and National Disaster Management Authority to press ITBP and NDRF into service along with expert divers to assist the local administration in rescue operations and locating the dead bodies. A request was also made for assistance of Navy, which sent expert divers and equipment to the site,

Government of Telangana also requested the Defence Ministry for Helicopter and Air Force Aircraft to bring the bodies back to Hyderabad. A defence helicopter was arranged to send the bodies from the mishap site near Kullu to Chandigarh airport.

Facilitation was done to first send a batch of 15 anxious parents to Chandigarh via Delhi by approaching Civil Aviation Ministry and Air India Administration in Delhi. A small plane was also arranged to ferry them from Chandigarh to Kullu. A private airline Air Costa was also approached to take the anxious parents from Hyderabad to Chandigarh from where they were sent in small aircraft engaged by us.

On my instructions, the Home Minister Sri Naini Narsimha Reddy has stayed back at Kullu/ Mandi in Himachal Pradesh to coordinate the relief measures and search operations fro the missing students in the mishap.

Sri Rajiv Trivedi, IPS, Addl. DGP has also been deputed along with 15 expert divers to supplement the search operations.

On the very first day after 4 bodies were retrieved, the parents of the deceased students were brought along with the bodies to Hyderabad in a Special Air Force Aircraft, which was arranged with the initiative of our Government.

The names of the students whose dead bodies have been found so far are:

1. Ms. Akula Vijetha, Cherlapalli
2. Mr. Banothu Rambabu, Nalgonda
3. Ms. Gampala Aishwarya, Alwal
4. Ms. Appanbotla Laxmi Gayatri, Kukatpalli
5. Mr. Devashish Bose, Hyderabad
6. Md. Sabir Hussain Shaik, Serlingampally
7. Mr. G. Arvind Kumar, Vanasthalipuram
8. MR.T Upender, Palvoncha, Khammam

Regular arrangements have been made to transport the bodies back to Hyderabad from Delhi by air as and when retrieved. Further facilitation is being done by our Government to receive the bodies from the airport at Hyderabad to their residence. The administration is closely monitoring the situation in coordination with Himachal Pradesh Government and our Home Minister is camping there along with senior officers and support staff.

While expressing our deepest condolences to bereaved families, I announce an ex-gratia payment of Rs. 5 lakh to each of them.

While praying the departed souls may rest in peace, let us observe silence for two minutes.

(The House then observed silence nem con for two minutes)

మిస్టర్ స్పీకర్‌: తేనీటి విరామం సమయంలో శాసనసభ సమావేశ మందిరం-I లో సమావేశం ఏర్పాటు చేయడమైనది. అందరు సభ్యులు సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నాను. తేనీటి విరామం తరువాత సభ తిరిగి సమావేశమవుతుంది.

The House is adjourned for tea break

(The House then adjourned at 11. 37 A.M., for tea break)

1.40 మ.
ni/dvl

(The House reassembled at 1.54 pm with the Hon'ble Speaker in the Chair)

## ప్రభుత్వ తీర్మానాలు (కొనసాగింపు)

2. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కల్పించుట గురించి

Sri K.CHANDRASEKHAR RAO: Speaker Sir, I beg to move:

"That this House unanimously resolves to urge the Government of India to grant Special Category Status to Telangana State".

MR.SPEAKER: Motion moved.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు: అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం పది జిల్లాలను కలిగి ఉంది. ఈ పది జిల్లాల్లో ఎనిమిది జిల్లాలు భారతదేశంలో ఉన్న వెనుకబడిన జిల్లాల్లో చేరి ఉన్నాయని ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా నిర్ధారించింది. అదే విధంగా తెలంగాణా సమాజం సోషల్ కంపోజిషన్ చూసినట్లయితే, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ప్రజలు 85 శాతం మంది ఉన్నారు. గిరిజనుల జనాభా కూడా ఆంధ్రప్రదేశ్ కాంటెక్స్ట్‌లో 6 శాతంగా పరిగణించబడ్డ గిరిజనుల సంఖ్య దాదాపు 11 శాతానికి చేరుకుంటుంది. గత చాలా రోజులుగా వాల్మీకి బోయలు, చెంచులు కూడా మమ్ములను ఎస్‌టిలలో చేర్చాలని కోరుతున్నారు. ఆ విషయం పెండింగులో ఉంది. ప్రభుత్వం దానిని పాజిటివ్‌గా పరిశీలిస్తుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణా వెనుకబాటుతనం దృష్ట్యా తెలంగాణా రాష్ట్రం స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌లో చేర్చ వలసిన అవసరం ఇంచుమించు కలిగి ఉంది. కాబట్టి తెలంగాణా రాష్ట్రాన్ని స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌లో పెట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

దానితోబాటు నేను ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రిగారిని కలిసినప్పుడు స్పెషల్‌గా వారికి చెప్పడం జరిగింది. రెండు రాష్ట్రాలు కొత్తగా ఏర్పడ్డాయి కాబట్టి మీరు ఏ రకమైన ఇన్సెంటివ్స్ ఇచ్చినా రెండు రాష్ట్రాలకు సమానంగా ఇవ్వాలని కోరడం జరిగింది. ఒకరికి ఇచ్చి, ఒకరికి ఇవ్వకపోతే ఇన్సెంటివ్స్ రాని రాష్ట్రం దెబ్బతినే ఆస్కారం ఉంటుంది. కాబట్టి కొన్ని ప్రత్యేకతల దృష్ట్యా ఇస్తే ఫరవాలేదు, కాని రెండు రాష్ట్రాలకు సమానంగా ఇస్తే బాగుంటుందని ప్రధానమంత్రిగారిని కోరడం జరిగింది. మేము శాసనసభలో తీర్మానం చేసి పంపుతామని ప్రధానమంత్రిగారికి చెప్పడం జరిగింది. తమ అనుమతితో ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. టీ విరామ సమయంలో శాసనసభ సమావేశ మందిరంలో శాసన సభ్యులందరూ సమావేశమైనందున సభా కార్యక్రమాలను కొంతసేపు ఆపవలసి వచ్చింది. నేను కౌన్సిల్ సమావేశానికి వెళ్లాల్సి ఉన్నందున కౌన్సిల్ సమావేశం కూడా ఆపవలసి వచ్చింది. ఆ నేపథ్యంలో మ.3.00 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని కౌన్సిల్ ఛైర్మన్‌గారిని

కూడా రెక్వెస్ట్ చేయడం జరిగింది. వారు కూడా కౌన్సిల్‌ను మ.3.00 గంటల నుండి నడుపుతామని అన్నారు. కాబట్టి నేను కౌన్సిల్‌కు వెళ్లవలసి ఉన్నందున శాసనసభను మ.2.45 గంటల వరకు నడుపుకుందాము. దాదాపు 8,9 తీర్మానాలున్నాయి. అవన్నీ పాజిటివ్ తీర్మానాలే. తీర్మానాలు చదువుతాను. తరువాత సభ్యులకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. తీర్మానాలు పాస్ అయిన తరువాత నేను కౌన్సిల్‌కు వెళతాను.

1.40 మ. Crk/dvl | అధ్యక్షా, పోలవరం ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని ఈ తీర్మానం.

ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. గిరిజనుల హక్కులకు హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ప్రత్యేక షెడ్యూల్‌కు కూడా ఇది పూర్తిగా వ్యతిరేకం. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదం లేకుండా, ఇక్కడ ప్రభుత్వం అనుమతి లేకుండా సరిహద్దులు మార్చడం ఆర్టికల్ విరుద్ధం. డిజైన్ మార్చకుండా పోలవరం కడితే తెలంగాణతో పాటు ఒరిస్సా, చతీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది గిరిజనులు, ఆదివాసీలు జీవించే హక్కును కోల్పోతారు. అరుదైన గిరిజన తెగలు అంతరించిపోతాయి. దాదాపు 460 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన లోయర్ సీలేరు ప్రాజెక్టు కూడా తెలంగాణ రాష్ట్రానికి దక్కకుండా పోతుంది. వేలేరుపాడు మండలం రుద్రంకోట వద్ద ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల వరకు వ్యయం చేసి నిర్మిస్తున్న ఇందిరాసాగర్ ప్రాజెక్టు భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణాలో లక్షా 32 వేల ఎకరాలతోపాటు మొత్తం 2 లక్షల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉంది. ఇన్ని నష్టాలున్నా పోలవరం విషయంలో కేంద్రం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొస్తూ ఏడు మండలాలను సీమాంధ్రలో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని ఈ సభ వ్యతిరేకిస్తున్నది. తక్షణం ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సభ తీర్మానం చేస్తున్నది.

## 3. పోలవరం ప్రాజెక్ట్ ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం గురించి

Speaker Sir, I beg to move:

“ That this House resolves to request to change the design of Polavaram project that is detrimental to lakhs of tribals in 4 states along with Telangana. The ordinance brought forward by centre to merge 7 mandals of Telangana in Seemandhra is ultra-vires to Article 3 and it is also against the Principles of natural justice.”

MR. SPEAKER: Motion moved.

తెలంగాణాతో పాటు మొత్తం నాలుగు రాష్ట్రాల్లోని లక్షలాది మంది గిరిజనులను ముంచేసే విధంగా ఉన్న పోలవరం ప్రాజెక్టు డిజైన్‌ను మార్చాలను ఈ సభ కోరుతున్నది. తెలంగాణాలోని 7 మండలాలను సీమాంధ్రాలో కలుపుతూ కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ఆర్టికల్ 3కు విరుద్ధం కాబట్టి, సహజ న్యాయ సూత్రాలకు కూడా వ్యతిరేకం కాబట్టి, గిరిజనులు జీవించే హక్కును కాలరాస్తున్నది కనుక ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది.

**4. బొగ్గుగని కార్మికులకు చెల్లిస్తున్న వేతన, భత్యాలను ఆదాయపు పన్ను నుండి మినహాయింపు గురించి**

Sri K.CHANDRASEKHAR RAO: Speaker Sir, I beg to move:

"That this House unanimously resolves to recommend the Government of India to exempt the pay and allowances being paid to coalmine workers from the Income Tax."

MR. SPEAKER: Motion moved.

Sri K.CHANDRASEKHAR RAO: About 62,000 employees work in M/s. Singareni Collieries Company Limited, the oldest Public Sector coal company of the country. All thermal power plants in the erstwhile A.P. State, some in Karnataka and Maharshtra and more than 500 other industries depend on SCCL for their coal requirements.

Work of coal miners is both arduous and hazardous. Therefore, they deserve special consideration in exempting their pay and allowances from the purview of the Income Tax.

సింగరేణి కార్మికులను ఇన్‌కమ్ ట్యాక్స్ నుండి మినహాయించాలి. దినదినగండంగా వారు జీవనం కొనసాగిస్తున్నారు. ఆర్మీ సిబ్బందికి ఏ విధంగా ఎగ్జంప్షన్ ఉందో ఆ విధంగా వీరికి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ చేసిన తీర్మానం ఇది.

అధ్యక్షా, ఇది మనందరికీ సంతోషం కలిగించే తీర్మానం, మనం గర్వపడే తీర్మానం. తెలంగాణా జాతి రత్నాలు, తెలంగాణా బిడ్డలైన ఒక అమ్మాయి, ఒక అబ్బాయి, ఆ ఇద్దరులో ఒకరు గిరిజన తెగకు చెందిన వారైతే, మరొకరు షెడ్యూల్డ్ కులానికి చెందిన వారు. ఇద్దరూ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్‌స్కూల్ విద్యార్థులు. వీరు అద్భుతంగా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణా జాతి గౌరవాన్ని ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తుకు పెంచారు అధ్యక్షా. ఈ ఇద్దరి పిల్లల్ని అభినందించాలి, గౌరవించాలి, సత్కరించాలి అనే భావంతో ఈ తీర్మానాన్ని సభ ముందుకు తీసుకురావడం జరిగింది.

## 5. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులను అభినందించుట గురించి

Speaker Sir, I beg to move:

"That this House unanimously resolves to congratulate the dynamites of Telangana i.e., Malawath Purna and Sadhanapalli Anand Kumar who made the country proud for their historical achievement "

MR. SPEAKER: Motion moved.

మారుమూల గ్రామం నుండి నిరుపేద నేపథ్యంతో వచ్చి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు (Swaeroes) మాలావత్ పూర్ణ మరియు సాధనపల్లి ఆనంద్‌కుమార్‌లు ప్రపంచంలో ఎత్తైన 'ఎవరెస్ట్' పర్వత శిఖరాన్ని తేదీ 25.05.2014 నాడు భారత కాలమానం ప్రకారం 5.55 ని. నుండి 07.00 గం" మధ్యలో అధిరోహించి సరికొత్త చరిత్రను సృష్టించారు.

మాలావత్ పూర్ణ (ఎస్.టి) 13 సంవత్సరాలు 11 నెలల వయస్సులోనే 'ఎవరెస్ట్' శిఖరంపై కాలు మోపి దేశానికి గర్వకారణంగా నిలిచారు. అంతే కాక అతి చిన్న వయస్సులో ఈ ఘనతను సాధించిన బాలికగా ప్రపంచ రికార్డును నెలకొల్పారు. సాధనపల్లి ఆనందకుమార్ (ఎస్.సి) 17 సంవత్సరాల వయస్సులో 'ఎవరెస్ట్' శిఖరాన్ని ఎక్కిన తొలి దళిత విద్యార్థిగా చరిత్రను లిఖించారు.

మృత్యు సమానమైన ఎన్నో ప్రాకృతిక ప్రమాదాలకి నెలవైన 'ఎవరెస్ట్' పర్వతాన్ని ప్రాణాలకు తెగించి, అరుదైన ధైర్య సాహసాలతో అధిరోహించిన ఈ చిన్నారులు అక్కడ భారత జాతీయ జెండాను, తెలంగాణ రాష్ట్ర జెండాను ఎగురవేసి దేశ, రాష్ట్ర యశస్సులను ప్రపంచానికి చాటారు. అంతేకాక ఆ అత్యున్నత పర్వత శిఖరంపై 'భారత రత్న' డా.బి.ఆర్ అంబేద్కర్ మరియు ప్రజల ఐఏఎస్ అధికారిగా ప్రసిద్ధులైన శ్రీ ఎస్.ఆర్. శంకరన్ గార్ల చిత్రపటాలను ప్రదర్శించి అణగారిన వర్గాల అభివృద్ధికి తమ జీవితాంతం కృషి చేసిన వారికి తమ కృతజ్ఞతలని తెలుపుకున్నారు.

మాలావత్ పూర్ణ తల్లిదండ్రులు శ్రీమతి లక్ష్మి మరియు శ్రీ దేవీదాసు గార్లు రోజు వారీ వ్యవసాయ కూలీలు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పాకాల వీరి స్వంత గ్రామం. సాధనపల్లి ఆనందకుమార్ తల్లిదండ్రులు శ్రీమతి లక్ష్మి మరియు శ్రీ కొండల రావు గార్లు. వీరి స్వంత ఊరైన ఖమ్మం జిల్లా, చర్ల మండలంలోని కలివేరు గ్రామంలో ఒక సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తున్న వీరి తండ్రి ఆ కుటుంబానికంతా జీవనాధారం.

ఎవరెస్ట్ పర్వతాన్ని 2007లో వ్యక్తిగత స్థాయిలో ఎక్కి, భారత రాష్ట్రపతి ద్వారా అర్జున అవార్డుకి సరిసమానమైన టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డును అందుకున్న అధీకృత పర్వతారోహణ శిక్షకులైన శ్రీ బి. శేఖర్ బాబు గారు నల్గొండ జిల్లా వాస్తవ్యులు. వీరు 2013-2014 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ సౌజన్యంతో చేపట్టిన 'Swaeroes – Go Everest' అనే సాహస యాత్రకి ముఖ్య శిక్షకులు మరియు నాయకులు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంలో మరెవ్వరూ ఇవ్వలేని విధంగా తెలంగాణ తల్లికి ఎవరెస్టంత అద్భుత విజయాన్ని తమ చిట్టి చిట్టి చేతులతో అందించిన తెలంగాణ ముద్దుబిడ్డలైన వీరిని చూచి తెలంగాణ రాష్ట్రంతోపాటు భారత జాతి మరియు ప్రపంచ దేశాలన్నీ పులకించిపోతున్నాయి.

చారిత్రాత్మకమైన ఈ ఘనకార్యాన్ని సాధించి దేశానికి గర్వకారణంగా, యువతరానికి స్ఫూర్తివంతంగా నిలిచిన తెలంగాణ చిచ్చర పిడుగులైన మాలావత్ పూర్ణ మరియు సాధనపల్లి ఆనంద్‌కుమార్‌లకు, వారి తల్లిదండ్రులకు, శిక్షకులు శ్రీ శేఖర్ బాబు గారికి, తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ మరియు వారి సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర మొదటి శాసనసభ తమ హర్షాతిరేకాలతో శుభాభినందనలు తెలుపుతూ తీర్మానిస్తుంది.

ఈ సందర్భంగా వీరిని మామూలుగా పొగిడి వదిలివెయ్యకుండా, వీరు బలహీనవర్గాలకు చెందినవారు. వారి జీవితం ఉజ్వలంగా ఉండాలంటే, వారికి, వారి కుటుంబానికి ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని సాహసంతో అధిరోహించిన మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్‌కుమార్‌లకు చెరి ఇరవై అయిదు లక్షల రూపాయలను ప్రభుత్వం ప్రకటిస్తుంది. నల్గొండ జిల్లా వాస్తవ్యుడైన బి. శేఖర్‌బాబుకు ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని 2007 సంవత్సరంలో వ్యక్తిగత స్థాయిలో అధిరోహించినందుకు భారత రాష్ట్రపతి ద్వారా టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డును అందుకున్నందుకు మరియు పూర్ణ, ఆనంద్‌లకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చినందుకు గాను వారికి కూడా ఇరవై అయిదు లక్షల రూపాయలను పారితోషకాన్ని సంతోషంగా ప్రకటిస్తున్నాము. ఈ ఇద్దరి చిన్నారులు నిరుపేద కుటుంబం నుండి వచ్చినందున, వారి కుటుంబాలకు చెరి అయిదు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వడమే కాకుండా, బోర్‌వెల్స్ తవ్వించడమే కాకుండా, బోర్‌వెల్ మోటార్లను కేటాయిస్తూ ఒక సంవత్సరం పాటూ ఆ పొలానికి కావలసిన ఆర్థికసహాయాన్ని పెట్టుబడిగా ప్రకటిస్తున్నాం. ఈ ఇద్దరి కుటుంబాలకు వారి వారి గ్రామాలలో వారి నివసించే ఇళ్లకు మరో మూడు అదనపు గదులు నిర్మించుకునేందుకు అవసరమైన సొమ్మును మంజూరు చేస్తాం. ఈ విధంగా వారికి అవార్డు ఇచ్చి వారిని

గౌరవించుకోవడం ద్వారా, మనల్ని మనం, తెలంగాణా సమాజాన్ని గౌరవించుకున్నట్లు ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన సందర్భంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానమైన హైకోర్టు కూడా విభజన కావాల్సి ఉంది. ఆ విషయంలో ఇప్పటికే కొంత తాత్సారం జరుగుతోంది. భారతప్రభుత్వం వీలైనంత త్వరగా హైకోర్టును రెండు హైకోర్టులుగా విభజించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, తెలంగాణా హైకోర్టులుగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ తీర్మానం అధ్యక్షా. ఎక్స్‌పిడీషియస్‌గా చేయాలని కోరుతున్నాను.

## 6. ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేయడం గురించి

Speaker Sir, I beg to move:

"That this House unanimously resolves to request the Government of India to bifurcate the common High Court of Judicature at Hyderabad to facilitate the successor States of Telangana and Andhra Pradesh to have separate High Courts as per the provisions of Article 214 of the Constitution of India read with Section 31 of the A.P. Reorganization Act, 2014."

MR. SPEAKER: Motion moved.

Sri K.CHANDRASEKHAR RAO: As a consequence of the A.P. Reorganisation Act, 2014 (Central Act 6 of 2014) the existing State of Andhra Pradesh has become divided into two separate States viz., State of Andhra Pradesh and the State of Telangana in all respects. As is evident from Section 30, 31 etc of the Act, the Parliament have decided to constitute separate High Courts for the newly formed States of Andhra Pradesh and Telangana. In Section 31 of the said Act, it is specifically mentioned about the creation of a new High Court for the residuary State of A.P., which shall come into existence w.e.f., the date as may be notified by the President. The Parliament provided for everything including the statutory provision needed for the creation of the new High Court except for the notification of the Principal seat of the High Court of Andhra Pradesh and the determination of the date of establishment to be notified by the President.

I am indebted to make a mention at this juncture about the crucial role played by the Advocates in Telangana agitations which is praiseworthy. The Advocates and the people of Telangana are eagerly looking forward to have the High Court of their own and the Advocates

and the people of the residuary State of Andhra Pradesh as well also are waiting for their own High Court.

Therefore, the Government of India have to be requested to take the required steps immediately towards the establishment of a separate High Court in the residuary State of Andhra Pradesh as per the provisions of Article 214 of the Constitution of India read with Section 31 of the A.P. Reorganisation Act, 2014.

అధ్యక్షా, మనందరం చూస్తున్నాం. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉంది. జనాభాలో సగ భాగం ఉన్నటువంటి మహిళలు జాతి నిర్మాణ రంగంలో...... అన్ని రంగాలలో వారి పాత్రను ఆహ్వానిస్తేనే దేశం బాగుపడుతుందనే నమ్మే వారిలో నేను ఒకడిని. అభివృద్ధి జరిగిన దేశాలను మనం చూస్తే, ఉమెన్ రోల్ ఎక్కడైతే ఎక్కువ శాతం ఆహ్వానించబడుతుందో నేషనల్ బిల్డింగ్ ప్రాసెస్‌లోకి, ఆ దేశాలు బాగా ప్రోగ్రెస్ అవుతాయి. ప్రపంచంలో ఏ దేశానికి లేని జబ్బులు మన దేశానికి ఉన్నాయి. జండర్ బయాస్ అప్రోచ్ మన దగ్గర బాగా ఉంది. ఇది ఆడవాళ్లు చేయదగ్గ పని, ఇది మగవాళ్లు చేయదగ్గ పని అనే లింగబేధం మన దగ్గర బాగా ఉంది. ఇది లేని చాలా దేశాలు ప్రగతి సాధిస్తున్నాయి. అందువల్ల మనం కూడా మన దేశంలో మహిళల భాగస్వామ్యాన్ని, వారి పార్టిసిపేషన్‌ని అన్ని రంగాలలోకి ఆహ్వానించాలి. నేను పార్లమెంట్‌లో ఉన్నప్పుడు ఈ విషయాన్ని నొక్కి చెప్పాను. అప్పుడున్న ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ గారికి, శ్రీమతి సోనియా గాంధీ గారికి ఈ విషయాన్ని నేను చెప్పాను. నా మాటను గౌరవించి వారు ఒక బిల్ కూడా తయారుచేశారు. ఉన్నది ఉన్నట్లుగా ఆమోదిస్తే చాలా మంది ఒప్పుకోకపోవచ్చు. నా సీటు పోతుంది అనే భయం ఉండొచ్చు. ఎప్పుడో ముప్పై మూడు కోట్ల జనాభా ఉన్నప్పుడు పెట్టుకున్న సీట్ల సంఖ్య కాబట్టి ఆ సీట్లకే పరిమితం కావలసిన అవసరం లేదు. అందువల్ల 1/3 సీట్లు పెంచుకోవచ్చు. అటు పార్లమెంట్‌లో ఇటు శాసనసభలోనూ ఆ పెంచిన సీట్లను స్ట్రెయిట్‌గా, ఓపెన్ రిజర్వ్ చేద్దామని చెప్పాను. ఆ విషయమై ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసింది. కొన్ని నెగటివ్ ఫోర్సెస్ వ్యతిరేకించడం వల్ల ఆ బిల్ పెండింగ్‌లో ఉంది. తెలంగాణా రాష్ట్రం నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రం. అభ్యుదయ పథంలో మనం ముందుకు వెళ్లాలనే ఆలోచనతో ఉన్నాం. కొంత ప్రోగ్రెసీవ్ థింకింగ్ స్టేట్‌గా మనం ముందుకు వెళ్లాలనే ఆలోచనతో ఉన్నాము. మొన్న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానికి సంబంధించిన చర్చ విషయమై జవాబు చెప్పినప్పుడు నేను చెప్పడం జరిగింది. మహిళల పాత్రను మేము ఆహ్వానిస్తామని చెప్పడం జరిగింది.

In line with the statement made by me, now I this is the resolution. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని నేను రిక్వస్ట్ చేస్తూ, ఉమెన్ రిజర్వేషన్ బిల్లు తేవాలి. అటు పార్లమెంట్‌లో, ఇటు శాసనసభలో కూడా రిజర్వేషన్ ఉండాలనే తీర్మానం అధ్యక్షా.

### 7. పార్లమెంట్, శాసన మండళ్లలో 33% మహిళా రిజర్వేషన్ గురించి

Speaker Sir, I beg to move:

" That this House unanimously recommends the Government of India to take required steps to increase the number of seats in the Parliament and State Legislatures by 33% and reserve the same to the women at the earliest."

MR.SPEAKER: Motion moved.

Sri K.CHANDRASEKHAR RAO: Women constitute nearly 50% of the population in our country. However, their representation in the Parliament and State Legislature is only around 10% until now. Therefore, there is a need for affirmative action in order to increase the active participation of women in the democratic process. In order to achieve this, it is imperative that the seats in the Parliament and State Legislatures are increased by 33% and the same are reserved for women at the earliest.

అదే విధంగా దేశంలో యాభై శాతం బలహీన వర్గాల ప్రజలున్నారు. మన దగ్గర బిసీలు అంటాము. అక్కడ వాళ్లు ఓబీసిలు అంటారు. ఇక్కడ సబ్జెక్ట్ అంతా ఉంది. అది అంతా చదవకుండా బిసిలకు ఖచ్చితంగా చట్టసభలో 33 పర్సెంట్ రిజర్వేషన్ కల్పించాలని ఈ తీర్మానం. పార్లమెంట్‌లో, శాసనసభలో కల్పించాలి. సబ్జెక్ట్ అంతా ఉంది. నేను రిజల్యూషన్‌ని మూవ్ చేస్తున్నాను.

### 8. పార్లమెంట్, అన్ని రాష్ట్రాల శాసనసభల్లో ఇతర వెనకబడి తరగతుల వారికి 33% రిజర్వేషన్ కల్పించడం గురించి

Sri K.CHANDRASEKHAR RAO: Speaker Sir, I beg to move:

" That it is unanimously resolves to request the Government of India to provide 33% reservation for the Other Backward Classes (OBC) both in Parliament and the Legislative Assemblies of all the States in the Indian Union, so as to improve the political participation of the Other Backward Classes (OBC) in the decision making processes in the Indian democratic set up."

MR.SPEAKER: Motion moved.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇది చివరి రిజల్యూషన్. ఇది బలహీనవర్గాలకు సంబంధించింది. దేశ వ్యాప్తంగా చాలా రాష్ట్రాలలో బిసి వెల్ఫేర్ మినిస్ట్రీలకు పోర్ట్‌ఫోలియోలున్నాయి. మన రాష్ట్రంలో మన దగ్గర బిసి వెల్ఫేర్ పోర్ట్‌ఫోలియో ఉంది. ప్రస్తుతం ఆ పోర్ట్‌ఫోలియో నా దగ్గర ఉందనే విషయం సభ్యులకి, తమకి తెలుసు. దేశంలో యాభై శాతం పైగా జనాభా ఉన్నా బిసీలకు సంబంధించి పోర్ట్‌ఫోలియో లేదు. బిసి సంక్షేమ శాఖ కేంద్రప్రభుత్వంలో ఇప్పటివరకూ లేదు. నేను కేంద్ర కేబినెట్‌లో ఉన్నప్పుడు, ఇతర సందర్భాలలో చాలా సార్లు కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాను. వారు ఎందుకో ముందుకు రాలేదు. కాని ఇప్పుడు బిసి వ్యక్తే దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు. వారు ప్రభుత్వంలో బిసి వెల్ఫేర్ మినిస్ట్రీని ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని కోరుతూ ఈ తీర్మానం అధ్యక్షా.

## 9. జాతీయస్థాయిలో ఇతర వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు గురించి

Speaker Sir, I beg to move:

“” That this House unanimously resolves to request the Government of India to create an independent Ministry for the welfare and development of the Other Backward Classes (OBC) at National Level at the earliest”.

MR. SPEAKER: Motion moved.

Sri K.CHANDRASEKHAR RAO: In India, there are approximately more than 2300 Other Backward Class (OBC) communities. Most of the Other Backward Classes (OBC) are educationally and economically backward. There is absolute and urgent need for special attention and focused approach for the overall development of the Other Backward Classes (OBC). It is observed that approximately 40% to 50% of the population of the country comes under Other Backward Classes (OBC). The development of Other Backward Classes (OBC) is very essential for the overall development of the country. Hence, there is an urgent need for a separate Ministry for the welfare of the Other Backward Classes (OBC) at the National level.

దీనిని కూడా తమరు మూవ్ చేస్తే పాస్ చేసుకోవచ్చు. దాని తరువాత ఎవరైనా సభ్యులు అన్ని తీర్మానాలకు సంబంధించి మాట్లాడతామంటే తమరు అవకాశం ఇవ్వొచ్చు. ఇందాక కమిటీ హాల్ నం. 1 లో తీసుకున్న నిర్ణయానికి సంబంధించి తీర్మానం ఉంది. అది చివర్లో

అది మూవ్ చేస్తాము. ఈ మధ్యలో ఇప్పుడు మూవ్ చేసిన తీర్మానలపై సభ్యులను మాట్లాడిస్తే బాగుంటుంది.

SRI N. UTTAM KUMAR REDDY : This is regarding special category status to Telangana state. The logic given in this note is not complete. I Just want to give a little background to that. Why they are considering special category status to Andhra Pradesh is because in their opinion, what ever the revenue that is coming from the areas in and around Hyderabad i..e., nearly around 20-25 crores additionally every year, that is coming to Telangana State so, to promote industrialization and economic growth for Andhra State they are giving special category status.

My suggestion to you is the logic that you have given is not complete. The logic you must present to Central Government is that if you give special category status to Andhra Pradesh and do not give it to Telangana, there is a real danger of flight of capital investment from here to there being contiguous States.

SRI K. CHANDRASEKHAR RAO: I have very clearly mentioned to you that recently when I visited Delhi and met the Hon'ble Prime Minister of India I have abundantly made clear it clear and requested him that whatever you want to give please give to Andhra State we have no problem but simultaneously that shall be extended to the State of Telangana otherwise you will be doing lot of injustice to Telangana. He also asked me to send the Resolution and promised me that he will get it examined.

SRI N. UTTAMKUMAR REDDY: I agree with you Sir. I didn't know that you spoke with the Prime Minister. We support the Resolution. but I just want to say that if Andhra Pradesh State gets special category status and Telangana State does not get there is a real danger of flight of capital investment from here to there.

I also want to submit to the Government that ………………

SRI K. CHANDRASEKHAR RAO: If you want to add anything more to this, you are welcome. Please send it to the Hon'ble Speaker. That will be made part of the Resolution.

SRI N. UTTAMKUMAR REDDY: Definitely Sir, Sir I want to further supplement. In Nalgonda district, there are number of cement industries. For example today if special category status is given to

Andhra and not given to Telangana, there is a possibility of shifting of all the cement industries expansion plans to Andhra.Pradesh.

ఈ సిమెంట్ ఇండస్ట్రీస్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పాన్షన్ ప్లాంట్స్ మొత్తం ఆంధ్రా ప్రాంతానికి వెళ్లే అవకాశం ఉంది. ఈ రిజల్యూషన్‌ని సమర్థిస్తూ, తప్పనిసరిగా ఆంధ్రా ప్రాంతానికి ఫిస్కల్ ఇన్సెంటీవ్స్, ఏవైతే ట్యాక్స్ ఇన్సెంటీవ్స్ సెంట్రల్ గవర్నమెంట్ ఇవ్వదలచుకున్నారో అవి తెలంగాణాకి కూడా ఇవ్వాలని ఈ తీర్మానాన్ని నేను సపోర్ట్ చేస్తున్నాను. అదే విధంగా Sir, I further support the Singareni workers issue while I support the resolution, I wish to bring to the notice of the Hon'ble Chief Minister and others that the pay is not exempted from the purview of Income Tax for Andhra Pradesh and only the risk allowances are exempted. So to that extent, I support the Resolution and endorse it. Thank you.

2.20 మ.
psv/kbs

**పోలవరం ప్రాజెక్ట్ ఆర్డినెన్స్ ఉపసంహరణపై చర్చ**

శ్రీ ఎస్.వెంకట వీరయ్య (సత్తుపల్లి):– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాలను బలపరుస్తున్నాను. ప్రధానంగా పోలవరం ఆర్డినెన్స్ ఖమ్మం జిల్లాకి సంబంధించింది ఉంది. ఆ రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ప్రధాన మంత్రిగారు పార్లమెంట్‌లో ఈ అంశాలను చదివినప్పుడు కె.సి.ఆర్. గారు ఎం.పి.గా ఉన్నారు. ఆ రోజే దీన్ని ఆయన వ్యతిరేకించి ఉంటే, ఈ అపోహలు వచ్చేవి కావు. ఈ రోజు పోలవరం బ్యాక్ వాటర్ పై......

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు : ఆ రోజు ఆర్డినెన్సే లేదు. ఆర్డినెన్స్ ఎక్కడిదండి. లేదు, లేదు ఆర్డినెన్స్ లేదు. ఏదైనా మాట్లాడితే అర్థవంతంగా ఉండాలె. ఆర్డినెన్స్ వచ్చినప్పుడు నేను సభలో ఎక్కడున్నానయ్యా! అర్థం కాదు. అప్పుడెక్కడిది, ఆర్డినెన్సే లేదు. తప్పుడు మాటలు మాట్లాడవద్దు. సభను తప్పుదారి పట్టించవద్దు. Don't mislead the House.

(అంతరాయం)

Are you going to support the Resolution or not? If you want to make politics out of everything then we can also make it. దీంట్లో రాజకీయమెందుకండీ, దిక్కుమాలిన రాజకీయం.

(అంతరాయం)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : మీరు ఆ విధంగా డిక్టేట్ చేయరాదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు : నేను డిక్టేట్ చేయడం లేదండి.

(అంతరాయం)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య : అధ్యక్షా, ఈ తీర్మానాన్ని మేము బలపరుస్తున్నామని చెప్పాను. కానీ, కేసిఆర్ గారు డిక్టేట్ చేసినట్లుగా మాట్లాడడానికి మేం సిద్ధంగా లేము. వారి పార్టీ లైను వేరు. మా పార్టీ లైను వేరు. వారు డిక్టేట్ చేసినట్లు మాట్లాడ్డానికి వీల్లేదు. ఖమ్మం జిల్లాకి అన్యాయం జరిగిందనే వారు పెట్టిన తీర్మానంపైనే నేను మట్లాడుతున్నాను. కానీ ఆ రోజు ప్రధాన మంత్రి గారు హౌజ్‌లో చెప్పినప్పుడు ఆర్డినెన్స్ రాలేదు. నేను అదే చెప్పబోతున్నాను. ఆ రోజు రాజ్య సభలో కానీ, పార్లమెంట్‌లో కానీ, జరుగుతున్న చర్చల సందర్భంగా ఆ రోజే మనం వ్యతిరేకించి ఉంటే, ఖమ్మం జిల్లాలో ఇంత అపోహ వచ్చేది కాదనే విధంగా నేను మాట్లాడుతున్నాను. మీరు ఆ విధంగా డిక్టేట్ చేయరాదు.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: స్పీకర్ సార్, పోలవరం ఆర్డినెన్స్‌పై టి.ఆర్.ఎస్. పార్టీ తరపున మొదటి నుండి మాది ఒకటే స్టాండ్. గౌరవ సభ్యులు మాట్లాడుతున్నది ఎట్లా ఉన్నదంటే, సభను తప్పుద్రోవ పట్టిస్తూ, ఆ రోజేదో టి.ఆర్.ఎస్. పార్టీ మాట్లాడలేదు, ఈ రోజు మాట్లాడుతున్నారన్న ధోరణిలో వారు మాట్లాడడం సబబు కాదు. ఆనాడు రాజశేఖర రెడ్డి గారి క్యాబినెట్‌లో మంత్రులుగా ఉన్న మేము, సంవత్సరానికే పోలవరం, పులిచింతల లాంటి ప్రాజెక్టులు కడుతుంటే, ఆ నిర్ణయాల్లో మేం భాగస్వాములం కాలేమని, పార్టీ పరంగా మేము ఒక నిర్ణయం తీసుకొని, ఆ రోజు పదవులను వదులుకొన్న చరిత్ర మాది. పెద్దలు నాదెండ్ల మనోహర్‌గారు ఇదే శాసనసభలో ఆరోజు స్పీకర్‌గా ఉండేవారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను నిలిపి వేయాలని 20 నుండి 25 రోజులు ఈ సభను స్థంభింపజేసినటువంటి పార్టీ మా టి.ఆర్.ఎస్. పార్టీ. పోలవరం ప్రాజెక్టు కడుతున్నట్లు చెపితే, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపాలని సుప్రీంకోర్టులో కేసు వేసిన పార్టీ మా టి.ఆర్.ఎస్. పార్టీ. పోలవరం ప్రాజెక్టుని టి.ఆర్.ఎస్. పార్టీ అడ్డుకొంటోంది, కట్టనీయడం లేదని రాజశేఖరరెడ్డి గారు ఈ శాసనసభలోనే చెప్పిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. నిన్న చంద్రబాబునాయుడు గారు కూడా ఈ పోలవరం ప్రాజెక్టుని కేసిఆర్ గారు అడ్డు కొంటున్నారు, who are you? అని వారి పార్టీ అధ్యక్షుడు చెప్పిన విషయాన్ని కూడా నేను తెలియజేస్తున్నాను. ఆ రోజు పార్లమెంట్‌లో తెలంగాణా బిల్ పాస్ అయిన తరువాత, యు.పి.ఏ. ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తే, ఆ

రోజు ఆర్డినెన్స్ తెస్తుందని తెలిసిన వెంటనే కె.సి.ఆర్. గారు కేంద్ర మంత్రి జయపాల్ రెడ్డి గారి దగ్గరకు వెళ్లారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణా భవిష్యత్తుకి దెబ్బతగులుతుందనీ, దీన్ని అడ్డుకోవాలనీ ఆర్డినెన్స్ రాకముందే, కేసిఆర్ గారు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, హైకమాండ్‌కి తెలియజేసి ఆ ఆర్డినెన్స్‌ను తేవద్దని చెప్పిన విషయాన్ని కూడా మీకు గుర్తు చేస్తున్నాను. ఆర్డినెన్స్ వచ్చిన రెండవ తారీకున కేసీఆర్ గారు ప్రెస్‌మీట్ పెట్టి ఆర్డినెన్స్ తేవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు తెలంగాణా బంద్‌కి కాల్ ఇచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది యు.పి.ఏ. ప్రభుత్వం తెచ్చినప్పటి విషయాన్ని చెపుతున్నాను. దాన్ని ఆ రోజూ ఖండించాం. ఆనాడు ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ గార్కి, రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గార్కి ఈ ఆర్డినెన్స్‌ని, ఆమోదించరాదని ఆనాడు లేఖ రాసి నిరసన తెలిపాం. మేము పెట్టిన వత్తిడి వల్లే ఆనాడు ఆర్డినెన్స్ రాలేదని తెలియజేస్తున్నాను. తరువాత బి.జె.పి. ప్రభుత్వం తీసుకువచ్చినప్పుడు కూడా కేసిఆర్ గారు ముఖ్యమంత్రి డిజిగ్నేట్‌గా ఉండి కూడా మా పార్టీ అధ్యక్షుడు, ఈనాడు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రశేఖరరావుగారు నిర్మొహమాటంగా తెలంగాణాకు దెబ్బ తగులుతోందని చూస్తూ ఊరుకోలేక తెలంగాణా బంద్ కాల్ ఇచ్చి, ప్రధాని, రాష్ట్రపతి గార్కి లేఖ ఇచ్చిన పార్టీ టి.ఆర్.ఎస్. పార్టీ. మొన్న ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసన తరువాత ఢిల్లి వెళ్లినప్పుడు కూడా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ గార్ని కలిసి ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్‌పైనే ఇన్‌సిస్ట్ చేస్తూ, తెలంగాణాకు జరిగే నష్టాన్ని గట్టిగా చెప్పారు. మన రాష్ట్రం రాజ్యాంగపరంగ అయిపోయిన తరువాత, ఈ సభను మీరు కాన్ఫిడె న్స్‌లోకి తీసుకొని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి, కేంద్ర ప్రభుతంపై వత్తిడి తేవడానికి ఈ రోజు ఈ తీర్మానాన్ని తీసుకురావడం జరుగుతోంది. అయితే, గౌరవ సభ్యులు దీనికి మద్దతు తెలుపుతున్నారు. సంతోషం. కానీ దాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేయ రాదని కోరుతున్నాను. అనవసరంగా బురద చల్లే ప్రయత్నం చేయరాదు. నేను చెప్పాలంటే చాలా ఉంది. కానీ, మేము ఎటువంటి రాజకీయపరమైన అంశాల్లోకి పోకుండా, ఈ సభ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలనే ఉద్దేశ్యంతో మేము వాస్తవాల్లోకి వెళ్లకుండా, కేవలం తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాం. మీరు మాట్లడితే, మేమూ చాలా విషయాలను మాట్లా డాల్సి వస్తుంది. అది ఎందుకు వచ్చింది? ఎట్లా వచ్చింది కూడా చెప్పాల్సి వస్తుంది. కానీ, మా ముఖ్యమంత్రి గారు చాలా హుందాగా, అందర్నీ కలుపుకొని పోవాలనే ఉద్దేశ్యంతో, రాజ కీయాలకు అతీతంగా ఈ తీర్మానాన్ని తీసుకు వచ్చారు. దయచేసి గౌరవ సభ్యులు దానికి మద్దతు తెలపండి. మరేమైనా సూచనలు ఉంటే చెప్పండి. ఏ రకంగా కేంద్రంపై వత్తిడి తీసు కురాగల్గుతామో, మీ సూచనలు, సలహాలను ఇవ్వండి. తప్పకుండా తెలంగాణా ప్రజల

ప్రయోజనాలను కాపాడడానికి మీరు కలిసి వస్తే, కలుపుకు పోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వెంకట వీరయ్య గారు మీరు కంటిన్యూ చేయండి. మీరు మాట్లాడుతుండగా ఈ చర్చ వచ్చింది.

(అంతరాయం)

(సభ్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా పదే పదే కోరారు)

(అంతరాయం)

పార్టీల వారీగా అవకాశం ఇవ్వబడింది. వెంకటవీరయ్య గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడితే అవకాశం ఇవ్వబడుతుంది. లేనట్లైతే మరో పార్టీ వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సి వస్తుంది.

(అంతరాయం)

వీరయ్య గారు మాట్లాడతారా? లేదా? తరువాత కావాలంటే, సందర్భాన్ని బట్టి అవకాశాలు ఇవ్వబడతాయి. వీరయ్య గారు మీకు మాట్లాడే అవకాశాన్ని కంటిన్యూ చేస్తున్నాం. మీరు మాట్లాడండి. దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం)

వెంకట వీరయ్య గారు మాట్లాడిన తరువాత, అన్ని పార్టీల వారికి అవకాశం లభించిన తరువాత మీకు ( శ్రీ రేవంత్‌రెడ్డి) అవకాశం ఇచ్చే అంశాన్ని చూద్దాం.

(అంతరాయం)

శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి (మైక్ లేకుండా) :అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్. మీరు కౌల్ అండ్ షక్దర్ పుస్తకం చూడండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : వీరయ్య గారు మీకు మాట్లాడే అవకాశాన్ని కంటిన్యూ చేస్తున్నాం. వెంకట వీరయ్య గారు మాట్లాడిన తరువాత, అన్ని పార్టీల వారికి అవకాశం లభించిన తరువాత, మీళ్లీ మీ పార్టీకి అవకాశం వస్తుంది.

(అంతరాయం)

వీరయ్య గారు మాట్లాడతారా? లేదా? వేరే పార్టీ వారికి అవకాశం ఇవ్వమంటారా? మీకు తరువాత అవకాశం ఇవ్వబడుతుంది.

అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు(మైక్ లేకుండా) : మేము మాట్లాడతామంటే మీరు (టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు) ఎందుకు అడ్డు పడుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :సభను సజావుగా నడిపే బాధ్యత సభ్యులందరిపైనా, నాపైనా కూడా ఉంది.

(అంతరాయం)

ప్లీజ్. దయచేసి కూర్చోండి. అవకాశం ఇవ్వమని అడగడం అందరి హక్కు. కానీ, అవకాశం ఇవ్వడంలో నిబంధనలను పాటించడం సభాపతి భాధ్యత. రేవంత్ రెడ్డి గారు, మీ పార్టీకి అవకాశం ఇచ్చినప్పుడు మీరే నిర్ణయించుకొని మాట్లాడితే ఆ అవకాశాన్ని మీరే వినియోగించుకొనే వారు. ఒక విధంగా పోలవరం అంశం వెంకటవీరయ్య గారి జిల్లాకి సంబంధించింది. దయచేసి సహకరించండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు : నేడు పోలవరం ప్రాజెక్ట్ ఆర్డినెన్స్‌ని వ్యతిరేకిస్తూ రిజల్యూషన్‌ని పాస్ చేయాలని తెలుగుదేశం పార్టీ వారికి ఇష్టం ఉందా? లేదా? మీ వ్యవహారం చూస్తుంటే, దీన్ని ఏదో విధంగా అడ్డుకోవాలని చూస్తున్నట్లుగా కనిపిస్తోంది. స్పీకర్‌గారు మీ సభ్యుడికేగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. అవకాశం ఇచ్చినా మీ సభ్యుడు మాట్లాడకుండా, ఈ రోజు ఈ తీర్మానాన్ని అడ్డుకోడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ విధంగా చేయడం మంచిది కాదు. వెంకటవీరయ్య గారు మాట్లాడుతూ మధ్యలో ఉన్నారు. కాబట్టి తొలుత వారిని కంటిన్యూ చేయనీయండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఉంటే, అప్పుడు మళ్లీ వారు అవకాశం తీసుకొని మాట్లాడవచ్చు. తెలంగాణా ప్రజల ప్రయోజనాలను నష్టపరిచే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రయత్నం చేయవద్దు. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా మనం ఆమోదించాల్సిన అవసరం ఉంది. దయచేసి సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :వీరయ్య గారు మీరు మాట్లాడండి. అన్ని పార్టీల వారికి అవకాశం లభించిన తరువాత, పరిస్థితిని బట్టి మీకు ( శ్రీ రేవంత్‌రెడ్డి) అవకాశం ఇవ్వబడుతుంది.

శ్రీ ఏ.రేవంత్‌రెడ్డి (మైక్ లేకుండా) :అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ సజావుగా సాగితేనే తీర్మానాలు పూర్తౌతాయి. సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతున్నారు. ఆ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో పాయింట్ ఉందా లేదా మీరు గమనించి రూలింగ్ ఇవ్వండి. దాని తరువాత కంటిన్యూ చేయండి.

(అంతరాయం)

MR.SPEAKER : There is no deviation of rules. As such there is no Point of Order.

SRI A.REVANTH REDDY : How can you decide that?

MR.SPEAKER : I will decide according to the rules. The House runs based on certain rules and procedures. According to it there is no deviation.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : ముందుగా మేం ఏమి చెప్పదలచుకొన్నామో చెప్పనీయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు చెపితే వినేందుకు అవకాశం తరువాత ఇవ్వబడుతుంది. అసలెక్కడైనా డీవియేషన్ ఉంటే కదా పాయింట్ ఆఫ్ ఆర్డర్ అరైజ్ అయ్యేది.

(అంతరాయం)

2.40 మ.
Kv/Dvl

మిస్టర్ స్పీకర్: వీరయ్య గారూ మీరు మీ ప్రసంగాన్ని కంటిన్యూ చేయండి లేదంటే ఇంకొక గౌరవ సభ్యునికి అవకాశం ఇవ్వబడుతుంది.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (మైకు లేకుండా): అధ్యక్షా, సభ్యుల హక్కులను కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉన్నది. ఈ సభలో లేని చంద్రబాబు నాయుడు గారి పేరు ప్రస్తావించారు. రూ.5,738 కోట్లతో 2004 నవంబర్ నుంచే అగ్రిమెంట్ చేశారు. ఈ దుర్మార్గాలన్నింటికి పునాదులు పడ్డాయి.

మిస్టర్ స్పీకర్: వీరయ్య గారూ కంటిన్యూ చేయండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, హరీశ్‌రావు గారు 2004లో మంత్రిగా ఉన్నప్పుడే అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. తెలంగాణకు అన్యాయం జరిగే అనేక కార్యక్రమాలకు టి.ఆర్.ఎస్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి గారి మంత్రివర్గంలో మంత్రులుగా ఉన్నప్పుడే జరిగాయి. అంతే తప్ప నేను దీనికి వ్యతిరేకంగా మాట్లాడలేదు.

శ్రీ టి. హరీశ్‌రావు : అధ్యక్షా, అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారికి మేం పదేపదే చెప్పాం. అప్పటి ప్రభుత్వం మొండిగా వ్యవహరించి తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భంగం వాటిల్లుతున్నాయనే ఉద్దేశంతోనే మేం ఆ కేబినెట్‌లో కొనసాగమని మా పదవులను గడ్డిపోచ మాదిరిరిగా వదిలేసిన చరిత్ర మాది. మా రాజీనామాలు ఆమోదించకుండా పదిహేను రోజులు గవర్నర్ గారి దగ్గర పెండింగులో పెట్టి మా మీద ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ మాకు పదవులు ముఖ్యం కాదు తెలంగాణ ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని మా పదవులను వదులుకున్నాం. మేం మా పార్టీ తరఫున పోలవరం అగ్రిమెంటును వెనక్కి తీసుకోవాలని దివంగత రాజశేఖర్‌రెడ్డి గారికి చెప్పాం. అయినప్పటికీ ఆ ప్రభుత్వం మొండిగా ముందుకు వెడుతున్న క్రమంలో మా పదవులను ఒక సంవత్సరానికే వదిలేసుకున్న సంఘటనను ఒకసారి గుర్తు చేస్తున్నాను.

పోలవరం ఆర్డినెన్స్ ద్వారా పోలవరంప్రాజెక్ట్ ముంపుకు గురయ్యే ఏడు మండలాలను సీమాంధ్రలో కలుపుతూ తెలంగాణ ప్రజలను దెబ్బతీస్తూ ఒక ఆర్డినెన్స్ వచ్చింది. ఆ ఆర్డినెన్స్ ఎవరు తెచ్చారు, ఎవరి ప్రమేయం మేరకు తెచ్చారు, దాని వెనక ఎవరి ఒత్తిడి ఉన్నదని మనం మాట్లాడుకోవడం కాదు మొత్తం నాలుగు కోట్ల ప్రజలకందరికీ అసలు విషయం తెలుసు. అయితే మేం దాంట్లోకి వెళ్లకుండా మన ప్రజల ప్రయోజనాలు ముఖ్యమనే ఉద్దేశంతో ఇవ్వాళ సభా నాయకుడు గారు ఒక తీర్మానం చేశారు. ఖమ్మం జిల్లాలోని తెలంగాణ గిరిజనుల ప్రయోజనాలను కాపాడటం కోసం మీరు మీ పార్టీ నుంచి మద్దతిస్తారా లేదా అనేది చెప్పమంటే అది చెప్పకుండా మీరు చరిత్రలోకి వెడితే మేం కూడా చరిత్రలోకి వెళ్లాల్సి వస్తుంది. మీ సపోర్టు తెలంగాణ గిరిజనుల వైపు ఉంటుందా లేదంటే ఎటువైపు ఉంటుందనేది స్పష్టం చేయండి. గౌరవ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మంచి సూచనలు చేశారు. వారి సూచనలను తప్పనిసరిగా స్వీకరిస్తామని మా సభానాయకుడు గారు చెప్పారు. మీరు కూడా మీ దగ్గర ఏమైనా సూచనలుంటే వాటిని బలోపేతం చేయడానికి మీరు సూచనలివ్వండి, వాటిని ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నది. ఇప్పుడు రాజకీయం చేయాల్సిన అవసరం

లేదు. రాజకీయాలు చేసుకోవడానికి చాలా టైమున్నది, బయట చేద్దాం. ఈ సభ మొత్తం ముక్తకంఠంతో తెలంగాణ జాతి ప్రయోజనాలను కాపాడటం కోసం కలిసి ఒక మెసేజ్ ఇవ్వాల్సిన అవసరమున్నది కనుక దాని మీద మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్: వీరయ్య గారూ కంటిన్యూ చేయండి.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: మంత్రి గారు చెప్పిన క్లారిఫికేషన్లు రికార్డ్సులోకి వెళ్లాయి. తెలుగుదేశంపార్టీ తప్పు చేసిందని అన్నారు.

మిస్టర్ స్పీకర్: గౌరవ పార్టీ సభ్యులు మీ పార్టీకి చెందిన వారే మాట్లాడుతున్నారు.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి (మైకు లేకుండా): మంత్రి గారు చేసిన ఆరోపణలకు సమాధానాలు చెప్పవలసిన బాధ్యత మాకు ఉన్నది.

మిస్టర్ స్పీకర్: దయచేసి సభను ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వంగా మార్చొద్దు. దయచేసి సభ్యులు సహకరించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఏ.రేవంత్ రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సభలో సభ్యులు మాట్లాడుతున్నప్పుడు మాటలు వక్రీకరిస్తున్నందున ఇంటర్ఫియర్ అవుతున్నానని చెప్పారు. తరువాత మీకు కూడా అవకాశం ఇవ్వబడుతుంది. దయచేసి కూర్చోండి. వీరయ్య గారూ మీ ప్రసంగాన్ని కంటిన్యూ చేయండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య: అధ్యక్షా, తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ అనే అంశం ఏ ఒక్క పార్టీకో, ఏ ఒక్కరి సొత్తో, గుత్తాధిపత్యమో కాదు. నేను మూడవ దఫా ఎమ్మెల్యేగా గెలిచాను. ఇప్పుడు నేను జరిగిన సంఘటనలను ఎందుకు గుర్తు చేస్తున్నానంటే ఆరోజు జరిగిన సంఘటనలను గుర్తు చేయకపోతే తెలంగాణ ప్రాంతానికి నష్టం జరుగుతుందనే ఉద్దేశంతోనే గుర్తు చేస్తున్నాను. ఈ సందర్భంగా మా ప్రాంతానికి ముఖ్యంగా మా జిల్లాకు జరుగుతున్న ఈ నష్టాన్ని తప్పనిసరిగా ఎదుర్కోవాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు పెట్టిన తీర్మానానికి మేం పూర్తిగా మద్దతిస్తూనే వారు తీసుకునే కార్యాచరణలో వారితోబాటు మేం కూడా ఉంటాం. ఆ రోజున్న ప్రభుత్వాల తప్పిదం వల్ల రూ.1200 కోట్లతో పోలవరం బ్యాక్ వాటర్తో ఇందిరాసాగర్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ చుక్క కూడా నీరు రాలేదు. పోలవరం బ్యాక్ వాటర్తోనే రూ.30 కోట్లతో మా సత్తుపల్లిలో మంచినీటి స్కీమునిచ్చారు. పైపులైన్లు పూర్తి అయినట్లుగా ట్యాంకులు కట్టారు, ఇప్పుడు నీళ్లు ఎక్కడి నుంచి తేవాలని చూసే పరిస్థితి ఉన్నది. కొన్ని పొరపాట్లు జరిగాయి కాబట్టి తప్పనిసరిగా వీటిని సవరించాల్సిన

అవసరమున్నది. ఛత్తీస్‌ఘడ్, ఒడిశాలో కూడా కొంత భూభాగమున్నది. అంత మాత్రంచేత ఆ ప్రాంతాన్ని తీసుకొచ్చి మన ఆంధ్రప్రదేశ్‌లో కలపలేము. మేం ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని కె..సి.ఆర్ గారు చెప్పినట్లుగా నేను విన్నాను. దాంట్లో డిజైన్ మార్చాలని వారు ప్రతిపాదనలు పెట్టారు. డిజైన్ మార్చాలా లేదా అనే టెక్నికల్ అంశాలకు వెళ్లకుండా ఖమ్మం జిల్లాలోని తెలంగాణకు చెందిన ఏడు మండలాలను కాపాడుకోవాలి. వాటి మీద ఆధారపడిన ఇందిరాసాగర్, ఇంకా అనేకమైన మంచినీటి స్కీములు ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది కాబట్టి వాటిని రక్షించుకోవలసిన అవసరమున్నదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సింగరేణి సమస్యకు సంబంధించి గాని ఇంకొక దానికి సంబంధించి గాని ప్రభుత్వం 8,9 తీర్మానాలు ప్రవేశపెట్టింది, వాటిని మా తెలుగుదేశం పార్టీ తరపున అన్నింటిని బలపరుస్తూనే మన తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి ఈ ప్రభుత్వం తీసుకోబోయే అన్ని కార్యక్రమాలలో మా పార్టీ భాగస్వామ్యం వహిస్తుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారూ.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు పోలవరం ప్రాజెక్టు ఆర్డినెన్స్ గురించి ప్రతిపాదించిన తీర్మానానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ తరపున మేం పూర్తిగా మద్దతు పలుకుతున్నాము. కానీ నిన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ సభ్యులు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ మీ పార్టీ నిర్ణయమేంటో చెప్పమని అడగడం జరిగింది. జాతీయ పార్టీలకు రకరకాల ఇబ్బందులుంటాయి. ప్రాంతీయంగా ఆలోచించాల్సిన విషయాలలో తప్పనిసరిగా వారి వారి ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని వారు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. అంత మాత్రం చేత మీ పార్టీ అక్కడ అలా మాట్లాడుతుంది, ఇక్కడ ఇలా మాట్లాడుతుంది అని కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు అనుభవజ్ఞులు, ప్రభుత్వంలో అన్ని రకాల పదవులు చేసినవారు. ఇప్పుడు ఈ సభకు వారే సభానాయకులు. వారు చూయించే మార్గానికి అనుగుణంగా తప్పనిసరిగా మేం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఖమ్మం జిల్లాలోని తెలంగాణకు చెందిన మండలాలు ఆంధ్రాకు పోతున్నందున వాటిని తిరిగి తెలంగాణలో కలిపేందుకు మా శాయశక్తులా మేం ప్రయత్నం చేస్తాము. అయితే పోలవరం డిజైన్ గురించి నిర్ణయాలు తీసుకున్నప్పుడు అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో టి.ఆర్.ఎస్ కూడా భాగస్వాములుగా ఉన్న సంగతి మరవకూడదు.

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టుకు ఆనాడే డిజైన్ చేసిన విషయాన్ని ఎవ్వరూ కూడా మరవకూడదు. అప్పటి కేబినెట్‌లో టి.ఆర్.ఎస్ సభ్యులు మంత్రులుగా ఉండి పోలవరం డిజైన్ నచ్చక మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని చెబుతున్నారు. నిజంగా తెలంగాణ మనుగడకై రాజీనామాలు చేసి ఉంటే మేం కూడా హర్షిస్తాం. అప్పుడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంలో కె.సి.ఆర్ గారు మంత్రివర్యులుగా ఉన్నప్పటికీ ఆనాడు ఎందుకు మాట్లాడలేదు? కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలను ఈనాడు మనం తప్పనిసరిగా మార్చుకుందాం. కానీ కె.సి.ఆర్ గారు తేది.10.11.2011 రోజున మాట్లాడినప్పుడు పూర్వ తెలంగాణ మాకు కావాలని చెప్పారు, ఆ విషయం కూడా మనం మరవకూడదు. వారు మాట్లాడిన మాటలను ఎదుటివారు అడ్వాంటేజ్‌గా తీసుకున్నారని నేను భావిస్తున్నాను. పోలవరం గురించి మా అధ్యక్షులవారు కూడా కేంద్ర మంత్రులతో మాట్లాడటం జరిగింది.

మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు నిర్మాణం పూర్తై ముప్పై సంవత్సరాలు అయినప్పటికీ ఈనాటికి కూడా పూర్తి స్థాయిలో నిల్వకు నోచుకోలేదు. 17.6 టి.ఎం.సి సామర్థ్యంతో దానిని నిర్మిస్తే ఇప్పుడు 11 టి.ఎం.సికి కుదించిన విషయం మనకందరికీ తెలుసు. ఈనాడు 6 టి.ఎం.సిలకన్నా ఎక్కువ నీటిని మనం వాడుకోకపోవడానికి గల కారణం కర్ణాటకలో ముంపుకు గురైన భూములకు మనం పరిహారంగా నిధులు సమకూర్చామా లేదా అన్నది నాకు తెలియదు కానీ ఈ మధ్యనే సమకూర్చామని అంటున్నారు. దానిని యూపీఏ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో ఉన్న జల వనరుల అధికారులు రాజకీయంగా డిజైన్ చేసింది మాత్రం కాదు. ఆ విషయాలు విద్యాసాగర్ గారికి కూడా తెలుసు. దీని గురించి పరిపూర్ణమైన అవగాహన కలిగిన మహానుభావులు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి పార్లమెంటులో తెలంగాణ బిల్లు పాసైన తరువాత రాజ్యసభలో కె.సి.ఆర్ గారు వర్ణణాతీతంగా వారు చేసిన కృషి మేం కూడా మరవలేము. ఆనాడు పోలవరం విషయం మాట్లాడాలంటే టి.ఆర్.ఎస్ వారు వద్దని చెప్పారన్నది కూడా మాకు తెలుసు. ఎందుకంటే మనకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని అన్నారు. నిన్న కూడా కె.సి.ఆర్ గారు మాట్లాడుతూ అరుణ్ జైట్లీ గారితో నేను నిన్న మాట్లాడాను, ఒకరొద్దంటున్నారని చెప్పారని చెప్పారు. మేం ఎవరు వద్దన్నారనే పేరు చెప్పమని అడిగామా? మేం తీర్మానానికి మద్దతు తెలుపుతున్నాము. పోలవరం కింద ఉన్న మన ఏడు మండలాలు మనకు రావాలనే చెబుతున్నాం. మాకు తెలిసిన విషయాలను సభ ముందు ఉంచడానికి మేం ప్రయత్నం చేస్తున్నాం. మేం చెప్పేది కరెక్ట్ కాదనుకుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు

రెప్లై చెప్పేటప్పుడు కాదని చెప్పండి. పోలవరానికి సంబంధించిన భూ సేకరణ అధికారం సొంత రాష్ట్రాలకుంటుంది. సీమాంధ్ర వాళ్లు భూ సేకరణకు సంబంధించిన ఇబ్బందులొస్తాయనే ఉద్దేశంతోనే ఆనాడు రాజ్యసభలో గౌరవ ప్రధానమంత్రి గారితో కమిట్మెంట్ తీసుకోవడం జరిగింది. భూసేకరణ రాష్ట్రాలకు సంబంధించిన విషయం కాబట్టి ఒకవేళ పోలవరం ఆనాడే పూర్తి చేసుకుని ఉంటే భూసేకరణ మళ్లీ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇవ్వరేమోననే భయంతోనే ఆ విధంగా చేశారు. మిగతా భూమి మొత్తం మన తెలంగాణకే ఉండాలి అనేది మా పార్టీ నిర్ణయం. సంబంధిత ఇష్యూ గురించి గౌరవ ముఖ్యమంత్రి ఒక నిర్ణయం తీసుకోవడానికి వారు మమ్మల్ని ఎక్కడికి, ఎప్పుడు రమ్మన్నా కూడా మేం వెళ్లి కేంద్రం మీద, ప్రధానమంత్రి గారి మీద ఒత్తిడి తీసుకొచ్చి పోలవరం ముంపు గ్రామాలుగా వెళుతున్న ఏడు మండలాలు తప్పనిసరిగా మన తెలంగాణకే కేటాయించే విధంగా చర్యలు చేపట్టడమే మా పార్టీ నిర్ణయమని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియపరుస్తూ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

3.00 మ.

ni/kbs/mm

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): Sir, the project of Polavaram was proposed long back. کھمم کے ان اضلاع کو آج آندھرا میں ملانے کی بات کی جارہی ہے جس کی وجہ سے 397 tribals اور تقریباً ڈھائی لاکھ عوام متاثر ہوگی، اور کئی ہزار ایکڑ قیمتی جنگلاتی زمین اس کی وجہ سے متاثر ہوگی۔ یہ 2013 میں State Re-organization Bill لایا گیا تھا، اس وقت اس کا کوئی ذکر نہیں تھا، آج ایک منصوبہ بند طریقہ سے جو کھمم کے یہ منڈلس تلنگانہ کا حصہ تھے، ہیں اور رہیں گے انشاءاللہ، جو آج ایک منصوبہ بند طریقہ سے آندھرا میں ملانے کی سازش کی جارہی ہے، میں مجلس اتحادالمسلمین کی جانب سے حکومت کو پورا یقین دیتا ہوں کہ مجلس آپ کے ساتھ پورا تعاون کرے گی تاکہ آپ ان اضلاع کو اپنے پاس رکھنے، تلنگانہ کا یہ حصہ ہیں۔ اس سے پہلے بھی صدر مجلس نے پارلیمنٹ میں آواز اٹھاتے ہوئے اس مسئلہ پر مرکزی حکومت کو بھی غور کرنے کی طرف توجہ دلایا، ہم مجلس کی جانب سے پورا ساتھ دینے کے لئے تیار ہیں کہ حکومت کسی بھی طرح سے یہ جو اضلاع ہیں جو تلنگانہ کے لئے بہت ضروری ہیں، اس کے لئے کوشش کریں، جدوجہد کریں، مجلس اتحادالمسلمین آپ کا پورا ساتھ دے گی۔ اس کے ساتھ ہی ساتھ کچھ اور resolutions حکومت کی جانب سے رکھے گئے ہیں جن میں سنگرینی ملازمین کے بارے میں بھی ہے اور 33% reservation for women اور ساتھ ہی ساتھ 33% اسمبلی اور پارلیمنٹ میں reservation کے بارے میں ہے، جبکہ مردم شماری کی بنیاد پر، آبادی کی بنیاد پر یہ چیز کی جائے گی تو اس کو تو بعد میں طے کیا جائے گا، اگرچہ اس میں ہم آپ کا ساتھ دیں گے، اس کے علاوہ ہائی کورٹ کا ایک سب سے بڑا مسئلہ ہے، تلنگانہ کے لئے ایک علحدہ ہائی کورٹ چاہئے، اگر تلنگانہ کے لئے علحدہ ہائی کورٹ نہیں ہوگا، تلنگانہ کی تمام عوام کے ساتھ بالخصوص حکومت کے یہ اگر اس کے ساتھ ناانصافی کی جائے گی، بہت ناانصافی ہوگی، یہ ایک ضروری مسئلہ ہے ہمیں چاہئے کہ ہم سب مل کر مرکزی حکومت پر دباؤ ڈالیں کہ تلنگانہ کے اندر تلنگانہ کا علحدہ ہائی کورٹ قائم کیا جائے، اور جلد سے جلد قائم کیا جائے، اس کے لئے مجلس کی جانب سے بارہا نمائندگی بھی کی گئی، تلنگانہ بل پاس ہونے سے پہلے بھی ہمارے صدر مجلس نے بھی اور قائد مقننہ، اکبرالدین اویسی نے بھی اسی اسمبلی میں کہا کہ ہائی کورٹ تلنگانہ کے لئے الگ ہونا چاہئے، ہم حکومت کا اس میں ہر قسم کا تعاون کرنے کے لئے تیار ہیں کہ وہ جلد سے جلد تلنگانہ کے لئے علحدہ ہائی کورٹ قائم کرنے کے لئے کوشش کرے تب ہی تلنگانہ کی عوام کے ساتھ انصاف ہو سکے گا۔ اس کے ساتھ ہی ساتھ دوسرے اور بھی resolutions ہیں۔ Special status to Telangana State. جب دوسروں کو یہ status دیا جارہا ہے تو تلنگانہ ایک نیا اسٹیٹ ہے جہاں ایک عرصہ دراز سے تلنگانہ کی عوام کے ساتھ، بالخصوص اقلیتوں اور مسلمانوں کے ساتھ ناانصافی کی گئی۔ میں تو یہ کہوں گا کہ تلنگانہ کے لوگوں کا خون چوسا گیا۔ آج تلنگانہ کو special status دینا بے حد ضروری ہے۔ آپ کسی اور کو دیتے ہیں، دیجئے، لیکن ساتھ ہی ساتھ تلنگانہ کو special status دیا جائے، اور تلنگانہ کے اندر مسلمانوں کو بھی special status دیا جائے تاکہ ان کے ساتھ اتنے دنوں سے جو ناانصافیاں کی گئیں، ان کی بھی یکسوئی ہو سکے۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ شکریہ۔

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు ఆర్డినెన్స్‌ను ఈరోజు ఈ సభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం. ఈ సభలో ఈ రోజు 8 తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఆ 8 తీర్మానాలను మేము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమోదిస్తున్నాము. ముఖ్యంగా ఈ సభలో ఇప్పటి వరకూ ఉత్కంఠభరితంగా, ఉత్సాహంగా అందరూ మాకు సహాయం చేసే విధంగా మాట్లాడినవారందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అందరూ మంచిగానే మాట్లాడుతున్నారు మాకు కొండంత ధైర్యంగా ఉంది. ఎందుకంటే మేము గిరిజనులం. మునిగే మండలాల్లో, ఖాళీ చేసే మండలాల్లో మేమున్నాం. మునిగే మండలాలకు సంబంధించిన ముగ్గురు గిరిజన శాసన సభ్యులం ఇక్కడే ఉన్నాము. రాజుగారి ఇంట్లో పాలు పోసినట్లుగా కాకుండా ఈ సభలో ఏమి మాట్లాడినా తు.చ.తప్పకుండా పాటిస్తారని నాకు చాలా నమ్మకం ఉంది. ప్రాజెక్టులకు మేము వ్యతిరేకం కాదు. మేము కూడా కోరుకునేది మా నియోజక వర్గంలో రెండు మండలాలు ఉన్నాయి. మొన్న కూడా నేను ఈ సభలో చెప్పాను. ఎందుకంటే అశ్వరావుపేట నియోజక వర్గంలో ఇక్కడ మెన్షన్ చేసిన వేలేరుపాడు మండలం మా సొంత మండలమని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే నా బాధ్యత. భద్రాచలంలో ఉన్న నాలుగు మండలాలు గానీ పినపాకలో ఉన్న బూర్గంపాడు మండలం గానీ వీటన్నింటితో మాకు బంధుత్వం ఉంది. మేము కలిసి మెలిసి జీవించే పరిస్థితి ఉంది. ఇవాళ ఈ తీర్మానంలో ఇందిరా సాగర్ ప్రాజెక్ట్‌కి సుమారు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇవాళ అది నిరుపయోగంగా ఉంది. ఈరోజు వరకు కూడా ఆ పైపులు ఎక్కడివక్కడ ఉన్నాయి. ప్రతీదీ సగం పూడ్చారు, సగం పూడ్చలేదు. అనేక మంది చిన్న, సన్నకారు రైతులున్నారు. ముఖ్యంగా గిరిజనలున్నారు. వారికి నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. మా ప్రాంతం ఛిన్నాభిన్నం చేసే పరిస్థితి వచ్చింది. నాకు సంతోషం ఏమిటంటే ముఖ్యమంత్రి గారు చాలా ప్రయత్నం చేస్తున్నారు, వారి మీద నమ్మకం కూడా ఉంది. ఎందుకంటే నిన్న వారు చెప్పిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రాజెక్టులకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు కొండంత ధైర్యం చెప్పారు. ఖమ్మం జిల్లా పోలవరం పరివాహక ప్రాంతంలో లిఫ్టులు గానీ నిర్మించినట్లైతే బాగుంటుంది. మా నియోజక వర్గంలో ఆనాడు వెంగళావు గారు మేజర్ ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. అవన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. అవి గిరిజనులకు అందించాల్సిన ప్రాజెక్టులు. ఒకటి పెద్దవాగు ప్రాజెక్టు మరొకటి మోకుమామిడి ప్రాజెక్టు. ఆ రెండూ ప్రాజెక్టులు పేరుకు నిర్మించారు గానీ ఇంత వరకూ పూర్తి కాలేదు.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తీర్మానానికి సంబంధించి మాట్లాడితే బాగుంటుంది. ఇరిగేషన్‌కు సంబంధించిన సబ్జెక్ట్ టేకప్ చేసినప్పుడు మీరు మాట్లాడండి.

ప్రభుత్వ తరఫు నుంచి మేము తప్పనిసరిగా సమాధానం చెబుతాం. కౌన్సిల్‌లో 2.00 గంటలకు సమయం ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మరలా కౌన్సిల్‌కు వెళ్లి తీర్మానం ప్రవేశ పెట్టాలి కాబట్టి మీరు ఈ తీర్మానాన్ని సపోర్ట్ చేస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా లేదా సూచనలేమన్నా ఉంటే ఇవ్వండి.

శ్రీ టి.వెంకటేశ్వర్లు: అలాగే. అధ్యక్షా, ఈ తీర్మానాన్ని మేము ఏకీభవిస్తూ మా ఏడు మండలాలకు పూర్తి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను. సింగరేణి ఉద్యోగస్తులకు సంబంధించి ఆదాయపు పన్ను గురించి అని ఒక తీర్మానం పెట్టారు. చాలా సంతోషం. చాలా మంది ఉద్యోగస్తులు సంతోషపడతారు. ఎస్సీ, ఎస్టీ ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కిన మా దళిత పిల్లలకు కూడా ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. చాలా సంతోషం. ఈ సందర్భంగా మీద్వారా ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియచేస్తూ ఈ తీర్మానాలన్నింటినీ వైఎస్ఆర్‌సీ పార్టీ తరఫున ఏకీభవిస్తూ ముఖ్యమంత్రి గారి సారథ్యంలో మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సిపిఐ(ఎమ్) పార్టీ తరఫున బలపరుస్తున్నాం. ప్రధానంగా పోలవరం ఆర్డినెన్స్ కింద ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు అందులో ప్రధానంగా మా భద్రాచలం నియోజక వర్గంలోని నాలుగు మండలాలు పోలవరం ఆర్డినెన్స్ వలన ఆ ప్రాంతంలోని గిరిజనులు, ప్రజలు అందరూ అయోమయంలో ఉన్నారు. ఎందుకంటే ఆర్డినెన్స్ ఎప్పుడైతే చేశారో, అప్పటి నుంచే ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మే నెల 29వ తేదీన పిలుపునిస్తే సంపూర్ణ బంద్ జరిగింది. రోడ్ల మీదనే వంటావార్పు చేశారు. సిపిఐ(ఎమ్) పార్టీ కూడా ఆ బంద్‌లో సంపూర్ణంగా పాల్గొన్నది. 29వ తారీఖు నుంచే నా ప్రాంతం, నా నియోజక వర్గ ప్రజలు, గిరిజనులు ఆందోళనలు చేపట్టారు. నేను కూడా ఆ ప్రాంతాన్ని రక్షించాలని నాలుగైదు రోజులు ఆమరణ నిరాహార దీక్షచేపట్టడం, ప్రభుత్వం కూడా స్పందించి గౌరవ మంత్రులు హోం మినిస్టర్ గారు, ఆర్థిక మంత్రి గారు వచ్చి ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు నా నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో భద్రాచలం మండలం కూడా ఉంది. భద్రాచలం మండలం అంటే భద్రాచలం టౌన్, రామాలయం ఉంది. రామాలయం అంటే భారతదేశంలోనే ముఖ్యమైన పుణ్యక్షేత్రం. రాముని గుడి వరకే తెలంగాణ అంటున్నారు. భద్రాచలం టౌన్‌లో 46 కాలనీలు ఉన్నాయి. ఆ 46 కాలనీల్లో సగం కాలనీలు ఆంధ్రాకు, సగం కాలనీలు తెలంగాణా కింద ఉన్నాయి. భద్రాచలం టౌన్‌లో ఆ బజారు వాళ్లు, ఈ బజారుకు రావాలంటే అనేక ఇబ్బందులతో కూడుకున్న పరిస్థితి ఉంది. టోల్

ట్యాక్స్ పెడుతున్నారు. నాలుగు మండలాలు కూడా పూర్తిగా ఏజెన్సీ మండలాలు. ఆదీవాసీలు, గిరిజనులు, పేదవాళ్లతో కూడుకున్న ప్రాంతం. అన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిలిపేసారు. అంగన్‌వాడీలకు ఇవ్వాల్సిన సహకారం గానీ, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సంతోషంగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తానంటోంది. కానీ అక్కడ జప్తు నోటీసులు ఇస్తున్నారు. కొన్ని మండలాలను సీమాంధ్రలో కలిపారు కాబట్టి మీరు రూ.200 కోట్ల వరకు కట్టాలని నోటీసులు ఇస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. దీనిని మేము స్వాగతిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను ప్రత్యేకంగా కోరేదేమంటే ఈ ఏడు మండలాల్లో ఉన్న వాళ్లందరూ యధాతథంగా ఉండేలా, గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను ప్రత్యేకంగా కోరేదేమంటే ఆర్డినెన్స్‌కు మొదటి నుంచి ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పూర్తి మద్దతు తెలియజేసింది, నిలబడుతుంది నేను ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే ముఖ్యమంత్రి గారు కేంద్రానికి ఒక అస్యూరెన్స్ ఇచ్చియున్నారు కాబట్టి దానిని అక్కడ నిర్ణయం పూర్తిగా మనం తిరస్కరించేదాకా భద్రాచలం నియోజక వర్గంలో ఉన్నటు వంటి భద్రాచలం, కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం.....

MR.SPEAKER: Please conclude.

శ్రీ సున్నం రాజయ్య: కంప్లీట్ చేస్తాను సార్. ఎందుకంటే నేను ఆ ప్రజల ప్రతినిధిగా ఎన్నికయ్యాను. నాకు ఆవేదన ఉంది. మా ఆదీవాసీలు, మా గిరిజనులు...... రెండు నిమిషాల సమయం నాకు అదనంగా ఇవ్వండి.

ఆ ప్రాంతంలోవున్న ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలు గానీ, సంక్షేమ పథకాలు గానీ యధాతథంగా అమలవ్వాలంటే ఆర్డినెన్సును రద్దు చేయాలి. ఎందుకంటే భద్రాచలంలోని ఐటిడిఎ అంటే ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాలకు చెందింది. అక్కడ దాదాపుగా 50 ఆశ్రమ పాఠశాలలున్నాయి. డిగ్రీ కాలేజీలున్నాయి, జూనియర్ కాలేజీలున్నాయి. పిల్లలు చదవాలంటే ఎక్కడకి వెళ్లాలనే భయంతో ఉన్నారు కాబట్టి దయచేసి ముఖ్యమంత్రి గారిని నేను నా నియోజక వర్గ ప్రజల తరఫున అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు యధాతథంగా కొనసాగడానికి జిల్లా అధికార యంత్రాంగానికి, ఐటిడిఎ, పీఓ గారికి అక్కడున్న జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆర్డినెన్స్ వెంటనే రద్దు చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉంది.

పోలవరం ప్రాజెక్టు చాలా ప్రమాదకరమైనది. ఎందుకంటే ఏజెన్సీ ప్రాంతం ఆదివాసీలు నివాసముంటున్న ప్రాంతం. ఎందుకంటే 1/70 యాక్టు ఉంది. V Schedule ఉంది. గిరిజన చట్టాలున్నాయి. "పీసా" చట్టం ఉంది. ఇవాళ చట్టాలన్నీ తుంగలో తొక్కి రాజ్యాంగ

వ్యతిరేక చర్యకు ప్రభుత్వం పూనుకుంటోంది. అందుకనే సిపిఎమ్ పార్టీ తరఫున మొదటి నుండి వ్యతిరేకిస్తున్నాము.

ఎందుకంటే అనేక మంది విద్యాసాగర్‌రావుగారి లాంటి అపారమైన అనుభవం కలిగిన నిపుణులున్నారు. అలాంటి పెద్దలందర్నీ మేము సంప్రదించాము. పోలవరం డిజైన్‌ను ముంపులేని ప్రతిపాదనతో కట్టే అవకాశం ఉంది. పాపికొండల దగ్గర టన్నెల్ ద్వారా నీళ్లు తీసుకువెళ్లే అవకాశం ఉంది. గోదావరి దగ్గర చిన్న చిన్న డ్యాములు కడితే మొత్తం తూర్పు, పశ్చిమ గోదావరి గానీ, విశాఖపట్టణం గానీ, కృష్ణా గానీ నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంది. అందుకని పోలవరం డిజైన్ మార్చాల్సిందే. దానిని మేము మొదటి నుం। సిపిఎమ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ రెండు విషయాలను ప్రభుత్వం చేయాలని కోరుతున్నాం.

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ఇద్దరిలో ఒక అబ్బాయి ఆనంద్ మా నియోజక వర్గంలోని చర్ల మండలానికి చెందినవాడు. ప్రభుత్వం పరంగా తీసుకున్న నిర్ణయం చాలా సంతోషదాయకం .

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు కౌన్సిల్‌కు వెళ్లాల్సి ఉంది. మీరు తొందరగా ముగించండి.

శ్రీ సున్నం రాజయ్య: ఆ పిల్లవాడు పేద కుటుంబానికి చెందిన వాడు. ఆ ఇద్దరికి ప్రభుత్వం తరఫున మంచి నగదు బహుమతి ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నా రిక్వెస్ట్ ఏమిటంటే పోలవరం ఆర్డినెన్స్, ముంపు గ్రామాల ఆర్డినెన్స్‌ను వెంటనే వెనుకకు తీసుకోవాలి. ఏదైతే రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందో దానిని ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో త్వరితగతిన కేంద్రం వద్దకు వెళ్లి ఆర్డినెన్స్ నుంచి వెనక్కు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఒక కన్‌ఫ్యూజన్ ఉంది. ప్రతిపక్షానికి చెందిన వారికి ఒక్కొక్కరి చొప్పున మాట్లాడుతారని అనుకున్నాము. అది దృష్టిలో పెట్టుకొని ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఒకటి రెండు సూచనలు చేశారు. సమయం లేదని త్వరగా ముగించడం జరిగింది. అందువల్ల మాకు కన్‌ఫ్యూజన్ ఉంది. ఇది అవ్వగానే అధికార పక్షం వారు చెప్పనవసరం లేదు కాబట్టి మా పార్టీ తరఫున ఒక్కొక్క తీర్మానం మీద ఒక్కొక్కరు ఒకటి రెండు నిమిషాలు సమయం మాత్రమే తీసుకొని మాట్లాడతారు. ఆ విధంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన 8 తీర్మానాలను సిపిఐ పార్టీ తరఫున బలపరుస్తున్నాము. పోలవరం ఆర్డినెన్సు విషయానికి

వస్తే రాజ్యాంగ విరుద్ధంగా, ఎన్నికలు అయిపోయిన తరువాత, తెలంగాణాలో కొత్త రాష్ట్రం కొలువు తీరబోతున్న సందర్భంలో ఆదరాబాదరాగా కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును తీసుకువచ్చి గత ప్రభుత్వం చేసిన తీర్మానానికి, ఏడు మండలాలను పూర్తిగా ఆంధ్ర రాష్ట్రంలో కలపాలని అనడం చాలా దురదృష్టకరం . తెలంగాణా రాష్ట్రానికి కరెంటు కొరత ఉందని తెలిసిన తరువాత దిగువ సీలేరు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఆంధ్రలో కలిపే పద్ధతిలో వారు ముందుకు పోతున్నారు. అదే విధంగా ముంపు గ్రామాలన్నీ ఆంధ్రకు వెళితే ఎలాంటి ఇబ్బంది ఉండదనే దుర్మార్గమైన ఆలోచనతో ఏడు మండలాలను కలపడం సరైంది కాదని సిపిఐ పార్టీ తరపున భావిస్తున్నాము. మేము గతంలో కూడా చెప్పాము. పోలవరం ప్రాజెక్టు కట్టడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఆ డిజైన్‌ను మార్చి ముంపును తగ్గించి ఎక్కువ గ్రామాలు మునగకుండా, అక్కడున్న అమాయక గిరిజనులను కాపాడి, భూములు కోల్పోతున్న రైతులకు మంచి ప్యాకేజీలు ఇచ్చి, వారికి సరైన విధంగా రిహాబిలిటేషన్ చేసే పద్ధతిలో జాగ్రత్తగా ఆలోచన చేసి ప్రాజెక్టు కట్టాలని సిపిఐ పార్టీ తరపున కోరుతున్నాము. ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ చేశాము. ప్రభుత్వాలు వాటిని పట్టించుకోకుండా పోలవరం డిజైన్ విషయంలో మొదటి పొరపాటు చేసింది. రెండవ పొరపాటు ఏమిటంటే ఏడు మండలాలను ఆంధ్రలో కలపడం . అందువల్ల ఈ ఆర్డినెన్సును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

3.20 మ. crk/kbs

అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము విన్నవించిన అంశాల అమలు విషయంలో ఏ మాత్రం పట్టించుకోకుండా ముఖ్యంగా పోలవరం డిజైన్స్ విషయంలో ప్రాథమికంగానే తప్పిదం చేయడం జరిగింది. రెండవ తప్పిదంగా ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలలోని పోలవరం ముంపు గ్రామాలను ఆంధ్ర ప్రాంతంలో కలపడం జరిగింది. అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఆ ఆర్డినెన్స్ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే పద్ధతుల్లో ఉందని నేను భావిస్తున్నాను. అందుకే ఈ ఆర్డినెన్స్‌ను పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతోంది. ఆ అంశమై గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరేదేమిటంటే శాసనసభలో ఆర్డినెన్స్ విషయమై ఏకంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లైతే ప్రయోజనం ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇప్పటికే మీరు భారత ప్రధాన మంత్రిగారిని ఆర్డినెన్స్ విషయమై సంప్రదించడం జరిగింది. అవసరమైతే భవిష్యత్తులో అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి భారత ప్రధాన మంత్రి గారిని, భారత రాష్ట్రపతి గారిని కలిసి తెలంగాణ రాష్ట్రానికి పోలవరం ఆర్డినెన్స్ వల్ల కల్గే నష్టాన్ని వివరిద్దాం. కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి పెంచే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారూ, సభా సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దయచేసి మీరు రెండు మూడు అంశాల మీద ప్రసంగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అన్ని తీర్మానాలను కూడా ఆమోదిస్తూ ప్రత్యేకంగా రెండు అంశాలకు సంబంధించిన కొన్ని విషయాలను ఎక్కువ సమయం తీసుకోకుండా మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలిచాను. ఏదైతే కేంద్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఏడు మండలాలను పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ తీసుకువచ్చిన ఆర్డినెన్స్ వుందో, ఆ ఆర్డినెన్స్ అప్రజాస్వామికమైనటువంటి చర్యగా మేము భావిస్తున్నాం. ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఏడు మండలాలు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం అత్యంత ప్రేమగా అభిమానించే గిరిజన సోదరసోదరీమణులు నివసిస్తున్నటువంటి ప్రాంతం. తెలంగాణ రాష్ట్రమంటేనే దళితులు, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ సోదరులు నివసిస్తున్నటువంటి రాష్ట్రంగా మనం చాలా గొప్పగా మాట్లాడుకుంటాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే సమాజంలో తలెత్తుకుని తిరగగలమని, ఆత్మ గౌరవంతో బ్రతకగలమని, తరతరాలుగా అధికారాన్ని ఆమడదూరం నుంచే చూస్తున్నటువంటి ప్రజానీకం అధికారంలో పాలుపంచుకోవచ్చని, తెలంగాణ రాష్ట్రంలో సుఖంగా బ్రతకవచ్చని కోరుకుంటున్న దశలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ తరుణంలో ఒకవైపు రాష్ట్రమంతా సంబరాలు జరుపుకుంటుంటే మా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో ప్రజానీకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుస్తున్నామనే బాధతో ఉన్నారు. అత్యంత హీనమైన పరిస్థితుల్లో ఖమ్మం జిల్లా ప్రజానీకం బాధపడుతున్న విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏడు మండలాల్లో దాదాపు 231 గ్రామ పంచాయతీలు, 350కి పైగా ఆవాసాలు, రెండున్నర లక్షల మంది జనాభా పూర్తిగా పోలవరం పేరు మీద ప్రక్క రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి భూభాగంతో సహా పూర్తిగా తరలిస్తున్నారు. అది అంత సమర్థనీయమైన అంశం కాదనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మేమువరం వ్యతిరేకం కాదు. తప్పనిసరిగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కావల్సిందే. ప్రాజెక్టు ద్వారా నీళ్లు పంటపొలాలకు పారాల్సిందే. ఎండిపోయినటువంటి బీడు భూములు కూడా సాగు కావల్సిందే. అలాగని పోలవరం ప్రాజెక్టు పేరు మీద అమాయకులైనటువంటి గిరిజనులు, మాట్లాడటానికి అవకాశం కూడా లేనటువంటి గిరిజనులు, ఎక్కడో కొండలపైన గోచి పెట్టుకుని నివసిస్తున్న కొండ రెడ్లు, అమాయకులైన గిరిజన ప్రజానీకం వాళ్ల భావాలను కూడా వ్యక్తపరచలేనటువంటి ప్రజానీకాన్ని తాకట్టు పెట్టే ఇటువంటి ప్రాజెక్టు పేరు మీద ప్రక్క రాష్ట్రానికి భూభాగంతో పాటు

తరలించడమనేది అత్యంత హేయమైనటువంటి విషయంగా నేను భావిస్తున్నాను. మా ప్రాంతానికి ఈ మధ్యే వెళ్లడం జరిగింది. ఏడు మండలాల్లోని ప్రజానీకాన్ని, భూభాగాన్ని ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తామన్నప్పుడు ఆ ప్రాంతంలోని ప్రజానీకం భావోద్రేకాలతో, ఆ ప్రాంత ప్రజల ఆలోచనతో నేను వారితో పాలుపంచుకున్నాను. ఆ సమయంలో ఆ ప్రజానీకమంతా చాలా ఆవేదనతో ఖమ్మం జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఖమ్మం జిల్లాలోని ఇతర ప్రాంతాలతో మరియు సమాజంలో ఉన్నటువంటి ప్రజానీకంతో అనేక దశాబ్దాలుగా పెనవేసుకున్న ప్రజానీకం అనుబంధం మాటల్లో చెప్పేది కాదు. ఏడు మండలాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రక్క రాష్ట్రంలో కలపవద్దని మొర పెట్టుకుంటున్నారు. ఏ విధంగానైనా ఆదుకుని మమ్మల్ని కాపాడండని ప్రజానీకం చెప్పినటువంటి మాటలను కూడా మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నిజంగా నాకొక ఆలోచన మరియు అపనమ్మకం కూడా కల్గుతోంది. కేవలం ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తమే మీరు ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లోని భూములను తరలించాలనే ఆలోచన ఉంటే కేవలం ప్రాజెక్టు నిర్మాణమే పరమావధిగా ఉండేటటువంటి ఆలోచన మీకుంటే ముంపుకు గురయ్యేటటువంటి భూభాగాన్నే మీరు అడుగుతారనిపించింది. కానీ ముంపుకు గురయ్యే భూభాగంతో పాటు ముంపుకు గురికానటువంటి భూభాగాన్ని మండలాలను కూడా పూర్తిగా మీరు అడుగుతున్నారంటే మీ ఆలోచన కేవలం ప్రాజెక్టు నిర్మాణం వైపుగా చేస్తున్నారని నేను భావించడం లేదు. ప్రాజెక్టు నిర్మాణానికి మించిన కుట్ర ఏదో మీ ఆలోచనలో దాగి ఉందనే భావం చాలా స్పష్టంగా మాకు అర్థమౌతోంది. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో ముఖ్యంగా చింతూరు మండలంలోని హైడల్ పవర్ ప్రాజెక్టు సంవత్సరంలో దాదాపు 11 నెలలకు గాను నిత్యం పవర్‌నందించేటటువంటి హైడల్ పవర్ ప్రాజెక్టు యావత్తు తెలంగాణ రాష్ట్రానికే అత్యంత సంపద వనకూర్చే అసెట్‌గా భావించవచ్చు. దానితో పాటు ముంపుకు గురయ్యే మండలాల్లోని ఇందిరా సాగర్ ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. తెలంగాణా ప్రాంతంలోని ఖమ్మం జిల్లాలో దాదాపు 75,000 ఎకరాల భూమికి సాగునీరు అందించే ప్రాజెక్టు అది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గాను ఇప్పటికే దాదాపు రూ.1,000.00 కోట్లకు పైబడి వ్యయం చేసిన విషయాన్ని కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఖమ్మం జిల్లాలో ముంపుకు గురయ్యేటటువంటి ఏడు మండలాల్లోని భూభాగంతో పాటు ప్రక్కనున్న గ్రామాలను కలుపుకోవడం వల్ల చివరకు గోదావరి పరీవాహక ప్రాంతపు ఒడ్డును కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఖమ్మం జిల్లా కోల్పోయే ప్రమాదం ఉందనే విషయాన్ని కూడా మీ ద్వారా నేను సభ దృష్టికి

తీసుకురాదలిచాను. జరుగుతున్న చాలా విషయాలను మనం చూస్తున్నాం. ఈ మధ్య కాలంలో రెండు రాష్ట్రాలు విడిపోయిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర మంత్రి గారు సభలో మాట్లాడుతూ, ''పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తాం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఆర్డినెన్స్ ద్వారా ఖమ్మం జిల్లాలో ముంపుకు గురయ్యేటటువంటి ఏడు మండలాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కలపడం కోసం పెద్దయెత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నాం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద వరమిస్తున్నాం, ఇదొక లైఫ్‌లైన్'' అనేటటువంటి మాటలను శ్రీ వెంకయ్య నాయుడు గారు మాట్లాడిన మాటలను నేను ఈ సందర్భంగా మీ ద్వారా సభ దృష్టికి గుర్తుచేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు లైఫ్‌లైన్‌గా అభివర్ణించుకోవడంలో ఎటువంటి ఇబ్బంది గానీ, తప్పు గానీ లేదు. కాకపోతే పోలవరం ప్రాజెక్టు పేరుతో నిర్మాణాన్ని చేపట్టే విధానంలో ముంపుకు గురయ్యే ఏడు మండలాలను తీసుకుని తెలంగాణ రాష్ట్రానికి డెత్‌లైన్‌గా దాన్ని మార్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నాం. కనుక ఆర్డినెన్స్‌ను వెనక్కుతీసుకోవల్సిన అవసరం కూడా తప్పక ఉందని నేను భావిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేక దృష్టిసారిస్తారని నేను భావిస్తున్నాను. నేను ఖమ్మం జిల్లా వాసిగా తప్పనిసరిగా అంశం ఎంత ప్రమాదకరమైనదో, కేవలం ఖమ్మం జిల్లాకు సంబంధించిన అంశంగానో, అమాయకులైన ఎనిమిది లక్షల మంది గిరిజన ప్రజానీకానికి సంబంధించిన అంశంగానో మనమంతా భావించకూడదు. దాదాపు 80 కిలోమీటర్ల గోదావరి పరీవాహక ప్రాంతం అంతా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లాభం చేకూర్చేదిగా ఉంది. తద్వారా పెద్దయెత్తున సహజ వనరులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మరొకసారి దోచిపెట్టే కార్యక్రమంలో భాగంగానే ఇది వుందని మనం భావించాలి. గ్రామాలతో పాటు ఏడు మండలాలను కలుపుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ ప్రయత్నాన్ని అడ్డుకునే ఆలోచన అన్ని రాజకీయ పార్టీలు చేయాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో తెలంగాణ రాష్ట్రం కోసం, తెలంగాణలో ఉన్నటువంటి సామాజిక తెలంగాణ కోసం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతంలోని దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీ వర్గాలు తలెత్తుకు తిరుగుతారని చెప్పిన సంఘటనలను చాలా సందర్భాల్లో నేను చూశాను, విన్నాను. నేను ఆందోళన చెందుతున్నాను. పోలవరం ప్రాజెక్టు ఆర్డినెన్స్‌కు ఏ రకంగానైతే తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆర్డినెన్స్‌ను నిలుపుదలచేయాలనే ప్రయత్నాన్ని సమర్థిస్తూనే, అభినందిస్తూనే అందులో కొన్ని అనుమానాలు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారిపైన ఉన్నాయి. కారణమేమిటంటే గౌరవ ముఖ్యమంత్రి గారికి చరిత్ర

తెలియదని కాదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపైన సమగ్రమైన అవగాహన లేదని కాదు, తెలంగాణ రాష్ట్రం పైన అంతకంటే అవగాహన లేదని కాదు, ఖమ్మం జిల్లా భౌగోళిక పరిస్థితుల పైన, స్వరూపం పైనా అంతకంటే అవగాహన లేదనీ కాదు. ఇవన్నీ తెలిసినటువంటి వ్యక్తిగా కూడా మూడు కారణాల చేత నాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. వాటిని వ్యక్తపరచదలిచాను. ఇవన్నీ తెలిసిన తరువాత కూడా వారు ఒకానొక సందర్భంలో ''1956 నాటి తెలంగాణ కావాలని'' పదే పదే మాట్లాడటం వల్లనే ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ప్రజానీకం భద్రాచలం సబ్ డివిజన్ మొత్తాన్ని ఏకంగా కోరేటటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఉత్పన్నమైంది. ఆనాడు వారు అన్ని విషయాలు తెలిసిన తరువాత కూడా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రం కావాలని కోరినట్లైతే ఆంధ్రప్రజానీకానికి ఈ విధమైన వత్తిడి చేసే అవకాశమే ఉండేదికాదనే భావనను నేను వ్యక్తపరుస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, మరో రెండు అంశాలను కూడా నేను ప్రస్తావించాల్సి ఉంది. ఎప్పుడైతే ఆర్డినెన్స్ వచ్చిందో, ఆర్డినెన్స్ వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చి పోలవరం ఆర్డినెన్స్ పైన, ప్రాజెక్టు క్రింద కోల్పోతున్న భూభాగం పైన ప్రేమ ఉన్నట్టుగా వారి బాధను, ఆవేదనను వ్యక్తపరుస్తూ, తప్పనిసరిగా వారి ఆలోచనలను, బాధను గుర్తుచేసి ఆ తదుపరే ఆర్డినెన్స్ నిలుపుదల చేయాలనే ప్రయత్నంలో భాగంగా వారు ఢిల్లీకి వెళ్లడం జరిగింది. ఢిల్లీకి వెళ్లిన సందర్భంలో మేమంతా ఆశించాం. నిజంగానే గౌరవ ముఖ్యమంత్రి గారికి భద్రాచలం రెవెన్యూ డివిజన్ పైన ప్రేముందని, తిరిగి తెలంగాణ రాష్ట్రం క్రిందనే దానిని పొందాలనే ఆలోచనతో రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు, కేంద్రానితో, ప్రధాన మంత్రి గారితో మాట్లాడతారని, ఆర్డినెన్స్‌ను నిలుపుదల చేస్తారని మేం ఆశించాం. కానీ వారక్కడకు వెళ్లిన తరువాత వారిచ్చిన మెమోరాండంలో ఎక్కడ కూడా ఆర్డినెన్స్‌కు సంబంధించి గానీ, గిరిజనులపైన ఉండేటటువంటి ప్రేమాభిమానాలను కాని, వారి సమస్యల పరిష్కార దిశగా తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన ఆవశ్యకతను గానీ పేర్కొనక పోవడంతో మరొకసారి అనుమానం కల్గింది.

దానితో పాటు మూడవ అంశం క్రింద ఈ సభలో గవర్నర్ గారి ప్రసంగం జరిగేటప్పుడు నాకు తెలిసి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినంత వరకు ముఖ్యంగా రెండున్నర లక్షల మంది గిరిజన సోదరులకు సంబంధించిన ప్రత్యేకమైన అంశాన్ని గానీ, 80 కిలోమీటర్లకు పైబడి గోదావరి పరీవాహక ప్రాంతం గురించి గానీ, ఏడు మండలాల్లోని సహజ వనరులకు సంబంధించిన భూమి గురించి గానీ, అత్యంత ఆవశ్యమైన అంశాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో

పెట్టకపోవడం వల్ల కూడా మరొకసారి మాకు అనుమానం కల్గింది. ఈ మూడు కారణాల చేత గౌరవ ముఖ్యమంత్రి గారికి అసలు నిజంగా పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురవుతున్నటువంటి ఏడు మండలాలను రక్షించాలనేటటువంటి ఆలోచన ఉందా, లేదా అనే భావన కూడా మాకు కల్గుతోంది. ఎందుకు కల్గుతోందంటే గిరిజనులకు సంబంధించిన అంశాలను కూడా గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపర్చలేదు. సామాజిక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రి దళితుడే అవుతాడు, రాష్ట్రానికి దళితుడే నాయకత్వం వహిస్తాడని, కె.సి.ఆర్. ఒక మాట అంటే ఆ మాట మీద నిలబడతాడనే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో చెప్పడం జరిగింది. కానీ ఆ విధంగా మాట మీద నిలబడలేదు. ఆ మాటలు చెప్పి ఆ విధంగా దళితులను వదిలిపెట్టారు, ఈనాడు గిరిజనులను ఈ విధంగా వదిలిపెడుతున్నారు. ఇది సామాజిక తెలంగాణనా? అటు దళితులకు నాయకత్వం గానీ, ఇటు గిరిజనులను ఆదుకోవడం గానీ జరగలేదు. ఇదెక్కడి సామాజిక తెలంగాణ? అందుకే అనుమానం కల్గుతోంది. ఈ అనుమానలను నివృత్తి చేయాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారే ఆ బాధ్యతను తీసుకోవాలి. ఢిల్లీ వెళ్లాలి, ప్రధాన మంత్రి గారిని సంప్రదించాలి. అవసరమైతే భారత రాష్ట్రపతి గారిని సంప్రదించాలి. అవసరమని భావిస్తే పార్లమెంట్‌లోని అన్ని రాజకీయ పార్టీ నేతలను సంప్రదించి వారిని ఒప్పించి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను వెనక్కు తీసుకురావల్సినటువంటి బాధ్యత వారిపైనే ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తూ, మిగతా తీర్మానాలన్నీ సమర్థిస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: మా పార్టీ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా............

మిస్టర్ స్పీకర్: దయచేసి అందరూ సహకరించండి. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. దయచేసి సహకరించండి.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడనీయండి. రాత్రి పన్నెండు గంటల సమయమైనా మాకు పర్వా లేదు. అందరూ మాట్లాడండి. ఆర్డినెన్స్ పైనే చర్చిద్దాం. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మేం అక్కడ అప్పర్ హౌస్‌కు రెండు గంటలకు వస్తామని మాటిచ్చాం. సమయం రెండు గంటలు దాటింది. అప్పర్ హౌస్‌లో ఉండే గౌరవ సభ్యులను వెయిటింగ్‌లో పెట్టడం భావ్యం కాదేమోననేదే నా బాధ. నాకు వేరే ఉద్దేశం లేదు. అన్ని విషయాలను చర్చిద్దాం.

అధ్యక్షా, మీకు ఒక విన్నపం. చర్చను కొనసాగించండి. నేను కౌన్సిల్‌కు వెళ్లి మరల తిరిగి వస్తాను. ఎవరేమి మాట్లాడతారో మాట్లాడనీయండి. చర్చను రాత్రి పదకొండు గంటల వరకు కొనసాగిద్దాం. I have no objection. నేను కౌన్సిల్‌కు వస్తానని మాటివ్వడం జరిగింది. దేనికైనా డిసిప్లిన్ ఉంటుంది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంతో పాటు మొత్తం తీర్మానాలన్నీ మూవ్ చేయండనే విషయాన్ని అన్ని పార్టీల నేతలు చెప్పడం జరిగింది. ఫలానా తీర్మానాలను సభ ముందు ఉంచండి, మేం వాటిని సమర్థిస్తామనే మాటను కూడా వారు చెప్పడం జరిగింది. But, anywhere I need to wisdom of the Members. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం ఇదొక ప్రత్యేకమైన తీర్మానంగా అందరం భావించాలి. సభ గౌరవానికి సంబంధించిన తీర్మానం. అందరు సభ్యుల గౌరవానికి సంబంధించిన తీర్మానం. దయచేసి అందరూ చైర్‌కు సహకరించాలి.

## ప్రకటనలు

### 1. టి.వి. 9 ఛానల్‌లో శాసనసభ గౌరవాన్ని కించపరుస్తూ ప్రసారం చేసిన కార్యక్రమం గురించి

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సమావేశాల ప్రారంభం రోజునాటి వార్తలను టి.వి.9 చానల్ సభ గౌరవాన్ని కించపర్చే విధంగా, శాసనసభ్యుల గౌరవాన్ని దిగజార్చే విధంగా అనుచితమైన రీతిలో ప్రసారం చేసింది. మొత్తం శాసనసభ గౌరవాన్ని కించపర్చే విధంగా టి.వి.9 చేసిన ప్రసారాలను, వార్తలను మాత్రం సభ ఏకగ్రీవంగా ఖండిస్తోంది.

(సభలో చప్పట్లు)

టి.వి.9 చానల్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని గౌరవ స్పీకర్ గారిని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అదే విధంగా మరొక అంశాన్ని మీ దృష్టికి తీసుకురాదలిచాను.

### 2. తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యదర్శి హోదాను, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాతో సమాన హోదాను కల్పించుట గురించి

అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభకు అత్యున్నతమైన స్థానముంది. భారత రాజ్యాంగం పార్లమెంట్, శాసనసభలకు ఒక ప్రత్యేక పతిపత్తిని కల్పించింది. పార్లమెంట్‌లో లోక్‌సభ మరియు రాజ్యసభ కార్యక్రమాల నిర్వాహణలో సభాధ్యక్షులకు సహకరిస్తూ సభ్యులకు రకరకాల సూచనలిస్తూ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న లోక్‌సభ, రాజ్యసభ కార్యదర్శులకు అత్యున్నత హోదా కల్పిస్తూ కేంద్రంలోని కేబినెట్ సెక్రటరీతో సమాన స్థాయిని ఇవ్వడం జరిగింది. ఇక్కడ కూడా మన శాసనసభను, మన శాసన సభ కార్యదర్శిని కూడా గౌరవించుకోవలసిన

అవసరమున్నది. గతంలో మన శాసన సభ కార్యదర్శికి తగిన హోదా లేదు. ఎందుకంటే, మనం వ్రాసిచ్చే ప్రశ్నలకు గానీ, మనకు అవసరమైన మెటీరియల్‌ను గానీ శాసనసభ కార్యదర్శి గారే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు వ్రాసి సమాధానాలు తెప్పించి మనకు అందజేస్తారు కాబట్టి తక్కువ హోదా వారికి ఉండటం సమంజసం కాదని భావించి ఈ శాసనసభ తొలి సమావేశాల్లోనే ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రతిష్టను పటిష్టపర్చాలనే ఉద్దేశంతో మన తెలంగాణ రాష్ట్రంలో శాసన వ్యవస్థను తద్వారా ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ మన రాష్ట్ర శాసనసభ కార్యదర్శి హోదాను కూడా రాష్ట్ర ప్రభుత్వ ్ఫ్ సెక్రటరీతో సమాన హోదాను కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులకు మరొక విషయాన్ని తెలియజేస్తున్నాను. సభ నిర్వాహణ గురించి బి.ఎ.సి.లో చర్చించుకున్నాం. సభ్యులందరికీ తెలిసిన విషయమే. శాసన మండలిలో కూడా చర్చ కొనసాగుతోంది. అక్కడకు వెళ్లాల్సిన బాధ్యత ఉంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానానికి సంబంధించి ఇప్పటికే చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇప్పటికే కాలతీతమైంది. ఇక్కడ తీర్మానాన్ని పాస్ చేసుకోవాల్సిన అవసరముంది. ఇందులో ఏమి పాలిటిక్స్ లేవు. అన్ని కూడా పాజిటివ్‌గా ఉన్నాయి. సభ్యులందరీ అంగీకారంతో తీర్మానాన్ని ఆమోదించవల్సిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

3.40 మ.
Kv/Dvl

దయచేసి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. No politics is required. Let us complete the Session in a dignified manner. This is my humble submission to the Hon'ble Members.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డిః అధ్యక్షా, సభలో మమ్మల్ని కంపల్షన్ క్రియేట్ చేసినట్లుగా ఉండొద్దు. మీరు మాకిచ్చిన అజెండా ఎంత వేగ్‌గా ఉందంటే గవర్నమెంట్ బిజినెస్‌లో గవర్నమెంటు రెజల్యూషన్స్ అని ఉన్నది. ఎంత టైం ఉంటుందో, ఏమేం ఉంటాయనేది సభ్యులకెవరికీ అర్థం కాకుండా 10 రెజల్యూషన్‌లను తీసుకొచ్చి మా ముందు పెడితే పది నిమిషాలలో పది రెజల్యూషన్‌ల మీద ఏడు రాజకీయ పార్టీలు సంపూర్ణంగా స్పందించాలంటే ఇది సాధ్యమా? మేం మానవమాత్రులమే కదా?

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, నేనేమంటున్నానంటే సభలో విజ్ఞులు, చాలా సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. మనం ఏది మాట్లాడినా ఒక లాజిక్ ఉండాలి. సభ ఎప్పుడు మొదలైంది, ఇప్పుడెంత సమయమైంది? పది రెజల్యూషన్‌లను పది నిమిషాలలో మాట్లాడమని చెప్పామనడం సమంజసంగా ఉంటుందా? నేను సభా నాయకుడిగా సభ్యులకు

అప్పీల్ చేస్తున్నాను. పెద్దల సభకు వెళ్లాల్సి ఉంది, ప్రోటోకాల్ పద్ధతుల ప్రకారం అక్కడికి వెళ్లాలని చెప్పాను. నేను ఇద్దరు మంత్రుల ద్వారా వారికి నా రిక్వెస్ట్ పంపించాను. ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుంది. నాకేం పర్సనల్ పని లేదు. నేను పెద్దల సభకు వెళ్లాల్సి ఉన్నదని తమరు ముందే సభకు చెప్పారు. చెప్పిన తరువాత కూడా ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. Please go ahead with the Resolutions.

MR.SPEAKER: The question is :

“That this House unanimously resolves to pay tribute to the martyrs of Telangana who sacrificed their lives for the cause of separate Telangana.”

“ That this House unanimously resolves to urge the Government of India to grant Special Category Status to Telangana State.”

“ That this House resolves to request to change the design of Polavaram project that is detrimental to lakhs of tribals in 4 states along with Telangana. The ordinance brought forward by centre to merge 7 mandals of Telangana in Seemandhra is ultra-vires to Article 3 and it is also against the Principles of natural justice.”

“That this House unanimously resolves to recommend the Government of India to exempt the pay and allowances being paid to coalmine workers from the Income Tax.”

“That this House unanimously resolves to congratulate the dynamites of Telangana i.e., Malawath Purna and Sadhanapalli Anand Kumar who made the country proud for their historical achievement

“That this House unanimously resolves to request the Government of India to bifurcate the common High Court of Judicature at Hyderabad to facilitate the successor States of Telangana and Andhra Pradesh to have separate High Courts as per the provisions of Article 214 of the Constitution of India read with Section 31 of the A.P. Reorganization Act, 2014.”

“That this House unanimously resolves to recommend the Government of India to take required steps to increase the number of seats in the Parliament and State Legislatures by 33% and reserve the same to the women at the earliest.”

" That this House unanimously resolves to request the Government of India to provide 33% reservation for the Other Backward Classes (OBC) both in Parliament and the Legislative Assemblies of all the States in the Indian Union, so as to improve the political participation of the Other Backward Classes (OBC) in the decision making processes in the Indian democratic set up."

" That this House unanimously resolves to request the Government of India to create an independent Ministry for the welfare and development of the Other Backward Classes (OBC) at National Level at the earliest".

(PAUSE)

The Motion was carried and the Resolutions were passed.

## మొదటి శాసనసభ మొదటి సమావేశపు గణాంక వివరముల పట్టిక

MR.SPEAKER: The Statistics for the First Session from 9.6.2014 to 14.6.2014 are:

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | 6 |
| 2. | No. of Hours for which the Assembly worked | 20 Hrs. 55 Mts |
| 3. | No. of Speeches made by the Members | 32 |
| 4. | No. of Statements made by the Chief Minister | 1 |
| 5. | No. of Government Resolutions adopted | 9 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 14.06.2014**

| | | |
|---|---|---|
| 1. | Telangana Rashtra Samithi | 63 |
| 2. | Indian National Congress | 21 |
| 3. | Telugu Desam Party | 15 |
| 4. | All India Majlis Ittehad-Ul-Muslimeen | 7 |
| 5. | Bharathiya Janatha Party | 5 |
| 6. | Y.S.R. Congress Party | 3 |
| 7. | Bahujan Samajwadi Party | 2 |
| 8. | Communist Party of India | 1 |
| 9. | Communist Party of India (Marxists) | 1 |
| 10. | Independent | 1 |
| | | 119 |

Now, with the consent of the House, I adjourn the House Sine Die.

(The House then adjourned at 3.47 P.M Sine Die.)

☺☺☺

"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."